Reg No M. 4479

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW. WEEKLY EDITION

vol. 37. | ANDHRA PATRIKA MADRAS. MONDAY. 25-3-45. పార్థివ సం॥ అధిక చైత్రశు॥ త్రయో | No. 29

విడిపత్రిక 2 అణాలు.

ముఖలావణ్యము పెంపొందించు

కలరుకుంకము

నారీమణులకు కుంకుమ మంగళప్రదమైనది. కళకళలాడు ముఖారవిందమునకు సౌభాగ్యవతులు తప్పక నిత్యము కలరు కుంకమునే వాడవలయును. శ్రేష్ఠమైన గ్యారంటీ పరుకునకు ఈ దిగువ ఎడ్రెసుకు వ్రాయుడు.

ఒ. అరుణాచలం సెట్టి,

2/135, ఆదియప్పనాయకవీధి, మదరాసు.

జర్మనీపై యుద్ధంలో అంతిమ ఘట్టం

బర్లిన్‌పై విజృంభణకు సోవియట్‌సేనల సన్నద్ధత

కొనీవ్‌సేనలు చెకోస్లావాకియాలో ప్రవేశించాయి

మాస్కో, మార్చి 24: బర్లిన్‌పై పెద్ద పెట్టు సోవియట్ విజృంభణ పతాకాన వైనా ప్రారంభం అవవచ్చునని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాశారు. ఈరాత్రి సోవియట్ సేనలసమీకరణ బ్రహ్మాండంగా జరుగుతోంది. మార్షల్ జుకోవ్ కార్యాలయంలో సన్నాహాలన్నీ పూర్తివి కాయి. స్టాలిన్ 'ఊ' అనడమే తరవాయి. బర్లిన్‌పై సోవియట్ సేనలు చక్రవ్యూహం పన్నుతాయనీ, ఆనగానగా నిన్న చుట్టు ముట్టాక మార్షల్ జుకోవ్ స్టాలిన్‌గ్రాడ్‌లో పోరాడిన వీరుల్ని వీధియుద్ధాలకు జేందుకు నియోగిస్తాడనీ, ముందుగా సోవియట్ టాంకులు పశ్చిమముఖంగా పోయి ఆటునైపునవున్న బ్రిటిషు అమెరికన్ సేనలను కలుసుకొంటాయనీ ఆ విధంగా ఉత్తరజర్మనీ డెన్మార్కులకుగల సంబంధాన్ని తెగకొడుతాయనీ ఊహిస్తున్నారు. దక్షిణాన సోవియట్ సేనలు, జర్మన్లు తమ తుదిస్థావరంగా అల్పేపెట్టుకొన్న ప్రదేశంపై దెబ్బకొట్టడానికి సన్నద్ధమౌతున్నాయి.

ఎగువ సైలేషియాలో ఓపెల్‌కు సైబుతిన 30 మైళ్ళల్లో ఉన్న నీస్సీలో రవ్వనులు ప్రవేశించారని జర్మన్ వార్తా సంస్థ సైనిక వ్యాఖ్యాత కర్నల్ ఎర్నెస్ వాన్ హామర్ ప్రకటించాడు. క్యుస్ట్రిన్ రెండు వైపులా, డిన్యా, డాన్జిగ్‌ల చుట్టూ తానూ రవ్వన్న మట్టడులు సాగుతున్నాయట. రవ్వనుసేనలు ప్రాజ్‌ను పట్టుకొని డాన్జిగ్‌కు 5 మైళ్ళు చేరకతోకి చేరాయట.

బుడాపెస్టుకు సైబుతిన రవ్వనులు కొత్త విజృంభణ ప్రారంభించారు. ఈ సందర్భంలో వాగు అవ్వడే 60 మైళ్ళ నెడల్పు రంగంలో 44 మైళ్ళు ముందుకు తూగారు.

మార్షల్ కొనీవ్ బలగాలు ఎగువ సైలేషియా పరిధిదాటు అతిక్రమించి చెకోస్లావాకియాలో అగడుపెట్టాయి. బ్రుక్నో, ప్రేగ్, వియన్నాల మీదకు పోయేందుకు సింహద్వారాలు ఉన్న మొరావ్‌స్కా, ఆస్ట్రావా చీలికలకి చొచ్చుకు పోవడానికి అతడు ఎత్తుపేస్తున్నాడు.

శ్రీ మణిలాల్ గాంధీ ఇండియాకు రానున్నాడు

డర్బన్, మార్చి 24: మహాత్మాగాంధీగారి రెండవ కుమారుడును "ఇండియన్ ఒపినియన్" పత్రికా సంపాదకుడును నగు శ్రీ మణిలాల్ గాంధీగారు కుటుంబ సమేతంగా త్వరలో ఇండియా వస్తారు. తన తండ్రిచెంత కొంతకాలం ఉండాలనే అభిలాష తనకున్నదనీ బహుశా ఒక సంవత్సరందాకా తాను భారతదేశంలో ఉండడం తటస్థిచవచ్చునని శ్రీ మణిలాల్ చెప్పాడు. (రాయిటర్)

ఫిలిప్పీన్సులో జపాను దురాగతాలు

స్పెయిన్ ప్రభుత్వపు ఆక్షేపణ

మాడ్రిడ్, మార్చి 23: ఫిలిప్పీన్సులో స్పెయిను ప్రజలపై జపానువారు జరిపిన గుర్తుకృత్యాలను అధిక్షేపిస్తూ టోకియోలోని స్పెయిన్ మంత్రిద్వారా స్పెయిను ప్రభుత్వం ఒకలేఖను జపాను ప్రభుత్వానికి పంపినట్లు విదేశాంగమంత్రి యీనాళ్ళ ప్రకటించాడు. జపానుతో యుద్ధానేస్తూ ఇక్కడే దేశాలలో జపాను వ్యవహారాలను చూచుకొనే పనికూడా స్పెయిను యిక మీదట చేయదనికూడా జపాను ప్రభుత్వానికి స్పెయిను యీ సందర్భములో తెలిపింది.

దురాగతముల వార్త నిజంకాదట

లండన్, మార్చి 24: ఫిలిప్పీన్సులో స్పెయిను ప్రజలపై జపాను దుష్కృత్యాలు జరిపిన వార్త ఏమాత్రం నిజంకాదని స్పెయిన్ పత్రికలు ఆరోపించిన రీతిని అలాంటి యే ఒక్క సంఘటనా కూడా జరుగలేదనీ జపాను ఉద్యోగి చెప్పినట్లు జపాను వార్తాసంఘం తెలుపుతోంది.

స్పెయిను ప్రజల ఆందోళన

మాడ్రిడ్, మార్చి 24: స్పెయిను జపాను సంబంధాలు విషమ పరిస్థితి దాల్చడానికి యిక ఆట్టే ఎక్కువ గంటలు పట్టనిని న్యూయార్కు టైమ్సు విలేఖరి వ్రాస్తున్నాడు.

ఫిలిప్పీన్సులో స్పెయిను ప్రజలపై జపాను జరిపిన దురాగతముల పూర్తి వివరాలు యీనాళ్ళ ఉదయం వార్తా పత్రికలలో చూచి ప్రజలు ఆగ్రహం పూరితులైనారు

త్వరలోనే స్పెయిను జపానుతో సంబంధాలు త్రెంచుకోవడం జరిగి యిక్కడి జపానుమంత్రికి పాస్పోర్టులను అందజేయుట త్వరలో తటస్థించవచ్చునని నమ్మబడుచున్నది.

ఈ విషయమై విదేశాంగమంత్రి కర్ణుడు అధికారమో లేక సోమవారమో ప్రకటింపబడవచ్చును. స్పెయిను జపానుతో సంబంధం త్రెంచుకోవడం స్నేహభంగంగా జర్మనీ భావించునని బర్లిన్‌లోని స్పెయిను మంత్రికి జర్మన్ విదేశాంగమంత్రి ఒక లేఖను అందజేసినట్లు ప్రబలిన వార్త యిక్కడ ధృవపడలేదు.

శ్రీ॥ శ్రీ॥ మంచాల పురుషోత్తంగారు

బెజవాడ, మార్చి 23: ఆంధ్ర ధార్మ ప్యూటికల్ వర్క్సు చీఫ్ కెమిస్ట్ శ్రీ మంచాల పురుషోత్తంగారు మహాబలిల్ల చనిపోయారు. 31 ఏండ్ల ప్రాయముండును.

రైన్‌నదికి తూర్పున మిత్రవిజృంభణ

శత్రుశ్రేణికి వెనుకభాగంలో 25 వేలమంది పారాషూట్ సైనికుల ముట్టడి

ఫీల్డ్ మార్షల్ మాంట్గమరీ

లండన్, మార్చి 24: రూర్‌కు ఉత్తరంగా విశాలరంగంలో మిత్రసేనలు రైన్‌నదిదాటిన వని మిత్రకార్యాలయంనుంచి వెలువడిన ప్రత్యేకప్రకటన తెలియజేస్తున్నది. రైన్‌నదికి తూర్పుగా మిత్ర పారాషూట్‌దళాలు నైతం దిగినవనీ, నౌకా, విమానబలాలు ఈకొత్త విజృంభణలో మిత్రసేనలకు సహాయపడుతున్నవనికూడా ఇదే ప్రకటన తెలియజేస్తున్నది. మిత్రసేనలు ప్రారంభించిన ఈకొత్త దండయాత్ర అతి సంతృప్తికరంగా సాగిపోతున్నదని మార్షల్ మాంట్‌గొమరీ కార్యాలయ ప్రకటన.

వాతావరణ పరిస్థితి కూడా హిట్లర్ సేనలకు ప్రతికూలంగానే వున్నదట. రైన్‌నదిని దాటిన మిత్ర కాల్బలదళాలు కొత్తగా దిగిన మిత్ర పారాషూట్ దళాలను దాదాపు నాల్గుగంటల వ్యవధిలో కలుసుకోగలిగినవి. పారాషూట్ దళాలలో బ్రిటిషు, అమెరికన్ సైనికులున్నారు.

వీసెల్ పట్టణాన్ని రక్షిస్తున్న జర్మన్ సేనాని మిత్రసేనలకు ఖైదీగా చిక్కాడు. పార్శ్వదళాధిపతి యుద్ధరంగంలో హతుడైనాడు వీసెల్‌కు పశ్చిమంగా మిత్రదళాలు రైన్‌నదిని హుటాహుటిగా దాటి జర్మనులను దిగ్భ్రమపరిచినవి. రైన్‌నది తూర్పుపడ్డున మిత్రసేనలు స్థావరం ఏర్పాటుచేసుకున్నవి. బర్లిన్ అనే పట్టణం సైరం పిరికిచిక్కింది. రీస్‌లో మిత్రబలాలు విజయప్రవేశం జరిపినవి. రైన్‌నదికి తూర్పుగా మిత్ర సేనలు పారాషూట్ల ద్వారా, గ్లయిడర్లద్వారా పెద్ద పెట్టున దిగినవనే విషయాన్ని న్యూయార్కు రేడియో గృహపరస్తున్నది.

దిగువ రైన్ రంగంలో బ్రిటిషు, అమెరికన్ సేనలు బ్రహ్మాండమైన విజృంభణ ప్రారంభించినట్లు జర్మన్ వార్తా సంస్థ ప్రకటన. మాంట్‌గోమెరీ సేనలు ఇక్కడ ఇటీవల కొంతకాలంగా పెద్ద యుద్ధానికి సంసిద్ధపడుతూ వచ్చినవట. జర్మనీ ఆక్రమణకై అభూతయుద్ధం ప్రారంభమైందనీ, ఇందులో మిత్రభూతిల, నౌకా, విమానదళాలు బహుమ్మడిగా పాల్గొంటున్నవనీ మాంట్‌గోమెరీ కార్యాలయ ప్రకటన. జర్మనీ నుండికాయపైకే ఈ విజృంభణ సాగుతున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ప్రధాని చర్చిల్

రైన్ తీరంలో ఈ మిత్ర విజృంభణ ప్రారంభమైనప్పుడు ప్రధాని చర్చిల్ మాంట్‌గోమెరీ కార్యాలయంలోనే వున్నాడు.

రైన్‌నది కుడి ఒడ్డున మిత్రసేనలు వాల్డు మైళ్ల వెడల్పూ, వాల్డు మైళ్ల పొడవూగల స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నవి. రైనికు తూర్పుగా 4 మైళ్ల దూరంలో మొడావ్ నది ఒడ్డునవున్న ఎర్ఫెల్డ్ అనే పట్టణం మిత్రవశమైంది. (4 వ పేజీలో)

ఆర్థింగ్ వైస్రాయి

వేవెల్ లండన్ వెళ్లినందున వారిస్థానే రాజప్రతినిధిగా నియమితులైన బొంబాయి గవర్నరు సర్ జాన్ కాల్‌విల్లీ.

క్రిప్స్ రాజకీయ భవిష్యత్తు

కొత్త పథకాలు తయారుచేయుచున్నాడట!

లండన్, మార్చి 15: విమానోత్పత్తి శాఖామంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌గారు 55 వ ఏట, యుద్ధానంతర రాజకీయ పథకములను తయారుచేసికొనుటలో నిమగ్నుడైనట్లున్నాడు.

గతవారము క్రిప్స్‌గారు తిరిగి లేబర్ పార్టీలో చేరుటవల్ల యిప్పుడు ఆయన అభిప్రాయము లెట్టివి? లేబర్ పార్టీ కార్యక్రమము నవి యెట్లు మార్చున? అను ప్రశ్న లుదయించినవి.

న్యూస్‌రివ్యూపత్రిక వ్రాసిన దానిని బట్టిచూడగా ఆయన వ్యక్తపరచుటలో కలగిన గొప్పమార్పు యేమనగా, లేబరు పార్టీ వారు కామన్ వెల్త్ పార్టీతోను, ఇండిపెండెంటు లేబర్ పార్టీతోను కలిసియుండుట కాయన యిష్టము అంగీకరింపడు. అందరు కలిసి యేకముఖముగా పనిచేయుటకు బదులు వామపక్షమువారు ప్రత్యేకంగా యేదో ఒక విధమైన ఫెడరేషను లేర్పరుచుకొనుట ఆయనకు యిష్టము.

సర్ స్టాఫర్డు రాత్రి ప్రొద్దుబోవు వరకు కష్టించి పనిచేయును యిప్పటికీ తన పరదా వ్యాసంగమును వదలరాదు చేయుట కాయన నిలు కలిగించుకొనును. ఒకానొక సమయమున ఆయన వ్యవసాయ పనులను శ్రద్ధగా చూచుకొనుచుండెను యుద్ధం ప్రారంభం కాగానే ఆయన తన పొలమును అమ్మివేసెను. క్రిప్స్‌భార్య ఆయన పనులకు అత్యంతము తోడ్పడుచుండును.

గ్లోబ్ ఏజన్సీ

బెంగాలులో గాంధీజీ పర్యటన

ప్రభుత్వం నిషేధించునని బెదరింపు

అలహాబాదు, మార్చి 24: మహాత్మా గాంధీగారు బెంగాలుకు వెళ్ల దలచుట గూర్చి నాజీమంత్రివర్గం విముఖతను తెలిపినదని వార్తాలనుండి అలహాబాదుకు పుడే తిరిగివచ్చిన ఒక విశ్వసనీయుడైన వ్యక్తి నెల్లడించినట్లు అలహాబాదులో ప్రకటితమగుచున్న అమృతబజారు పత్రికలో యీ దినం ప్రచురింపబడింది. బెంగాలు రాష్ట్రంలో గాంధీజీ ప్రవేశాన్ని నిషేధించేట్టు ఆమంత్రివర్గం చెప్పించిందనికూడా అతడు చెప్పాడు.

(యు. ప్రె.)

సర్దార్ జె. జె. సింగ్‌కు విలియం ఫిలిప్స్ లేఖ

'ఉద్యోగం ఒదులుకొన్నప్పటికీ స్నేహపాత్రుడుగానే ఉంటాను'

న్యూయార్కు, మార్చి 24: ఇటీవల ఇండియాలో రాజీనామాచేసి ప్రత్యేక ప్రతినిధిగా పనిచేసిన విలియం ఫిలిప్స్ భారతీయ వ్యవహారాల విషయమై తాను నెహ్రూ ఉత్సాహంగా జోక్యం కలిగించుకుంటూనే ఉంటానని అన్నాడు.

సర్దార్ జె. జె. సింగ్‌గారికి వ్రాసిన జాబులో ఫిలిప్స్ ఇట్లు అన్నాడు: "నేను ఇండియాలో ఉద్యోగం ఒదులుకొన్నప్పటికీ ఆదేశప్రజలకు స్నేహపాత్రుడుగానే ఉంటానని మాట ఇస్తున్నాను"

భారతీయుల వలస బిల్లు

ప్రెసిడెంటు రూజ్‌వెల్టు పట్టుదల

వాషింగ్టన్, మార్చి 24: సాన్ ఫ్రాన్సిస్కోలో సమావేశము జరుగుటకు పూర్వమే భారతీయుల వలసకు సంబంధించిన బిల్లును ఆమోదింపజేయుటకు తీవ్రంగా పోరాటము సాగింపవలసినదని ప్రెసిడెంటు రూజ్‌వెల్టు స్వయముగా కాంగ్రెసువందలి డెమొక్రాటిక్ పార్టీ నాయకులను కోరవచ్చును.

రాయిటర్

నెహ్రూ ప్రభృతుల విడుదల జరిగేవరకు పరిష్కారంలేదు

వేవెల్ లండన్ ప్రయాణం విషయమై సేవాగ్రాంవర్గాల అభిప్రాయాలు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

వర్ధాగాంధీ, మార్చి 23: వేవెల్ లండన్ ప్రయాణం సేవాగ్రాంలో ఏమీ ఉత్సాహం కలిగించలేదు. రేపు 24 తేదీ ప్రారంభం అవనున్న నిఖిలభారత సంఘ, సయాతాలిమ్ సభల సందర్భంలోనే యెక్కువ ఉత్సాహం కనపడుతోంది. దేశంలో మంత్రివర్గాల స్థాపన విషయం కూడా ఈసభల ఉత్సాహం ముందు మరుగుపడిపోతోంది.

ప్రతిష్టంభనా పరిష్కారానికి గాంధీజీ లోగడే తన వరతులు తెలియజేశాడనీ, ఎమెరీ 'పాడిందే పాట' పై ఖరి వల్ల ఏమీ ప్రయోజనం కలగలేదనీ ఇక్కడి అధికారవర్గాలలో భావిస్తున్నారు.

అగస్టు తీర్మానం కొందరు తలుస్తున్నంత ఇరుకుగా కొరగాకుండా పోలేదనీ, ప్రజల పూర్తి సహకారం ఉంటేనే యుద్ధప్రయత్నం బాగా జరగుతుందనీ, ఆ సహకారం సమకూరాలంటే బ్రిటిషు ప్రభుత్వం 1942 ఆగస్టు 9 న తాము చేసిన పొరపాటును సరిదిద్దుకోవాలనీ గాంధీజీ అభిప్రాయం. కాంగ్రెస్ నాయకులందరూ విడుదల ఐతే గాని ఏ దన్నా ఆలోచించడానికీ, ఒక నిర్ణయం చేయడానికీ వీలుండదు. నెహ్రూ, అతని తోటివారూ జైళ్ళలో ఉన్నంత కాలం పరిష్కారం అసంభవం.

పరిస్థితి ఇట్లా స్పష్టంగా కనపడుతుంటే లండన్‌లో సంప్రతి పుల అవశ్యకత ఏమీ లేనేలేదు.

ఈ జరిగే హడావిడంతా రేపు బ్రిటనులో జరుగనున్న ఎన్నికలలో గెలిచేందుకు టోరీలు చేస్తున్న హంగామా ఫలితమేననీ, భారత సమస్యను పరిష్కరిస్తున్నట్లు కనపడుతూతమతో పోటీపడే కార్మికవర్గంవారు ఈ సమస్యను సాగుగా తీసుకోకుండా చేయాలని వారి ఉద్దేశమనీ కూడా భావిస్తున్నారు.

వేవెల్ ప్రయాణం ముఖ్యంగా సైనిక విషయాలకు సంబంధించిందేననీ, యుద్ధకేంద్రం ప్రాచ్యప్రాంతానికి మారుతూండడమే ఇందుకు కారణమనీ, యెట్లాగైనా మధ్యపెట్టి భారతీయులసహకారం పొందాలని బ్రిటిషువారి భావమనీ, ఈసంగ్రాన్ని పైమాటలకోసే భ్రమిసికొనివేయక నోరు పరుతీసి పళ్ళను పరిశీలించాలనీ, కొందరు అభిప్రాయపడుతున్నారు.

వేవెల్ లండన్లో నెలరోజు లుంటాడు

లండన్, మార్చి 25: వేవెల్ లండన్లో ఒక నెలరోజులపాటు ఉండవచ్చునని 'సండేటైమ్స్' రాజకీయ విలేఖరి వ్రాశాడు భారతదేశ రాజకీయ విషయాలనూ, జపాన్ పైజరిగే యుద్ధంలో ఆ దేశానికి ఉన్న సైనిక ప్రాధాన్యం విషయాన్నీ అతడు బ్రిటిషుప్రభుత్వంతో చర్చిస్తాడనీ, భారతసమస్యా పరిష్కారం విషయమై అతడు కొన్ని నిర్ణయాలకు వచ్చాడనీ, అవి అంగీకృతాలవుతాయో కావో చూడవలసి ఉందనీ ఆ విలేఖరి వ్రాశాడు.

వేవెల్ లండన్ చేరడంతోడనే కాలం ఏమాత్రం వృథాచేయకుండా ఇండియా కార్యాలయములో పరిక పూనుకున్నాడని తెలుస్తోంది.

అమెరీ ఎంత ఆవేదాచి మాట్లాడినా లండన్ సంప్రతింపులవల్ల ఏదోఒక ఫలితం ఉండకపోదనీ 'న్యూస్ క్రానికిల్' సంపాదకీయం వ్రాసింది.

వేవెల్ ఢిల్లీ వెళ్లాక చాలా చాలా జరిగాయనీ, మారుతున్న వాతావరణాన్ని వైట్‌హాల్ గుర్తించడం సరియైనదని ఆ పత్రిక వ్రాసింది.

సరిహద్దు రాష్ట్రంలో మంత్రివర్గం ఏర్పడడం గాంధీజీ ఆమోదంతోనే జరిగిందనీ, ఆమూలంగా గాంధీజీ 20 ఏళ్లుగా తాను అవలంబించిన విధానాన్ని మార్చుకొన్నాడనీ, పరోక్షనిరాకరణం విషయంలో ఆయనలో మార్పు రాకపోగా ఆయన చాలా తీక్ష్ణబుద్ధిగల రాజకీయవేత్త అనీ ఆయన అనుయాయులు చాలామంది పదవీస్వీకారం కోరుకున్నారనీ ఆయనకూ తెలుసుననీ, శాస్త్రాలలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడడం ప్రోత్సహింపదగినదనీ ఆ పత్రిక వ్రాసింది.

మాడ్రిడ్, మార్చి 23: అమెరికా స్పెయినుతో ఒక ఒడంబడిక చేసుకొన్నది ఈ ఒడంబడికప్రకారం అమెరికావారు మాడ్రిడ్ సమీపంలో ఒక వైమానికాశ్రమం నిర్మిస్తారు. యూరప్‌లో విముక్తమైన నగరాలకు సప్లయిలు చేరవేసే విమానాలకు ఈవిమానాశ్రయం పనికివస్తుంది.

కొన్నివారాలలో యుద్ధసమాప్తి

[అమెరికన్ అ. ప్రె.]

వాషింగ్టను, మార్చి 24: జర్మనీ విచ్ఛిత్తి త్వరలోనే సంభవించబోతున్నదని ఇక్కడి అధికారవర్గాలు అభిప్రాయపడుతున్నవి. యూరప్‌యుద్ధము ఇక కొన్ని వారాలలోనే సమాప్తమవుతుందనుకోడానికి ఇదే ఆధారం.

మంత్రిపదవులు

కాంగ్రెస్ స్వీకారం: గాంధీజీ అభిప్రాయం

"ఆంధ్రపత్రిక" విలేఖరి

వర్ధాగాంధీ, మార్చి 23: సరిహద్దు రాష్ట్రంలో తాను కాంగ్రెసమంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడం గాంధీజీ ఆమోదంతోనే జరిగిందని ఖాన్‌సాహెబ్ ప్రకటించాడు. అది కొంతవరకే నిజం. ఖాన్‌సాహెబ్ చేస్తానన్నదానికి గాంధీజీ ప్రాతికూల్యం చూపలేదు. ఆయనన్నదేమిటంటే 'ఆననిచేస్తే చెయ్యండి' అని మాత్రమే. 'చెయ్యండి' అని అనలేదు.

ఇట్లాగే పదవీస్వీకారం విషయమై ముందుకొచ్చిన వారందరికీ ఆయన ఒక్కటే చెప్పాడు. "ఏదిచేసినా మీ మీ స్వంత బాధ్యతలపైనే చేయండి మీకెట్లాతోస్తే, ఏది సమంజసమనిపిస్తే అట్లాచేయండి. ఇట్లాచేయండి అని మీకు సలహా ఇచ్చేందుకుగానీ, మార్గం చూపేందుకుగానీ నాకేమీ అధికారంలేదు. మీరు చేయదలిచిందేదో చేసి దానికి హేతువు నాచేత చెప్పించడానికి యత్నించకండి."

గాంధీజీ ఏ పరిస్థితి ఏర్పడినప్పటికీ హేతువాదంలోకి దిగక ఆ పరిస్థితికి అనుగుణంగా ప్రవర్తిస్తాడని పదే పదే చెప్పనక్కర్లేదు.

పదవీస్వీకారం చేయాలనే భావం కాంగ్రెస్ వారిలో ప్రబలమౌతోందన్న దానికి ఆయన సమాధానంవారు తమయిష్టమొచ్చినట్లు చేయవచ్చునే. అందరూ ఒకరకమైన విధానం అవలంబిచవద్దా? అంటే, అట్టివిధానాన్ని నిర్దేశించే కేంద్రాధికారం ఇప్పుడు కాంగ్రెసుకు కొరవడింది. లేదా లొస్తాయిగదా? అంటే నిర్దిష్టమైన విధానం అంటూ లేనప్పుడు ఆ ప్రసక్తేయే రాదు.

ఇంతవరకూ (అస్సామ్ రాష్ట్రీయులు మాత్రమే సేవాగ్రామ్‌కు సహనిమిత్తం తమ ప్రతినిధిని పంపారు. వారికి చాలా సమస్యమైన, ఉత్తమమైన సలహా ఇవ్వడమయింది. అక్కడ కేవలం లీగ్ మంత్రిత్వానికే దెబ్బతగులుతోంది. కాంగ్రెస్ వారు పదవులను స్వీకరించడానే సంకీర్ణ మంత్రివర్గం ఏర్పడుతోంది. ఆ మూలంగా తూర్పున పాకిస్తాన్ కీడ తొలగిపోతోంది. ఎటువంటి రాజనీతి వైభవమో చూడండి.

సింధువారు కూడా లీగ్ మంత్రివర్గస్థానంలో సంకీర్ణ మంత్రివర్గం ఏర్పడేందుకు తోడ్పడే ఆలోచనలో వున్నారు. వారికే ఈ కోరిక కాంగ్రెస్ వారిది కాదు సింధు పరిస్థితికూడా అస్సామ్ మాదిరిగానే తయారైతే సింధు కాంగ్రెస్ వారికి కూడా అస్సామ్‌వారి మతిలోదీయే మార్గదర్శనం అవుతుంది.

ఇది అదను కాదు

శ్రీ మాగంటి బాపినీడు ప్రకటన

ఏలూరు, మార్చి 23: రిపబ్లిక్ రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడడంవల్ల మిగతా రాష్ట్రాలలోకూడా అటువంటిది జరుగవచ్చునని ఆ కోరికనీ, ఆ రాష్ట్రపు పరిస్థితులనే నీ, కాంగ్రెస్ కార్యవర్గం విడుదల ఐ రాజకీయ సమస్య పరిష్కారం అయేవరకూ కాంగ్రెస్ మంత్రిత్వాలు ఏర్పడేందుకు అదను కాదనీ శ్రీ మాగంటి బాపినీడుగారు అ. ప్రె. ద్వారా ఒక ప్రకటన చేశారు.

గాంధిజీ వేసవి బస

భీమవరంవస్తారా?

భీమవరం, మార్చి 23: ఇక్కడి ప్రకృతి చికిత్సాలయం మాది ఈ వైద్య విధానం పరిశీలించి గాంధీజీకి తెలియజేసే నిమిత్తం శ్రీ కనూగాంధీగారు ఇక్కడికి వచ్చారు కాంగ్రెస్, హిందీ సంఘాలవారు వారిని సన్మానించారు, శ్రీ బాపినీడుగారు వారిని గురించి సభవారికి తెలియజెప్పారు. భీమవరం ప్రకృతి ఆశ్రమంలో విశ్రమించాలనే ఉద్దేశంతో ఇక్కడి సందర్శనం చూచి రమ్మని మహాత్మాగాంధి వీరిని పంపినట్లు చెప్పారు. బాపినీడుగారున్న తదితరులన్నూ రాజకీయాలనుగురించి మాట్లాడిన పిమ్మట కనూగాంధీగారు నిర్మాణ కార్యక్రమ విషయమై వివరించి చెప్పారు. అహింస, సత్యం అనే రెండు రైలుపట్టాలు మీద జనశక్తితోనే ఆవిరితో 14 నిర్మాణ కృషి అంశాలనే పెట్టెలతో గమ్యస్థానము చేరబోవలె నన్నారు. ఆపైన పట్టణ సమావేశలో నిర్మాణకృషి అమలును గురించి ప్రస్తావించారు.

నయాశ్రమానికి కనూగాంధి రాక

నయాశ్రమ, మార్చి 22: శ్రీ కనూగాంధీగారు రామలింగారెడ్డిగారు మొన్న రాత్రి ఇక్కడికి వచ్చి నిన్న రాత్రి భీమవరం వెళ్ళారు. నిర్మాణ కార్యప్రచారకులకు బోధచేశారు. శ్రీ కల్లూరి చంద్రమౌళిగారి అధ్యక్షతన కావూరులో జరిగిన సభలో ఉపన్యసించారు. వారికి మరదళ్ళ, కొన్ని మందులు బహూకరించారు.

సంతానంతప్పక కలుగును

మందు భరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐనతర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రేగ్నాన్లో"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు పలుమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఇంగ్లీషు నాటు సీసాలో 7 మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

అర్జీలను మీవూరిలోని అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, కె. ఎ. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. A. T. Post Box 34, DELHI.

హోమ్యోపతిక్
మందులు
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో.
ఆంధ్రజిల్లాకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao.,
సిటీ హోమియోస్టోర్సు.
గుడివాడ (కృష్ణాజిల్లా)

జాగ్రత్త!
దగ్గు, శైత్యములను నేడు అశ్రద్ధచేసిన రేపు అవి చాలా బాధపెట్టును. తరుచుగా అవి న్యుమోనియా, ఫ్లూరిసీ, ఉబ్బసము, క్షయ మొదలగు వ్యాధులకు సూచనలు. దగ్గు, శైత్యములు రాకుండ ముందుగానే జాగ్రత్తగా నుండుడు. అవి వచ్చినపుడు అశ్రద్ధచేయ కుడు. మంచిమందును తీసుకొనుడు.
కాసబిన్
దగ్గు, శైత్యములకు శ్రేష్ఠమైన మందు.
శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది.
BENGAL CHEMICAL
CALCUTTA - BOMBAY
మద్రాసు ఏజంట్లు:
యస్. దేశాయిగాండర్ & కో,
41, బందరువీధి, మద్రాసు.

చర్మవ్యాధిచే బాధపడువారు
చర్మవ్యాధులుండిన మీరు సంఘమునకు దూరము కావలసి వచ్చును. అందుచే అతి శీఘ్రకాలమున వాటిని నివారిణ చేసుకొనుడు.

రింగోజోన్
లోషన్ లేక ఆయింటు మెంటు వాడుడు 15 నుండి ప్రసిద్ధిగాంచిన దద్రు, తామర, మొలగజ్జి, గజ్జి, పుడుగులు కాటు తదితర చర్మవ్యాధులకు - దివ్యౌషధము. అరటాఅమ్మబడును.
THE ZONE CHEMICAL CO.,
BOMBAY 4.

ది న్యూమన్ ట్రేడింగ్ కంపని, బొంబాయి, 3.
ఆంధ్ర & దత్తమండలాలకు యేజంట్లు:
కే. వి. నారాయణరావు బ్రదర్సు, బెజవాడ.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

మదనకామేశ్వర లేహ్యం
పౌరుషం, నిర్బలత్వ, శుక్లస్వప్నము, అతిమూత్రము మొదలగు వాటిని నివారించి వీర్యవృద్ధిని, బలమును కలిగించును. 20 రు. డబ్బి రు 2.
పాలసుగంధి లేహ్యం: నవామేహం మేహపొడలు మొదలగువాటికి రు 2.
300 పేజీలగల స్వస్థతకు ఉపదేశం పోస్టేజి ప్రత్యేకం
పి. శ. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

మధురనేలిన తెలుగునాయకులు; దళవాయిలు 3

తిరుమలనాయకుడు రాజ్యానికి వచ్చిన కొద్దికాలానికే మైసూరురాజ్యంతో యుద్ధం చేయవలసివచ్చింది. మధురరాజ్యం సకల సంపదలతో తులతూగుచూవున్నదనే వాడుక విని మైసూరురాజైన చామరాజఒడయారు మధురమీద దండెత్తివేశాడు. కొద్దికాలంకిందట జరిగినయుద్ధంలో మైసూరుకు అపజయం లభించినందువల్ల ఆమచ్చికూడా మాపుకోవాలని అతడి యాశ. అంతేకాక అతడు తన సేనాధిపతియైన హరిసూరినందిరాజును పిలిచి సేనను తీసుకుని గజలహట్టికనుమీదుగా మధురరాజ్యంలోకి పోయి దండిగల్లుపట్టుకుని అక్కడివారికిన వస్తువాహనాలను సొమ్మును పుక్కిలించుకొనిరావలసినదని ఆజ్ఞాపించాడు.

అంతట మైసూరుసేనాధిపతి సైన్యాలను హెచ్చుకుని మధురరాజ్యంయొక్క పశ్చిమోత్తరపరిహద్దునవున్న వర్గాలమీదికిపోయి అక్కడి దేశాన్ని ఆక్రమించి దండిగల్లు వాదికి పోయాడు. కాని అతడు కోటను పట్టలేకపోయాడు. అప్పుడు మధురరాజ్యపు ప్రధానామాత్యుడున్నూ సర్వసేనానిన్నియ రామప్పయ్యగారు మైసూరుసైన్యాలు వస్తూవున్న సంగతి తెలియగానే స్వయంగా వెళ్లి సైన్యాలను సమకూర్చి దండిగల్లుకు పోయి చుట్టుప్రక్కలనున్న పాళెగాళ్ళకు కార్యంకలిగించి వారివల్ల కొంత సైన్యమున్నూ సొమ్మున్నూ పుచ్చుకుని త్వరలోనే యుద్ధానికి సంసిద్ధుడై మైసూరుసేనాధిపతిని కలిసికొన్నాడు. అతని సైన్యంలో చాలా భాగాన్ని నాశనంచేశాడు. అంతట మైసూరు సేనాధిపతివచ్చినదారినే గజలహట్టికనుమీదుగా వెనుకకుపోయాడు. రామప్పయ్యగారు అంతటితో ఊరుకోక శత్రువులను వెంబడించి గుమకొనిపోయి మైసూరురాజ్యంలోకి వెళ్లి అక్కడ ముఖ్యమైన దుర్గాన్ని కూడానిని ముట్టడించాడు. ఆదుర్గం రామప్పయ్యగారికి స్వాధీనం అయ్యేసమయంలో దానిని వదలి వెనక్కిరావలసినదని మధురనుంచి ఉత్తర్వువచ్చింది!

దళవాయి రామప్పయ్యగారు చూపిన శౌర్యసాహసాలకు కొందరు ఓర్వలేక తిరుమలనాయకునితో అతనిమీద చాడీలు చెప్పాడు. అందువల్ల రాజుగారు అలాగ ఉత్తర్వు పంపాడు. ఈ ఉత్తర్వుప్రకారం ముట్టడివదలి వెనక్కివస్తే రామప్పయ్యగారు తలపెట్టిన ప్రయోజనకార్యానికి భంగముకలగడమేగాక మధురరాజ్యక్షేమానికే ముప్పుగలుగుతుంది. పైగా తన ఆత్మగౌరవానికికూడా భంగంకలిగేటట్టుకూడా కనపడింది. అయితే రాజాజ్ఞమీరితే రాజ్యాస్థానంలో వుండే తన శత్రువులు రాజుగారితో "చూశారా రామప్పయ్య రాజద్రోహి" యని అంటారు. అందువల్ల తాను వెనక్కి వెళ్లిన తరువాతనుకారాగారవాసమో, శిరచ్ఛేదమో లభించకతప్పదు. అయినా తిరుమలశౌరిధర్మపరుడు. అందువల్ల తాను తలపెట్టిన కార్యాన్ని నెరవేర్చి తరువాత ఆయనతో సంగతులు చెప్పుకుందామని ఆలోచించి రామప్పయ్యగారు కోటలుకట్టిని తీవ్రంగా దాడిచేసి దానిని స్వాధీనపరుచుకున్నాడు. తరువాత సాధ్యమైనంతత్వరగా తన సైన్యాలను వెనక్కి మళ్లించి మధురరాజ్యంలోకి వెళ్లి అందరు పాళెగాళ్లుకూడా సంతోషంగా ఉంటారుగా విజయకోలాహలంతో తన ప్రభువులను హడలగొట్టేటట్లుగా రామప్పయ్యగారు బయలుదేరివస్తూ తన స్నేహితుడున్ను ఈయుద్ధంలో తనకు కుడిభుజంగా నిలిచినవాడున్ను దండిగల్లుపాళెగారున్ను అయిన రంగన్న నాయకుడిని ముందుగా రాజుగారిదగ్గరికి వర్తమానాలను చెప్పి పంపించాడు. తన సైనికుల సెలవరి యిల్లకు పంపించేసి తాను తిరుమలశౌరియెదుటకు వచ్చి నమ్రతతో నిలువబడ్డాడు. తిరుమలశౌరి ఉదారుడైనప్రభువు. తన ఆజ్ఞను తల్లంఘించినా తన కీర్తికి వన్నెపెట్టిన తన దళవాయిని శిక్షించక మందలించకపోవడమేగాక అతనిని బుజ్జగించి గౌరవించాడు. అదేరకు కొంతకాలంనుంచి రంగన్న నాయకుడు కప్పంచెల్లించనక్కరలేకుండా వుండేటట్లు అనుగ్రహింపబడియుండి ఈ సందర్భంలో శాశ్వతంగా కప్పంచెల్లించనక్కరలేకుండావుండే గౌరవంతో బహూకరింపబడినాడు. దీనివల్ల రాజుగారిపట్ల మహామాత్యుడున్ను దళవాయిన్నీ అయిన రామప్పయ్యగారి కృతజ్ఞతకూ రంగనాయకుని కృతజ్ఞతకూ మేరలేకుండా పోయింది. సైనికులు తమ ప్రభువుపట్ల అత్యంతమైన భక్తి విశ్వాసాలతో మెలగినారు. రాజ్యప్రభుత్వం సుస్థిరమైనది.

(Madura District Manual J. H. Nelson. Part III. P.P. 125-126).

నేతూపతితో యుద్ధం

రామప్పయ్యగారి చరిత్రను గురించి వర్ణించబడిన "రామప్పయ్యన్ అమ్మనై" అనే తమిళపద్య కావ్యంలో తిరుమలనాయకుని కాలంనాటి చరిత్ర విశేషాలనేకాలు వివరింపబడినవి. తిరుమలనాయకుడు మళయాళ రాజ్యాన్నికూడా జయించినట్లు అందులో చెప్పబడివున్నది. ఇది చరిత్ర ప్రసిద్ధమైన విషయం. 1623 లో కుట్టన్ నేతూపతి 1623 లో రామనాథరాజైనాడు. 1635 లో అతడు చనిపోగా అతని కుమారుడు దళవాయి నేతూపతి యనే సుందర దేవుడు రాజైనాడు. రెండేళ్లకు కుట్టన్ నేతూపతియొక్క ఉంపుడుకత్తె కొమారుడు "తంబి" యనే వాడుతాను బైరసుడనని మధురనాయకునితో చెప్పి సహాయం కోరాడు. తిరుమల నాయకుడికి దళవాయి నేతూపతితో యుద్ధం తటస్థించింది. ఈయుద్ధం జెయ్యడానికి రామప్పయ్యగారిని పంపించాడు. రంగన్న నాయకుడు సహాయ సేనాధిపతిగా వెళ్లినాడు. వీరు రామనాథంపరకూగల దేశాన్ని జయించగా నేతూపతి రామేశ్వరానికి పారిపోయి తలదాచుకొన్నాడు. అంతట నేతువు దాటవలసి వచ్చింది. అప్పుడు రామప్పయ్యగారు రామేశ్వరానికి వారధినికట్టి నేతూపతిని పట్టుకొని మధురకు తీసుకుని వచ్చారు. ఈ యుద్ధంలో పోర్చుగీసువారు తిరుమల నాయకుడి పక్షాన వచ్చివారు నేతూపతి పక్షాన యుద్ధం చేశారు. "రామప్పయ్యన్ అమ్మనెయ్" లో సముద్ర యుద్ధం జరిగినట్లుకూడా వర్ణించబడింది. F. C. Danvers అనే అతడిలాగ వ్రాశాడు. "మధుర నాయకుడు తన రాయబారియైన రామప్పగారిని పోర్చుగీసురాజు ప్రతినిధి దగ్గరకు 1689 ఆగస్టు 18వ తేదీన పంపి, మరవరాజ్యాన్ని పట్టుకునేటప్పుడు పోర్చుగీసు రాజుగారు చేసిన సహాయమునకు ప్రతిఫలంగా సంప దగ్గరనున్న ఉతియారు దుర్గాన్ని గాని ఇంకొక దుర్గాన్ని గాని ఇస్తామని కొన్నిచోట్ల క్రైస్తవ దేవాలయాలు కట్టుకోవచ్చునని చెప్పి క్రైస్తవ మతంలో కలిసేవారిని ఆభ్యంతరపెట్టకుండా వుండేటట్లున్నూ రాజీమట్లాడినారు." రామప్పయ్యగారు చనిపోయిన తేది తెలియటం లేదు. గాని పైన చెప్పిన క్రీ. శ. 1548 నాటిశాసనము రామప్పయ్యగారి కాలంలో సరదేశులకు అనడానం జరిగేదని వ్రాయబడినందున ఆయన అప్పటికి కొంతకాలం క్రిందట చనిపోయివుండాలి.

(Naiks of Madura, R. Satyanatha Iyer p.p. 120-125) రామప్పయ్యగారి అల్లుడైన శివరామప్పయ్యగారుకూడా దళవాయి అయినట్లు సెల్సన్ వ్రాసినాడు.


రాయలు విమానదళమునకు చెందిన తండరుబోల్టు విమానాలు

హిట్లరుకు సంతానవాంఛ

లండను మార్చి 20: కింవదంతుల నిలయమైన స్టాకుహోం నగరంలో (స్వీడెనుదేశంలో) చాలా విచిత్రమైన వార్తలు వ్యాపించియున్నవని ఆచటి బ్రిటిషు వార్తాపత్రికావిలేఖరులు వ్రాస్తున్నారు. ఈ వదంతులు ఈ క్రిందివి చాలా వినోదకరంగా ఉన్నవి:—

డెయిలీ హెరాల్డుపత్రిక విలేఖరియగు వాల్టెనీ కింగు యిలా వ్రాస్తున్నాడు.

యుద్ధాపరాధులలో మొట్టమొదటి ముద్దాయిగా హిట్లరుపై నిందారోపణములుచేసి న్యాయవిచారణచేస్తారు గనుక, తన పక్షమును ఏ విధంగా వాదించి సమర్థించుకోవలెనో సదరు అంశములనన్నింటిని క్రోడీకరించుకుంటున్నాడు.

హిట్లరుకు ప్రధాన వైద్యుడైన ప్రొఫెసరు బ్రాంటుగారి చెల్లెలను హిట్లరు పెళ్లి చేసికొనబోవుచున్నాడు.

మంచి కండపుష్టి గల జర్మను స్త్రీలను కొందరిని ఎక్కడికో రహస్య ప్రదేశాలకు తీసికొనిపోయి కేళీవిలాసంగా ఉంటున్నాడనిన్నీ తన జీవితానంతరం జర్మను జాతికి వచ్చే పురుషాంతరంలో నాయకుడై నడిపించగల—బొరసు డొకడు తనకు జన్మించ గల్గుటకై సంతానప్రాప్తికై తపిస్తున్నాడట

ఉంపుడుకత్తెకొడుకు భరణానికి హక్కుదారుడు

ఒరిస్సా రాష్ట్రంలోని బొడోఖిమికి జమీందారైన రాజా కృపామయ ఆనంగభీమదేవుగారికి ఎస్టేటుమీద సాలినా రూ 2,52,723 లు అయివజు వస్తుంది. ఆయనకు ఇద్దరుభార్యలున్నారు. వారుగాక 4 గురు ఉంపుడుకత్తెలున్నారు. వీరందరికి ఒక్కొక్కరికి ఒక్కొక్క బిడ్డకు తక్కువ లేకుండా సంతానం కలిగింది. ఒక ఉంపుడుకత్తెకు మొగబిడ్డ కలిగిన అయిదు దినాలకు ఆమెకు మరణం సంభవించి, ఆ బిడ్డపేరు, చక్రపాణిదేవ్. ఇతనిని రాజాగారి దివాణంలోనే పెంచి పెద్దవానిని చేశారు. రాజు జీవితంలోనే పెరిగాడు. రాజుగారు మరణించినప్పుడు ఎస్టేటుకు వారసుడైన కుమారుడు మైనరుగా ఉన్నాడు. మైనరు తరపున కోర్టు ఆఫ్ వార్డ్సు అధికారంలో ఎస్టేటు ఉంది. చక్రపాణిదేవుకు రూ 100 చొ॥ మాసవారీ అలవెన్సును కోర్టు ఆఫ్ వార్డ్సు యిచ్చారు. ఆపలు ఎస్టేటువారు సదు మైనార్టీ జెల్లగానే ఎస్టేటును ఒప్పజెప్పుకొన్నాడు. చక్రపాణి దేవుకు మాసవారీ భరణం యివ్వనక్కరలేదని రద్దు చేశాడు.

చక్రపాణిదేవు తనకు మాసానికి రూ 250 చొప్పున భరణం యివ్వవలెనని దావా దాఖలుచేశాడు. రాజావారి ఎస్టేటు అవిభాజ్యమైనది. విభాగించుటకు వీలుకాని సదరు ఎస్టేటుమీద బాకీగా భావించి సజస్తుభరణంకూడా యిప్పించవలెనని దావాలో కోరెను. చనిపోయిన జమీందారుకు అవిభాజ్యమైన పూర్వార్జితపు ఎస్టేటు మాత్రమేగాక ఇతరప్రత్యేక ఆస్తులుకూడా ఉన్నాయి. ఈ ప్రత్యేక ఆస్తుల కిమ్మకు రూ 4 లక్షలుఉంటుంది. దీనిమీద నూటికి సాలుకు రూ 5/- చొ॥ లెక్కకట్టితే సాలుకు రూ 10 వేలు అయివజు లెక్క తేలగలదు. చక్రపాణిదేవు తనకు రావలసిన గత భరణాలను అవిభాజ్యపు ఎస్టేటున్ను ప్రత్యేక ఆస్తియున్ను హామీగా పడవలసియున్నదని వాదించెను.

జిల్లాజడ్జి యీకేసులో యీ క్రింది రీతిగా తీర్పుచెప్పెను:— చనిపోయిన జమీందారు తాలూకు ప్రత్యేక విశిష్టాస్తిలోనుంచి చక్రపాణిదేవుకు అతడు కోరిన రూ 250/-లు మాసవారీ భరణం యివ్వవలసినదే. అతడు సశాస్త్రీయమైన సొంత భార్య కుమారుడైనట్లయితే లేటు జమీందారు తాలూకువిశిష్టాస్తిలో సగం వంతుకు హక్కుదారుడు కూడా అవుతాడు.

ఈ తీర్పు మీద సక్రమవారసుడైన జమీందారు పాట్నా హైకోర్టుకు అప్పీలు చేస్తే సదరు భరణమును మాసం 1 కి రూ 150/-లకు తగ్గించారు. కొన్ని అంశములలో జిల్లాజడ్జి అభిప్రాయములను హైకోర్టువారు అంగీకరించారు.

అంతట వారసుడైన జమీందారు ప్రీవీకవున్సిలుకు తిరిగి అప్పీలు చేశాడు. ప్రీవీకవున్సిలువారు యిలా తీర్పుచెప్పారు: జమీందారు తన సొంత ప్రత్యేక సొత్తుగా నిల్వచేసికొన్న ఆస్తికూడా అతని అనంతరం అతని తాలూకు అవిభక్తపు ఎస్టేటులోని అంతర్భాగంగానే చేరునా? ఒరిస్సా రాష్ట్రంలోని జమీందారీలలోఉన్న సంప్రదాయాచారం ఎట్లా ఉంది. యీజమీందారీ విషయంలో పరంపరగా వస్తున్న ఆచార సంప్రదాయ మేమిటి? ఈ విషయం సరియైన సాక్ష్యప్రమాణాలతో ఋజువుకాలేదు. సొంత ప్రత్యేక ఆస్తికూడా అవిభక్తపు ఎస్టేటులోనే చేరునని ఋజువు చేసినప్పటికి ఇంతకుపూర్వం చక్రపాణి దేవును స్వవర్గస్థుడైన జమీందారు ఏవిధంగా పెంచి పోషించెనో గమనించుటవల్లను కోర్టు ఆఫ్ వార్డ్సు ఇచ్చిన అలవెన్సులను గమనించుటవల్లను అతనికి సదరు భరణం (అలవెన్సు) పొందుటకు హక్కుఉన్నదనియే మా అభిప్రాయం.

ఊసులు

బట్టలశుభ్రత పాత్రలశుభ్ర

దక్షిణదేశములో వస్త్రాలు ఆదేశస్థులు బహు ప్రయాసపడి ఉతికి శుభ్రముగా వుంచుకొని వుండేటట్టు, ఈ ఉత్తర దేశస్థులు బాడుకొనే పాత్రసామాను శానా నేపు ప్రయాసపడి తోమి బహు శుభ్రముగా వుంచుకొనుచున్నారు. ఈ దేశస్థుల వస్త్రాల సైల్యమున్ను, మన దేశస్థుల పాత్రల సైల్యమున్ను, సమముగా నున్నది. ఇందుకు కారణము నా బుద్ధికి తోచడ మేమంటే దక్షిణదేశస్థులు భోగప్రియులు గనుక వస్త్రసౌందర్యము కలవారయినారు. ఉత్తరదేశస్థులు భుక్తిప్రియులు గనుక భక్షణోపకరణాలు శుభ్రముగా వుంచుకొనుచున్నారు.

—యేనుగుల వీరాస్వామయ్య
శ్రీశైలం

శ్రీశైలము వేదయుగమునను ఋష్యాశ్రమము; బౌద్ధయుగమునను బౌద్ధవిహారము; శంకరయుగమునను శివక్షేత్రము; బసవయుగమునను జంగమ మఠము; ఇప్పుడు శిథిల క్షేత్రము, శ్రీశైలము దశాభేదములపాలైనను నేటికిని సుప్రసిద్ధమైన యాత్రక్షేత్రముగ నున్నది.

—కాశీనాథుని నాగేశ్వరరావు

ఆపస్తంబుడు

ఆపస్తంబుడనునది పారుమనామము. అత [సూత్రకారుడు] ఒకసారి నిర్మానుష్యమైనచోట నేదో పనిచేయుచుండగా నపవిత్రులెవరో దోషదృక్కులతో నతనిని చూచుచుండిరట. అది కనిపెట్టి అతడు తన చుట్టును నీళ్లుచల్లెనట. వెంటనే అపురూపబుల్బులును, నిలిచిపడెత్తున రెల్లుగడ్డియు లేచిపోయెనట! అందుచే నితడు వాండ్రకు కనబడలేదట. జలప్రోక్షణచే రెల్లుపుట్టించుకొని దోషదృష్టుల పరిహరించుటచేత నితనికి ఆపస్తంబుడని పారుమనామము కలిగెనని పలువురు చెప్పుదురు.

—గొబ్బూరి వెంకటానంద
రాఘవరావు.

భూమి ఎవరిది?

ఇండియాలోని భూమి ఎప్పుడును రాజుగారిదికాదు. ప్రపంచకములో పుట్టిన వాండ్లదే ప్రపంచకమని ఋషులున్నూ క్షి. కృషిచేసిన వాండ్లదిభూమి. రాజుసంరక్షకుడు. రాజు తాను ప్రజలకుచేసిన యుపకారమునకు ప్రతిఫలముగా పంటలో కొంతభాగము పుచ్చుకొనేవాడు. భూమి రాజుదనే భావము కేవలము పాశ్చాత్య భావము కాని భారతీయ భావముకాదు.

సి. విజయరాఘవాచార్యులు.

ప్రతిహేళన

[అల్లసాని] పెద్దనకు కొడుకుండెనట. అతడు జీవితకాలమున నేమిచేయునని రామరాజభూషణుని భార్య పెద్దన భార్య నడిగెనట. శ్లేష కవిత్వము చెప్పుకొనినైన బ్రతుకునని పెద్దనభార్య ప్రత్యుత్తర మిచ్చెనట!

—పాసుగంటి లక్ష్మీనరసింహారావు.

లేతబ్రాయముతో యేల అందముగావుండరాదు?
మీరు లేబ్రాయము కలిగియుండవచ్చును.
ప్రతిరాత్రి క్రమముగా రెండు బైలుబీన్సు సేవించు విధానమును ఆచరణయం దుంచిన మీరు చురుకుగాను, యౌవనవంతులుగాను, అందముగానుండి సుఖపడ వచ్చును. బైలుబీన్సు వనస్పతిసంబంధమైనవి. దేహార్థ్యము కలిగించును. రక్తం పరిశుభ్రపరచును. విసర్జనీయములను పదార్థములను శరీరమునుండి తొలగించును. ఆరోగ్యము, యౌవనము సౌందర్యము చేకూర్చును. బైలుబీన్సు ద్వారా యౌవనము, ఆరోగ్యము కలుగును. క్రొత్తస్టాకులు వచ్చినవి.

లోకల్ ఏజంట్లు
దాదా అండ్ కో
పి. టి., మద్రాసు.
BILE BEANS

బియ్యం, పిండి మిల్లు యజమానులారా
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ
"అలిరాక్సు" నష్టయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైమానికశాఖచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No .42, : : MADRAS


ప్రసిద్ధిచెందిన చిప్టిడైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు
భారతదేశమున తరతరాల నుంచి వేలకొలది పనిచేయుచున్నవి.
సోల్ ఏజంట్లు:
కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,
ఇంజనీర్లు, బెజవాడ.

అద్దకము వస్తువులు
రాణీ బ్రదర్స్, మధుర
టర్కీ రెడ్ ఆయిల్ | బ్రిన్‌తాల్ సోప్
మోనోపిల్ ఆయిల్ | మోనోపిల్ సోప్
నూలు, బట్టలకు రంగువేయుటకు ప్రింటింగుకు శ్రేష్ఠమైనవి.
డిస్ట్రిబ్యూటరు:
ఆర్. వి. సుబ్బరాం,
రాంనాడ్ రోడ్ : : : : : మధుర.
అమ్మకం యేజంట్లు కావలెను. ఇంగ్లీషులో వ్రాయుడు.



మీ పళ్లను శుభ్రపరచుటకు గరుకు పదార్థములను వాడవద్దు. పళ్లమీద గీతలుపడి నాశనమవుతవి. అసహ్యకరమైన రుచిగల పదార్థములను వాడకండి. అవి నోటియందు దుర్వాసన పుట్టించును. సరిగా స్వాకుచేయబడనటువంటివి వాడవద్దు. వాటిలో రోగములను వ్యాపింపచేయుక్రిములుండుటకు వీలున్నది.
ఎప్పుడు గిబ్సు డెంటిఫ్రిస్ నే వాడుడు, ఇది పళ్లను మనుపుగా గీతలు పడకుండా శుభ్రము చేయును. ఇది మంచిరుచిగాను సువాసనగాను ఉండును. ఇది క్రిములను నాశనము చేయువై, దుమ్ముపడకుండా స్వాకు చేయబడినది. మరిన్ని ఒక భరిణలో 100 సార్లు పళ్లను శుభ్రపరచుటకు సరిపోయే డెంటిఫ్రిస్ కలదు.

అందరుపళ్లను సరియైన విధంగా శుభ్రపరచుకొనుటకు అవకాశమున్నది!
గిబ్సు డెంటిఫ్రిస్
GD. 14-33 TL D. & W. GIBBS LIMITED, LONDON, ENGLAND



ఒక రిజర్వాయరునుంచి ఈ 'వైపు' 5 మైళ్లదూరం నీటిని తీసుకొనిపోయి ఒక కాలువలో చేరుతుంది. ఈ కాలువ నీరును ఉపయోగించుకొని వేలకొలది ఎకరాలను సాగుచేస్తారు అమెరికా రైతులు.

ఊసరక్షేత్రాలను సస్యశ్యామలంచేసే అమెరికా సాగువిధానం

అమెరికాలో 48 రాష్ట్రాలుఉన్నాయి. అందులో 7 రాష్ట్రాల్లో అనగా దేశంలో నాల్గోవంతు ప్రాంతం ఒకప్పుడు వట్టి ఎడారిసీమగా ఉండేది. రాకీ పర్వతాల నుంచి పసిఫిక్‌కోస్తా దాకా, కెనడా సరిహద్దునుంచి మెక్సికో సరిహద్దుదాకాను, ఉన్న ఈప్రాంతం నేడు బ్రక్కోలతోనూ, బహువిధ ధాన్యాదులతోనూ సస్యశ్యామలమై తనరారుతోంది. దీని కంతకూ చక్కని నీటివనరుల ఏర్పాటే కారణం.

నీటిని సద్వినియోగం చేసుకోవడం వల్లనే ఈ మహాత్కార్యం సాధ్యమైంది. ఈ ప్రాంతానికి మొదట పోయినవాళ్లు నీటి వసరులు ఏర్పాటైనా చేసుకోవాలిలేదా, తిండిలేక మాడనైనా మాడాలి. అందుకోసం కష్టపడి నీటివనరులు ఏర్పరిచారు. కావలసిన పంటపండించుకున్నారు. సుఖంగా అనుభవిస్తున్నారు.

పోనుపోను, వేలకొద్ది మైళ్లలో ఉన్న తూర్పు ప్రాంతాలకు తమ సరుకును దిగుమతి చేసి వ్యాపారం గూడా ప్రారంభించారు. అయితే నీటివనరులు అప్పుడు అంతగా లేనందున ప్రక్క ప్రాంతాలవారిపోటీ తట్టుకోవలసివచ్చింది. ఆ విధంగా నానా అవస్థలకు లోనై ఇతర ప్రాంతాల పద్ధతులు తెలియకపోయినా, కష్టపడి అనేక పద్ధతులు కనిపెట్టి కొండల మించివచ్చే నీటిని ఎడారుల్లోకి మళ్లించి, భూములను భాగ్యధరితం గావించారు.

అక్కడ ఇరిగేషను పద్ధతుల్లో సర్వసామాన్యమైనదాన్ని 'బోర్డరుపద్ధతి' అంటారు. నీరునిలచే గొయ్యిచేసి నీటిని పారుదల చేస్తారు. ఇది చిరకాలంగా రెడ్ ఇండియన్లు చేస్తున్నారు. కాని ఇప్పుడు ఆధునిక పద్ధతులద్వారా ధీన్ని ఇంకా బాగుచేశారు. కొండస్లోపుల్లో దీర్ఘచతురస్రాకారంలో ప్లాట్లు నిర్మిస్తారు. నిర్మించి నీళ్లునిలుపుతారు. ట్రాక్టర్లులేదా గుర్రాలను ఉపయోగిస్తారు. ప్లాటు విస్తీర్ణం, కొండవంపునుబట్టి లభించేనీటిని ఆధారం చేసుకొని, భూమిసారాన్నిబట్టి ఏర్పరుస్తారు.

స్లోపులో ఏర్పరచిన గుంటనుంచి నీరు వచ్చేందుకు 50 అడుగుల పొడువున సాగుకావలసిన ప్రాంతంలోని నీరు వదులుతారు. మిగతా ప్రాంతంలో 10-12 అంలధార చొప్పున 100 అడుగున ఎత్తునుంచి నీరు వదులుతారు. కొంచెం పల్లిచ్చేసేల అయితే గ్రేడు ఎక్కువగానూ, గట్టిసేల అయితే తక్కువవేగంగానూ ఇది జరుగుతుంది. గుంటనుంచివచ్చేనీరు కంట్రోలులో ప్రవహించటానికి ప్రతివంకకు కర్రతలుపులు పెడతారు.

భూమిమట్టం, నీటిమట్టం సరిసమానవిధంగా ఉంటేతప్పితే పంటసరిగా పండదు. మరీ స్లోపుగా ఉన్న కొండలపై ఆల్ఫాల్ఫా చెట్లు పెంచటానికి స్లోపు వెంట దగ్గరదగ్గరలో గుంటలు ఏర్పరుస్తారు. ఒక గుంటకు మరోగుంటకు మధ్య దూరం 75 అడుగులనుంచి 250 అ.ల దాకా పరిస్థితులనుబట్టి ఉంటుంది.

కాంక్రీటు పైపులైన్లు

నీటిగుంటల పద్ధతి హెచ్చుఖర్చుపద్ధతి అవటంవల్ల కాంక్రీటు పైపులైన్లు వేసి నడుపుతున్నారు. భలే జాగ్రత్తగా వేసి పద్ధతిలో వేస్తే చిరకాలం ఉంటాయి. ఎప్పుడైనా నిటివత్తిడి ఎక్కువై గొట్టం పగిలిపోకుండా పైకితేరిబిడుంపి గొట్టాలు అక్కడక్కడ ఉంటాయి.

భూమిలో 2½ అ లోతున ఈలైను వేస్తారు. పళ్లతోటల్లో సాగుచెయ్యవలసిన చెట్లదగ్గర నీరు పైకిరావటానికి రాకుండా చెయ్యటానికి వీలుచేస్తారు. సుంద్రంగా ఉండే ఈ గొట్టాలకు చివర అనేక బిల్లులు ఉంటాయి. ఈనీరు ప్రవహించటానికి 400 అ. పొడుగు చాళ్లుచేస్తారు. కొత్త తీగలు నాటేప్పుడు వాటికి అనువయ్యేట్లు మారస్తారు.

అమెరికాలో సాగుకు అనుసరించే మామూలుసాధనలు. రైతు ఈ పద్ధతిని అనుసరించి సరిగ్గా తనపొలానికి కావాల్సినంత నీరుమాత్రం పెట్టుకొని ఎప్పుడుపడితే అప్పుడు బంద్ చేసుకోవచ్చు.

ఈలైన్లు వెయ్యటానికి ఎకరానికి 100 డాలర్లు ఖర్చు అవుతుంది. బాగాలాభించేనారింజ, నిమ్మ మున్నగు ఫలాలకు తప్పితే ఈ పద్ధతి ఇరిగేషను లాభంలేదు. బాగా ఉన్నత ప్రదేశాల్లో కాలిఫోర్నియాలో పైప్రెస్ తోటలువేసి ఈ పద్ధతిని బాగా ప్రయోజనకరంచేశారు. భూమిసారం పోకుండానూ, నీరు వృధాకాకుండానూ ఏ ఏ భూమిలో ఏ పంట వేస్తే లాభకరమో వ్యవసాయ ఇంజనీర్లు నిర్ణయిస్తారు. ముందు భూమిని పరీక్షచేస్తారు. నీరు వడిగా ప్రవహించి, కోసేస్తే చాలు మరీ లోతుగా ఉంటుంది. ఇక్కడ ఈ చాలు ఇంతలోతు ఉండాలి. ఫలానిచోట ఇన్ని చెట్లు వెయ్యాలని రోడ్లు ఫలానవిధంగా ఉండాలి అని ముందు ప్లాను పూర్తిచేసి మొదలుపెడతారు.

నీటిని చిమ్ముపద్ధతి

మరోపద్ధతి భూగర్భంలో ఇనుప గొట్టాలు వేసి నీరు పంపించటం చెట్లదగ్గిర, చెట్లమీద నీళ్లు వానపడినట్లు కురిపించటానికి ఏర్పాట్లు చేస్తారు. ఈ పద్ధతిలో చాళ్లతో పనిలేదు. ఇక్కడ సాలుకు నాల్గుదుక్కుల వానపడుతుంది. అయినా, సులభ పద్ధతుల ద్వారానూ, గహనాతి గహనమైన పద్ధతుల ద్వారానూ ఇక్కడ వ్యవసాయం సాగించి అమెరికాలో మహా ఎడారిసీమను కళ్లుకెదరిపోయే పంటల తల్లిగా మార్చేశారు.

కొత్తరకం రష్యన్ టాంకుల నిర్మాణం

['గ్లోబ్' ఏజెన్సీ]

మాస్కో, మార్చి 19: జర్మనీ పతనం కనుచూపు మేరలోకి వచ్చినప్పటికి రష్యా బ్రహ్మాండంగా కొత్తకొత్తరకాల టాంకు నిర్మాణానికి పూనుకుంటున్నది. ఒకటి విచిత్రమైన టాంకులతో రష్యనులు ఇక పోరాటం సాగించవచ్చునని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న టాంకులు స్వరూపాన్నే మార్చివేసి, రష్యనులు వాటి కవచ దార్ఢ్యతను ఎక్కువ చేస్తున్నారట.

మద్రాస్ రేడియో ఉగాది కార్యక్రమం

మదరాసు రేడియో కేంద్రం వారు కడచిన 15 వ తేదీ ఉగాదినాడు ఆంధ్రులకు గాను ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. నవోదయ గీతాంజలితో ఉదయ కార్యక్రమం ఆరంభమై, సాహిత్యసమ్మేళనము, నాటక వేదిక, కూచిపూడి నాట్యము, మహిళాసమావేశం, అష్టపది, తరంగ కాలక్షేపం, సంగీతం మొదలైన వివిధాంశాలతో నిండి, రాత్రి 11 గంటలకు వాహినీవారి 'స్వర్గసీమ' అనే శబ్దచిత్రంతో ముగిసింది.

మామూలుగా తెలుగువారంటే 'పవతితల్లి' ప్రేమను కనుపరుస్తూ వుండే రేడియోవారు తెలుగు సంవత్సరాది పండుగనాడు ఇంతటి విపులమైన కార్యక్రమాన్ని ప్రత్యేకం తెలుగువారి కోసం ఏర్పాటు చేయడం విశేషమని చెప్పవచ్చు. ప్రత్యేకాంశాలనుగురించిన గుణాగుణ విమర్శనూట అలావుంచి ఇంతటివైవిధ్యంతో, సుదీర్ఘమైన ఈకార్యక్రమాన్ని అమర్చినందుకు మాత్రం రేడియోవారిని అభినందించవచ్చు. ఇదేమోస్తరుగా ప్రధానమైన ప్రతితెలుగు పండుగకూ ప్రత్యేక కార్యక్రమాలను ఎందుకు నిర్వహించరాదని ఆశపడుతున్నాను. ఏనాడో పండుగకూ, పర్వానికేకాదు, రమారమి నెలకొకమాటైనా ఇలాటి విపుల కార్యక్రమం ఏర్పాటు చేయడం అసంభవం కారాదు. ఇంతకాలంగా ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయాన్ని తుడిచివేసి ఇకమీదటనైనా మదరాసు రేడియో ఆంధ్రుల ఆదరణను పొందవలెనంటే ఈప్రమాణంలో కార్యక్రమాలను ఎంత తరుచుగా నిర్వహిస్తే అంతమంచిది. ప్రజాదరణమా ప్రజానుమోదములే రేడియోవారికి లక్ష్యములై వుంటే ఈ కార్యక్రమాలకయ్యే వ్యయప్రయాసలు లెక్కచేయదగినవి కావు.

ఉదయంపూట జరిగిన సాహిత్య సమ్మేళనము కళాప్రపూర్ణ శ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారి సందేశంతో ప్రారంభమవటము సముచితంగా వున్నది. సమ్మేళనములో పాల్గొన్న కవులుకూడా సుప్రసిద్ధులే. విషయం ప్రజాసాహిత్యంయొక్క పాత కొత్త ధోరణులు. ఒక్కగంట వ్యవధిలో వివిధ దృక్పథాలనుంచీ విషయాన్ని కొంతవరకు సవిమర్శంగానే స్పర్శించగలిగారు. సాహిత్యంయొక్క పరమావధినిగురించీ, 'ప్రజ' యొక్క నిర్వచనాన్ని గురించీ ప్రపంచం పుట్టింది మొదలుకొని నేటివరకు అనేకమంది పండితులు, విమర్శకులూ చర్చిస్తూనేవున్నారు. ఈ విషయమై మతభేదం ఏనాడూ వుండనే వున్నది కాని ఉత్తమమైన సాహిత్యంగాని, ఉత్తమమైన కళగాని జీవితంయొక్క వ్యాఖ్యానమని చెప్పవచ్చు. జీవితి వ్యాఖ్యానమన్నప్పుడు కళలేక సాహిత్యం సత్యాన్ని నిరూపించవచ్చు, అవ్యక్తాన్ని వ్యక్తంచేయవచ్చు, ఉపదేశాత్మకంగా వుండవచ్చు, ఆనందజనకంగానూ వుండవచ్చు. ఈ ప్రయోజనాలు ఒకదానికొకటి పరస్పర విరుద్ధంగావు. జీవితమన్నప్పుడు సమగ్రమైన ప్రజాజీవితమనే చెప్పవలె. కళగాని, సాహిత్యంగాని సమాజానికి లేక జీవితానికి ఎంత సన్నిహితంగా వుంటే, అంత ఉపకరిస్తుంది. ఈ విషయమై రేడియోలో మాట్లాడిన కవులు తమతమ అభిప్రాయాలు కొంతవరకు స్పష్టంగానే వెల్లడించారు. కాని, గడచిన 20 లేక 25 సంవత్సరాలుగ తెలుగుసాహిత్యంలో కలిగిన అభివృద్ధి అనండి లేక కనీసం మార్పు అనండి, అది ఎంతవరకు, ఏ విధంగా జరిగిందో, మన కవులలో జనించిన భావపరివర్తన ఏమాత్రమో, వీటిని గురించికూడా సోదాహరణంగా నర్చిస్తే బాగుండేది. అంతేకాదు, మన కవులు మన సాహిత్యాన్ని గురించే కాకుండా మన ఇరుగుపొరుగునవుండే అన్యరాష్ట్రీయుల సాహిత్య పోకడలను గురించికూడా తెలుసుకోవడం అవసరం. రేడియోవారి రిందుకు మరొక అవకాశం కలిగించడం ఉచితము. వ్యవధినిబట్టి పునరుక్తులులేకుండా రేడియోచర్చలు ఇంతకంటె కొంచెం విమర్శగా ముందుగానే 'ప్లాను' చేసుకొని ప్రదర్శించటం మంచిది.

• నాటక వేదికలో బొత్తుగా బాగా వుండనిది గయోపాఖ్యానంలోని రంగాలు. ఇందులో కృష్ణపాత్రను ధరించిన శ్రీ బెల్లంకొండ సుబ్బారావుగారిని రేడియోవారు ప్రకటించిన తరువాతకూడా నమ్మలేక పోయినాను.

ప్రహ్లాదలో రాఘవాచారిగారొక్కరిని మాత్రం చెప్పవచ్చు. ఎంతైనా ఇంగువ కట్టిన గుడ్డ, వాసన ఎక్కడికి పోతుంది?

కన్యాశుల్కం బాగానే వుంది.

ముఖ్యంగా కంటితో చూచి ఆనందించవలసిన సినిమా చిత్రాన్ని, సంగీతమాత్రంగా చెవికి వినుపించి శ్రోతలను తృప్తిపరచటం చాలా కష్టమైనపని. ఈ విధంగా 'స్వర్గసీమ' కథను ప్రజలకు శృతపరచడంలో వాహినీవారు కొంతవరకు కృతార్థులైనారు. శ్రావ్యమైన సంగీతం వినిపించారు. కథాకథనం బాగానే వున్నది.

తక్కిన అంశాలు యథోచితంగా వున్నవి. ఇన్నింటితోబాటు రేడియోవారు సంవత్సరాదినాడు పంచాంగ శ్రవణముకూడా ఏర్పాటుచేసి వుండవలసినది. ముందునాటికైనా ఏర్పాటుచేస్తారా?

(ఒక రేడియో శ్రోత)

విప్పర్లవారి బిరుదావళి

కాకతి ప్రభువుల సేనాధిపతులగు డెబ్బదియేడుగురు నాయకులలో విప్పర్లవారి బిరుదావళి- స్వస్తిసమస్త సకల సామ్రాజ్యలక్ష్మీ లక్షణాలంకార వీరగుణాభరణ, విక్రమప్రతాప వైభవ శృంగార,సత్యహరిశ్చంద్రశౌచాగాంగేయ, అన్నదానోదకదాన వస్త్రదాన సువర్ణదాన గోదాన భూదాన కనకదాన చింతామణి, సకల విద్యావిశారద నిజకుల పార్థివవర్ధన కదనపూర్ణిమాసుధాకర, బలవద్వైరిపొన్నయ మహీపాల గోధూమఘట్టన ఘట్టరయమాన దోర్దండమండన కొలిపుర మహీపాలకశేఖర కంచుక క్రీడావినోద చిచ్చెటికోనయ కొత్తమాతంగ ఖండన ప్రముదరిపు కదన ప్రచండ గండరగండ గండభేరుండ, నిఖిలజన ముఖతిలక శరణాగతవజ్రపంజర, స్వామిద్రోహ కులాంతక కీర్తి కర్పూరపూరిత బ్రహ్మాండ కరండ, వేంగి చాళుక్య హన్యాలపోడుగండ బిరుదరాజ భయంకర ఏకాంగివీర చోడకటక వజ్రప్రాకార సంగతి రక్షపాలక మానదుర్యోధన యేతాడిమాదినా యని తలగుండుగండ కౌసలసోముని గర్వాపహరణ పట్టెలమల్లని ప్రాణాపహరణ దొడ్డవ భీమని దుర్గర్వహరణ కొల్లూరి జెతీని హల్లకల్లోల, తిరుమల్లి నాయని దిశాపట్ట కొంగి మాయదేవుని కోటాహల, అల్లర్ది పురారి మానపర్దన చించెడి కొమ్మినాయని శిరశ్ఛేదన, చాడిమల్లని కలగండుగండ,ఆర్యభీము సప్తాంకహరణ బొంటు వాగదేవుని నిర్మూలన, త్యాగనాగని దరవిభాళ వివిధ మణి ఖచిత కనకదండ కిరీట ధవళ ఛత్ర చ్ఛాయావలయ వేదిత రాజ్యలక్ష్మీ ప్రసన్నచామరసమీచీన విజిత కరనికాసీక శంఖ నినద మూర్ఛిత రిపువాహినీకర నిజప్రతాప మహిమాసుకూలి కరవాల భైరవ గోకులమారి గోకుల దిశాపట్ట దుష్టగోకుంమానమర్దన రణమున పెక్కండ్రు నాయకు లొక్కత్తుగండ, దివిచూరకార పులియమారోట్లగండ, మండలీకర ఘూమకేతు మండలీకర మకరధ్వజ కటక నిబ్బరగండ హత్తుమువ్వుర గండ, తెరనావంత బారమండలీకరగండ, తనకేలు బిరుదంబున బుద్ధవర్మవంశ విస్తారక కమలగర్భచరణోద్భవ పరనారీదూర వంశవిస్తారక అభిమానకురు నరేంద్ర భటకోపకరతే నాయకాంచ్ఛాప్లు వరరట్ల గోత్రపవిత్ర భటవిరోధికరతే నాయకాంచ్ఛాప్లు భట్టు పెడు రే పుమధ్యాహ్న పరిగళతె నాయకాంచ్ఛాప్లు దేవబ్రాహ్మణ భటక విధాన సంపన్న,శ్రీ నారాయణదేవరకు యేడువేల గింగిణేరువుల సమర్పించినదానసంపన్నులున్నూ శరణాగత జీవరక్షపాలకులున్నూ దుష్టగోకులపట్టితెచ్చే గోడార్లచేత వారి హలాయుధంబులు ప్రళింబించి తద్రక్తంబున చీరలదడిపి చర్మసమేతంబుగా గొడ్డులకు బెట్టి వారితలలు ఖండించి గొడ్డులకు గుబ్బలుగావించి వారికవచంబు లొలిపించి గొడ్డులకు పచ్చివిలాసంబుగావించి యెత్తించిన యెర్రగొడ్డులున్నూ కొంకణఘూర్జర ద్రవిడ ద్రామిళ ఉజ్జయిని యని నల్గురాజులు ఆమారిబెళ్లి యేనుగు దళంబులతో దలపడి తమ పేరుచెప్పి యేనుగ తొండంబులు ఖండవిఖండ శతఖండ తుండంబులుగావేసి ఆటలాడించి ఆ రాజుల పడు తలలు పట్టితెచ్చి తమ్మేలిన కరికాళ చోళ చక్రవర్తికి సమర్పించి ఆ నృపాలుండు మెచ్చియిచ్చిన ఆరాజ్య బిరుధపద సంపదలెట్టివనిన-ఏకశంఖంబులున్నూ, ఎఱ్ఱగొడ్డులున్నూ, హనుమంతుపడియా, ఆలవట్టంబును ప్రముఖగిరులున్నూ పులికాలి యొడ్డున పులితోటలు పక్కారసమెర పులితేలాటంబును రెడ్డెరికంబును గండభేరుండమును, గండభేరుండ తేలాటంబును, అరిరాయ గజాంకుశంబును దక్షిణ దోర్దండ మండితంబై శాసన యంగల పసుపుపావడ విక్రమార్చితి (దత్యా?) ధనంజయులోల సరికర్ణ ఖేచర శిబిజీమూతవాహనులుం గల త్యాగసింహాసనాధీశ్వర పెరియూరి త్రికూటేశ్వరాది దేవదివ్య శ్రీపాద పద్మారాధకులైన విప్పర్ల నాయంకులాన్వయాది బిరుదు. విజయప్రశస్తి విజయీభవ.

లోకల్ రికార్డులు.



మాల్టాలో అమెరికన్ సేనానులు పత్రికావిలేఖరులతో ముచ్చటించుతూ ఉన్నారు.

అజీర్ణము పొత్తికడుపులో బాధ కలిగించుచున్నదా?

మీరు పరుగెత్తునట్లు చేయుశక్తికి తోడ్పడుటకు విస్మృతమయిన మీ "28" కి తోడ్పడుడు.

మీ జీర్ణంలో సగం పొత్తికడుపులోనే కలుగును: అనగా 28 అడుగులు ప్రేగులలో కలుగును. అందువల్ల అజీర్ణబాధ కలిగినప్పుడు, కడుపులోను, పొత్తికడుపులోను సక్రమచికిత్సకై పాటుబడుడు. మీకు కావలసినది కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు. అవి విస్మృతమైన 28 అడుగుల ప్రేగులకు తోడ్పాటు నొసంగును.

భోజనమునకు ముందు, తరువాత, ఒక కార్టర్సు లిటిల్ లివర్ మాత్ర తీసికోనండి. వాటిని డైరెక్షన్సు ప్రకారం తీసికొనండి. అది మీ కడుపులోను, ప్రేగులలోను, 3 ప్రధానమైన జరరరసములు సక్రమముగా ప్రవహించుటకు తోడ్పడును. అవి మీరు తినిన ఆహారము ప్రకృతి సిద్ధముగా జీర్ణమగునట్లు చేయును. ఆపాదశిరోపర్యంతము మీకు కలుగు హాయిదనము మిమ్ములను చూచి చాలమంది అనుభవించెదరు. అయితే మీరు అసలు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు మీ కెమిస్టునుండి నమ్మకముగా తెచ్చుకొనుడు. IT. TL.

నిర్మాతలకు సందేశము

వస్తువులను తయారుచేయు ఖర్చులు పెరిగిపోకుండ దొంగనిల్వల, దొంగబాజాల నిరోధరచట్టము నవలంబింపబడింది. ఇకమీద తయారగు వస్తువుల ధరలు ఏ విధముగా నిర్ణయింపబడును . వస్తువు ఎయూడుచేయుటకు కావలసిన ముడిపదార్థములలో ఏవి అయితే కంట్రోలుచట్టముక్రింద పట్టునో వాటిధరల ప్రకారము ధరల నిర్ణయమునకు అందినా చెయ్యబడును.

అందుచేత నిర్మాతలు ఇరిమిందు చెయ్యవలసినపని యిది . ఏవి ముడిపదార్థములను సప్లయి చేయువారు అమలపరుగు ధరలను తెల్పినట్లయితే, అందుకు సంబంధించిన వాగిరదులతో సహా అధికారులకు పిర్యాదు చెయ్యవలయును.

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్, న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన.

HOARDING & PROFITEERING HPPO PREVENTION ORDINANCE AAA 1579 CONTROL

ఈ అంకెలు ప్రజావిశ్వాసమును నిరూపించుచున్నవి.



జీవిత భీమా వ్యాపారము మాత్రమే.

రూబీ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

జీవితము, అగ్ని, నౌకా, ప్రమాదముల భీమావ్యాపారము నిర్వహించును.

చైర్మన్: వి. ఎం. బిర్లాగారు.

హెడ్డాఫీసు: 8 రాయల్ ఎక్స్ఛేంజిప్లేస్, కలకత్తా.

బాంబే ఆఫీసు: యింపీరియల్ బ్యాంకు అనెక్సు బిల్డింగు, క్వాంట్ స్ట్రీట్, ఫోర్టు.

మద్రాసు ఆఫీసు: 337, రంబుబెట్టి పీథి. జి. టి.

బ్రాంచిలు:—ఢిల్లీ, కాన్పూరు, లాహోరు, పెషావర్, శ్రీనగర్, కరాచి, అహమ్మదాబాద్, సూరత్, బరోడా, రాజకోట్, వార్ధా, యింగోరు, విజయవాడ, కోయంబత్తూరు.

హెచ్చరిక! హెచ్చరిక!!

ఇందువలన ఎల్లరకును తెలియపరచుట ఏమనగ, మా యొక్క లోకప్రసిద్ధ "జండు" ఆయుర్వేదఔషధములు అన్నిచోట్లయందును మా ఏజంట్లవల్ల అమ్మబడుచున్నవి. ఈప్రకారము "జండు" ఔషధములు అమ్మబడుట కోర్వలేక, కొందరు యితరమందులను, మా "జండు" ఔషధములు అవి జనులను మోసపుచ్చుచు, అమ్ముచున్నారు. అట్లు మోసపోకుండ, ప్రతిఔషధము పాకేటిపైనను, బుడ్డిపైనను పైన కనుబరచిన "ధన్వంతరి"మార్కు" ముద్రను, యుండుట చూచిన ఎంతమాత్రము మోసముయుండదు. "జండూ ఆయుర్వేదఔషధములు" అన్నిచోట్లయందును మా రిజిస్టర్డు ఏజంట్లయొద్ద మాత్రమే దొరకును.

2 జండు ఫార్మసూటికల్ వర్క్స్

మద్రాసు ఏజంట్లు: దామోదర్ & కంపెనీ, 118, సెనియప్పనాయక్ వీథి, పి.టి.

WANTED AGENTS

"స్వాన్" స్నో, "హంస" హెరాయిల్, గుడ్డల సోపులు, పౌడర్లు, మొదలయిన వస్తువులకు

ఏజంట్లు కావలెను

Apply to: P. N. GURUVAPPA & CO., Post Box No. 521, (35, Mint St.), Madras.

SWAN SNOW REG.

గంటలపంచాంగము

పార్థివ సం॥అధిక చైత్ర శు॥ త్రయో॥
1945 సం॥ మార్చి 26 సోమవారం
సో॥ త్ర సా 7-37 మఖ ప 9-32 వర్జ్యం
సా 6-12 మొ 7-56 వరకు.
శు॥చతుర్దశిమార్చి 27మంగళవారం
మం॥ చతు రా 9-10 పూర్వాభ ప 11-31
వర్జ్యం సా 7-28 మొ 9-8 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర
యప్రియము తన మనంబున దగు, దా
నొరులకు నవి సేయకునికి, పరాయ
ణము పరమధర్మపదముల కెల్లన్.
(మహాభారతము)

1945-వ సం॥మార్చినెల 26-వ తేది
సోమవారము

తెలుగు మ్యూజియం

రాష్ట్రమంతటా తీవ్రమైన ఆందోళన జరిగిన పిమ్మట నాగార్జునకొండ శిల్పాలను ఆంధ్రదేశం నుంచి కదలించే సంకల్పాన్ని ప్రభుత్వంవారు విరమించుకున్నారు. ఈ ఆందోళనను జయప్రదంగా నిర్వహించినందుకు ప్రజాసంస్థలనూ, ప్రజాభిప్రాయాన్ని మన్నించి తమ సంకల్పాన్ని మార్చుకున్నందుకుగాను అధికారులనూ ఇదివరలో అభినందించి వున్నాము. ఆంధ్రదేశంలో కేంద్రస్థానంలో ఎచ్చటగానీ రెండేళ్లలోపుగా ఒక వస్తు ప్రదర్శనశాలను నిర్మించేట్టయితే నాగార్జునకొండ శిల్పాలను అక్కడ పదిలపరచవచ్చుననీ, వాటి నిక ఆంధ్రదేశంనుంచి తొలగించవలసిన అవసరం వుండదనిన్నీ ప్రభుత్వ ఆర్షశాఖాధిపతులైన డాక్టరు. వీలరుగారు ఇటీవల గుంటూరులో జరిగిన ఆంధ్రేతిహాస సంశోధక మండలి వార్షికోత్సవ సందర్భంలో ప్రకటించారు. సంశోధకమండలివారు డాక్టరు. వీలరుగారికి కృతజ్ఞతను వెలిబుచ్చుటమే కాకుండా, ఆంధ్ర విజ్ఞానాభ్యుదయానికిగాను ప్రజలకు అందుబాటులో నుండునట్టి కేంద్రప్రదేశంలో ఆర్థికసంపన్నమైన ఒక చక్కని వస్తు ప్రదర్శనశాలను ఏర్పాటుచేయడం అత్యవసరమనిన్నీ, ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారూ, ఆంధ్ర మహాజనులూ ఈ యుద్యమానికి సర్వవిధముల సాయపడవలసిందనీ కోరుతూ తీర్మానించారు.

అమరావతియందు ఒక వస్తుప్రదర్శనశాలనూ, దానికి అనుబంధముగా మరొక ఆర్షబోధనాలయాన్ని కూడా స్థాపించేందుకు గుంటూరుజిల్లాబోర్డు పక్షమున బోర్డుఅధ్యక్షులు వాగ్దానము చేసినట్టుకూడా నాటి సభలో ప్రకటించబడింది.

గుంటూరు పౌరులు మాత్రమే గాదు, యావదాంధ్ర దేశీయులు కూడా ఈ వుద్యమాన్ని గురించి శ్రద్ధ వహించవలసినదని మేము కోరుతున్నాము. అమరావతి, నాగార్జునకొండ శిల్పసంపద ఆంధ్రుల నిక్షేపము. ప్రాచీనాంధ్ర విభవమునకు ప్రత్యక్షతార్కాణం ఐతిహాసికముగ గాని, కళాపరముగ గాని, నాగరక ప్రమాణ దృష్టినిగాని ఏవిధంగా చూచినా అమరావతీ, నాగార్జున శిల్పాలు ఆంధ్రులకు అమూల్యసంపదలు. తొల్లింటి ఆంధ్రమహోన్నతిని మరతుమన్నను మరపునకు రానియని విధి నిక్షేపాలు. ఇదివరలో మనము తగినంత జాగరూకత వహించకపోవటము చేతనే అమరావతి శిల్పసంపద చాలా భాగము పరులపంచ చేరింది. ఇకముందయినా, ఇట్టి ప్రమాదాలకు అవకాశమివ్వకుండా ఆంధ్రులు మెలకువతో ప్రవర్తించవలెను. ఆంధ్రదేశము తలపెట్టినయెడల రెండు సంవత్సరాలలో సర్వాంగ స్ఫూర్తి గలిగిన చక్కని వస్తుప్రదర్శన భవననిర్మాణ మొకలెక్కలోది గాదు. ఈ వస్తుప్రదర్శనశాల ఆంధ్రదేశానికి కేంద్రస్థానమునం దుండుటే గాదు, నాగార్జునకొండకు అనతిదూరములో ఉండవలెనని కూడా మా అభిమతము. ఇటువంటి విషయాలలో స్థలప్రభావాన్ని చులకనగా చూడటానికి వీలులేదు. అసలు స్థానంనుంచి పూర్తిగా వేరుచేయ బడటంకంటె, ఆ స్థలానికి సాధ్యమైనంత చేరువలో వీటిని భద్రపరచి, ప్రదర్శించడం ఉచితముగా తోస్తుంది. యథానుకూలమైన పరిసరాలవల్ల ఈ శిల్ప విశేషాలు మరింత శోభించక మానవు. అందుచేత, గుంటూరు జిల్లాబోర్డు తరఫున చేయబడిన సూచనను ఈ దృష్టితో పరిశీలించి, ఆంధ్రదేశ మీయుద్యమానికి చేయూత నివ్వవలసినదిగా కోరుతున్నాము.

ఆంధ్రదేశీయులలో అగ్రగాములైన వారిని కొందరిని ఆర్షవిద్యాయందు తత్పరులుగా చేయవలసిందని ఆంధ్రేతిహాస సంశోధక మండలివారు చేసిన తీర్మానం కూడా చాలా ముఖ్యమైనది. ఆంధ్రదేశ భూగర్భంలో దాగివుండే అమూల్యవస్తుసంపద ఎంతో ఇంకా బయటికి రావలసినది వున్నది. ఈ పరిశోధన నిపుణంగా కొనసాగవలెనంటే ఆంధ్రులలోనే పరిశోధక ప్రవీణులు బయల్పడేరాలి. అందుచేత ప్రభుత్వంవారు సంశోధకమండలివారి కోరికను మన్నించి సమర్థులగు ఆంధ్రుల కిట్టి అవకాశాలను ముందు ముందు అధికంగా కల్పిస్తారని ఆశిస్తున్నాము.

కె. ఎస్. గుప్తాగారి కుటుంబానికి సహాయం

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి విజ్ఞప్తి

చెన్నపురి, మార్చి 22: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి కిరీటంగా ప్రకటన చేస్తున్నారు:- కీర్తికాయులు శ్రీ కె. ఎస్. గుప్తాగారి దేశభక్తి జగద్విదితము. స్వార్థమనునది ఎరుగక తను తనువు ధనములను దేశంకోసం ధారపోశారు. వారి నిర్మల మనస్సు, అకలంకమైన శీలము, అపూర్వమైన త్యాగమూ ఆంధ్రులందరూ ఎరిగినవే. విశాఖ కరువునివారణకు ఆయనసేవ అశేషమైనది. వారి స్మృతిని చిరస్థాయి చెయ్యటానికి, వారి కుటుంబానికి సహాయం చేయించటానికి కమిటీ నేర్పరిచాము. నన్ను గౌరవాధికారిగా ఉండమన్నారు. వారి కుటుంబానికి సహాయం చెయ్యటం మన కనీసధర్మం. ఆయన స్మృత్యర్థం స్మారకచిహ్నాన్ని ఏర్పరచటం మన విధ్యుక్తధర్మము. కనుక ఆంధ్రసోదరులూ, దేశసేవా తత్పరులూ అయిన అందరూ ఉదారంగా ఇందుకు విరాళాలు నాపేర పంపగోరుతున్నాను.

బూలాభాయి భూరివిరాళం

అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకులు శ్రీ బూలాభాయిగారు కె. ఎస్. గుప్తాగారి కుటుంబానికి రూ 1,000 పంపినట్టు రూఢిగా తెలుస్తోంది.

కీ॥శే॥ కుప్పా విశ్వపతిశాస్త్రిగారు

ఏలూరు, మార్చి 19: సుప్రసిద్ధజ్యోతిశ్శాస్త్రజ్ఞులు శ్రీకుప్పా విశ్వపతిశాస్త్రిగారు మృతికి నివారణదెప్పు నిమిత్తము స్థానిక సాహిత్యసంఘాలు, సంస్కృతిపాఠశాలల అధ్యాపకులు సంస్కృతవారశాలలో మోటే గంగరాజుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. సభలో శ్రీ పోలిశెట్టి లింగయ్యగారు, ఈదర వెంకట్రావుగారు కవ్వగంటల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు శ్రీ విశ్వపతిశాస్త్రిగారి జీవితశేషముల గురించి యుపన్యసించిన పిదప వారిమృతికిసానుభూతి దెప్పుచూ తీర్మాన మొకటి గానింపబడెను. (స్వ. వి.)

ఇన్‌కంటాక్సు సవరణ చట్టం ఉపసంహరణం

సాన్‌ఫ్రాన్‌సిస్కో ప్రతినిధులగూర్చి అధిక్షేపణ తీర్మానం

(ఢిల్లీ విలేఖరి)

ఇన్‌కంటాక్సు సవరణ చట్టములో రెండు ముఖ్యాంశములున్నవి. ఇంకంటాక్సు ఎంత చెల్లించవలెనో నిర్ణయించి విధించిన తర్వాతకూడా తిరిగి అవసరమైతే లెక్కలను తనిఖీచేయవచ్చును. అందుకొరకై ఇన్‌కంటాక్సు ఆఫీసర్లు ఇండ్లలోనికి ఆఫీసు భవనంలోనికి అధికారరీత్యాప్రవేశించి లెక్కలను పోదాచేయవచ్చును. ఈ రెండుక్లాజులు ఉండకూడదని ఢిల్లీ అసెంబ్లీలో ప్రభుత్వప్రతికూల పక్షంవారు చాలా పట్టుదలగా ఉన్నారు. ఆ రెండుక్లాజులను ఎత్తివేయబడినట్లయితే ఆ సవరణచట్టముయొక్క ప్రయోజనం లేదు గనుక దానిని పూర్తిగా ఉపసంహరించుకుంటామని గవర్నమెంటు పక్ష సభ్యులు అన్నారు. కాని, కస్తూరిరంగ ఆదాయములకు ఆదాయపు పన్ను తగ్గించునట్టి నిబంధన కూడా యీ సవరణ చట్టంలో ఉన్నది. సవరణచట్టమును ప్రతిపాదించకుండా ఉపసంహరిస్తే ప్రజాలాభకరమైన యీ నిబంధన అమలులోకి రాదు. ప్రభుత్వ ప్రతికూలపక్షము వారికిన్ని, ప్రభుత్వ పక్షము వారికిన్ని యీ సవరణచట్టం విషయంలో సమాధాన మేర్పడలేదు.

సాన్‌ఫ్రాన్‌సిస్కో సభకు ఇండియా తరఫున ఇండియా గవర్నమెంటువారు పంపుచున్న ప్రతినిధులు శిక్షకు బయలుదేరిపోక పూర్వమే వారిని ప్రతినిధులుగా నియమించుట్లు అక్రమమని అధిక్షేపిస్తూ అసెంబ్లీ సభలో ఒక తీర్మానమును ప్రభుత్వప్రతికూల పక్షమువారు ప్రతిపాదింపదలంచి యున్నారు అసెంబ్లీలో అట్టి తీర్మానము ఆమోదింపబడగలదు. ప్రభుత్వము వారు సదరు తీర్మాన ప్రతిపాదనకే ఒప్పుకొనడంలేదు. సక్రమవారంనాడు బడ్జెటు ప్రథమ ప్రతిపాదనపై చర్చ ముగిసి వోట్లు గైకొనబడలేనని గవర్నమెంటు పక్షం తొందరపడుచున్నది. సాన్ ఫ్రాంసిస్కో ప్రతినిధుల నియమనైన తీర్మాన ప్రతిపాదనకు ప్రభుత్వమువారు అనుమతించక పోతే, బడ్జెటు చర్చను అంతు తేకుండా యీ మార్చి నెలాఖరువరకు సాగిస్తామని ముస్లిమ్‌లీగ్ పార్టీ నాయకులైన లియాఖత్ అలీఖాన్‌గారు బెదిరిస్తున్నారు.

సేనా పునర్వ్యవస్థాపన

ఈ మధ్య సేనా పునర్వ్యవస్థాపక సంఘంవారు రాష్ట్రీయ కేంద్ర ప్రభుత్వాధికారులకు ప్రశ్నావళి ఒకటి పంపించారు. ఆయా ప్రభుత్వాల శిఫారసులు తెలుసుకోగోరినారు. ప్రశ్నావళి సారాంశం ఇది

దేశం కోస్తా ప్రాంతాలకు, వాయవ్య, ఈశాన్యభాగాలకు రక్షణ, దేశాభ్యంతర భద్రత, ఇందుకవసరమయే సేనావ్యూహం ఎలాఉండాలి.

పటాలాల లేవిణీకి విభాగానికి ఎలాటి వ్యవస్థకావాలి.

వ్యూహంలోని దళాల ఏర్పాటు ఎలా ఉండాలి, ఏ వర్గాలను చేర్చాలి. ఆయుధాలు పరికరాలు ఎలాటివి కావలసి యుండును. భారతదేశమందలి సేనావ్యూహంలో చేర్చుకోదగిన సంస్థాన సైన్యదళాలు ఎన్ని ఎలాటివి ?

కావలసిన పాజులకు భారతీయులనే చేర్చడం ఎంతవరకు సాధ్యం. వాటివ్యవస్థ ఎలాగు. లేవిణీ ఎక్కడ.

భారత రక్షణకోసమే ప్రత్యేకించిన విమానపు దండును ఎక్కడ ఉంచవలసినది. పెద్ద ముట్టడి సమయంలో అదనపు బలాలువచ్చి చేరుకునేలాగుగా కోస్తాలు సహితం దేశాన్ని కాపాడగలిగే ఆకాశ సైన్య స్థావరము.

ఆకాశ నౌకాబలాలు పంగతులు విచారించి వాటికీ, సేనావ్యవస్థకు ఒకే తరీఖా కుదర్చడం ఈ విషయాలనుగూర్చి శిఫారసులు తెలియగోరినారు.

పునర్వ్యవస్థాపక సంఘంవారు విచారించవలసిన అంశాలలో సేనావ్యవస్థను, పాలనా పద్ధతిని సరళంచేయడం ఒకటిగా పేర్కొన్నారు. భూమ్యాకాశ జలాల్లో నివాసులుగా ఉండేలాగున్నూ, ఎక్కడైనా వినియోగ మయేలాగున్నూ పౌజులఏర్పాటు విషయం కూడా వీరు ఆలోచించాలి. వీలున్నచోట ఆకాశయానమే పెట్టుకొని అవసరపడే పటాలాల సంఖ్యను అగ్గించే విషయమూ విచారిస్తారు. మా యాలు ప్రభుత్వ పరికరాలనాధికారులే శాంతి భద్రతలకు యెక్కువ పూచీపడి క్రమేపి ఆ పనిలో సైన్యావలంబనం తగ్గించుకోవాలి.

యుద్ధకాలంలో ఏర్పరచిన దళాలను ముందు సేనలో ఇముడ్చడం - సైనికులను తెచ్చటం వీలైనంతవిస్తారపు మేరలో వ్యాతకం చేయడం.

ఇప్పటి ఆఫిజిరీ లెరిలియరియల్ దళాలను కలిపేసుకుని స్థానికంగా ఉపనేనవంటివి ఏర్పరచడం ఇరుగుల్లమూలసైన్యం కొంత తగ్గుతుంది

పెద్ద సైనిక శిక్షణాలయాలు ఎక్కడ పెట్టడం.

యుద్ధం అవసరాలకు అనుగుణంగా సైన్యశాఖ విదానంలో ఉన్నవి బోధచేయగలందులకు దళాల వర్గీకరణం.

ఆయా విషయాలు సేనా పునర్వ్యవస్థాపకసంఘంవారు విచారించవలసిందిగా ప్రభుత్వంవారు నియమించారు.

వైదిక సంస్కృతికి మరలుడు

ఆంగ్లవనిత ఉద్బోధము

(ప్రత్యేక విలేఖరి)

లాహోరు, మార్చి 21: కంగ్రా పర్వతములలో మునివృత్తి నవలంబించియున్న ఆంగ్లస్త్రీ నోరారిచర్జు లాహోరులో ఒకసభయందు 'ప్రాచీన వైదిక నాగరికత' అను విషయమై యుపన్యసించుచు విజ్ఞాన వికాసముపై ఆధారపడి యున్న వైదికయుగ నాగరికతకు మరలవలసినదని ఉద్బోధించుచు యిట్లు చెప్పెను: నిలక్షణమగు వైజ్ఞానిక నాగరికతను గౌరవింప యిష్టపడే మన మారంభించుచున్నాము. రెండువిధములైన నాగరికతలు కలవు. ఒకటి బాహ్యవృత్తి కలది. బాహ్య ప్రపంచ మంతటిని జయించ గోరునది. రెండవది అంతర్దృష్టి, తాపసవృత్తి, చిన్న పర్వతగుహలలో ఆత్మను భూతిప్రధాన లక్ష్యముగా కలది. మిత్రమండలివారు, రూపక్రమణలను ప్రతిఘటించు అన్ని జాతులపేర యుద్ధమను మహోత్సాహమును అంతము చేయ హృదయపూర్వకముగా మార్గములరయుచున్నారు. ఇందుకు వారి సాధనములు నిర్మాణాత్మకములు, పరస్పర సహకారముపై నాధారపడునవి, పరిపాలనా సంబంధములు వైయున్నవి. కాని విజ్ఞానము, సంస్కృతిపై నాధారపడినవి కాకున్నవి. పాశ్చాత్య జాతుల సంస్కారముసహజముగా వారిని బాహ్యప్రవృత్తి కలవారినిగా చేయుచున్నది. సక్రమ ప్రభుత్వముల నేర్పరిచియు, రాజకీయ తంత్రాంగము నవలంబించియు వారు తమ రాజ్యమును విస్తరించుకొన జూచుచున్నారు కాని ప్రాచ్య నాగరికత అంతర్వీక్షణమే ప్రధాన లక్ష్యముగా కలది. ప్రాచ్యజాతులవారు తమలక్ష్యమును ఆధ్యాత్మికతత్త్వ వీక్షణము ద్వారా సాధింపగోరుచున్నారు. ఇందుకు చైనా, భారతదేశములు నిదర్శనములు. పాశ్చాత్యభావ సంఘట్టనచే అంతర్వీక్షణమే ప్రధాన లక్ష్యముగా కల ప్రాచ్యజాతులవారు రాజమార్గము తప్పి పాశ్చాత్య జాతులవారి సందుగొందులలో తిరుగుచున్నారని తలపవచ్చును. సంప్రదాయముపల్లను, సంస్కారముపల్లను భారతదేశము ప్రపంచమునకు ఆత్మవికాసము కలిగించుటలో నాయకత్వము వహింప నత్యంతము తగియున్నదని మన మూహింపజనదాకా నేటి భారతదేశము ఆర్షవిజ్ఞానమునకును, సంస్కృతికిని, తత్త్వజిజ్ఞాసకును ఆలవాలము ఆనాటి ఆర్యావర్త పుణ్యభూమియే యైనయెడల అది ప్రపంచమునకు నాయకమణియై వెలయగలదు.

బాపినీడుగారికి సన్మానం

ఏలూరు, మార్చి 19: అచంటలో నిన్న జిల్లా యువ కాంగ్రెసువారు శ్రీ మాగంటి బాపినీడు గారికి సన్మానపత్రమిచ్చారు. వారి వివిధ కార్యాలను శ్లాఘిస్తూ జిల్లాలో పనిచేయ వేడారు.

ధాన్యం స్వాధీనం

నంద్యాల, మార్చి 13: కర దాకట్టిన బండిలో 3 బస్తాల జొన్నలను రేమనింగు ఏరియా అవతలకు తీసుకునిపోయిన్న మహబూబ్‌సాహెబు అనే బీదవర్తకుని రేమనింగ్ చెకింగ్ అధికారి కనిపెట్టి ఆ జొన్నలను స్వాధీనంచేసుకొన్నాడు.

ఉప్పునారాయణ అనే ఆయన 10 బస్తాల ధాన్యాన్ని గడ్డి బండియందు దాచి తీసుకొని పోతూవుంటే కనిపెట్టి ఆధాన్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

పాటలు పాడినందుకు ఖైదుశిక్ష

రాజమహేంద్రవరం, మార్చి 21: రాజద్వేషపూరితమైన పాటలు పాడినారనే ముల్లాను కేసులో ఈటికి ఎడిషనల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు ముద్దాయిలకు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పాడు. పిఠాపురం సమీపాన మల్లాం గ్రామంలో 1944 నవంబరు 6,న ఈ పాటలు పాడినారని నేరము. బి. వెంకటస్వామి, బి చిత్రధరుడు గార్లకు పదేసిమాసముల కఠినశిక్ష, జి. వేంకటేశ్వరరావుగారికి రెండు మాసాలు విడిఖైదు విధించారు.

తెనాలి కాంగ్రెస్ ఎసెంబ్లీ

తెనాలి, మార్చి 14: మొహమ్మద్ ఇస్మాయిల్ సాహెబు అధ్యక్షులుగను, చావారామానాయుడుగారు కార్యదర్శిగను ఈ పట్టణ కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యనిర్వాహకుల ఎన్నికలు జరిగినవి.

మద్రాసు ఆంధ్రులది కాదట!

మద్రాసుమేయరు సుభాషితం

చెన్నపురి, మార్చి 25: తమిళరాష్ట్ర ఏకాదశ సమావేశం నిన్న మేయరు రాధాకృష్ణ పిళ్లై అధ్యక్షతను కందసామి శోవెల మండపం దగ్గిర జరిగింది. సభ తమిళ సంఘం ఆధ్వర్యాన ఏర్పరిచారు. ది. బ. టి. ఎం. నారాయణస్వామి పిళ్ళగారు సభను ప్రారంభిస్తూ తమిళభాషా ప్రాభవాన్ని సుతించి, కొత్త శాస్త్రపదాలన్నిటికి, తమిళపదాలోశాన్ని ప్రకటించామన్నారు.

అధ్యక్షులు రాధాకృష్ణ పిళ్ళగారు తమిళుల ప్రాగైవ్వభవాన్ని సుగ్గడించి మద్రాసు ఆంధ్రులదనీ-ఆంధ్రులన్నారనీ అది అబద్ధమనీ చెప్పారు. పూర్వ తమిళ గ్రంథాల్లో తిరుపతి అనేమాట వచ్చింది కాబట్టి తిరుపతిదాకా తమిళులదేనని చెప్పారు.

కస్తూరిబా ప్రసూతి వైద్యాలయం

జమీందారీల్వేపల్లిలో స్థాపించదలచిన కస్తూర్బా ప్రసూతివైద్యశాలకు 15 వేల రూపాయలు చందా పోగైనది. చందా లిచ్చినవారు సమావేశమై కస్తూర్బానిధి కమిటీలతో సంప్రదించే నిమిత్తము ఇలకాధనం వసూలుచేసేనిమిత్తము ఈకమిటీ ఏర్పాటుచేశారు.

అధ్యక్షుడు: తుమ్మల సీతారామప్రభృతి పాధ్యక్షురాలు: శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మ కార్యదర్శులు; నర్రా వెంకటకృష్ణయ్య, పొట్లూరు ఆదినారాయణ, సభ్యులు: పొట్లూరు సత్యనారాయణ, పెద్దు నాగయ్య, వల్లభనేని పూర్ణచంద్రరావు, చెరుకూరి వీరరాఘవయ్య, పెద్ది ఆంజనేయులు.

ఉత్తరవిశాఖ కరువు నివారణనిధి

తెనాలి పట్టణ విద్యార్థి కాంగ్రెస్ వారు ఉత్తర విశాఖజిల్లా కరువు నివారణకుగాను 187 రూపాయలు వసూలుచేసి విద్యార్థి కాంగ్రెస్ ఉపసంఘానికి పంపారు. గుంటూరు, చేబ్రోలు మొదలగు చోట్లకూడా విద్యార్థి కాంగ్రెసువారు పైరం పోగుచేసి పై కమిటీకి పంపారు. 10 మంది విద్యార్థులను ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెస్ ఆధిపత్యాన స్వచ్ఛంద సేవ చేయటానికి పంపనున్నారు.

ఉత్తర విశాఖ నిధి

రైతాంగ సేవకులు శ్రద్ధచేసి ఉత్తర కరువు నివారణకు విరాళాలు వసూలుచేసి పంపవలెనని గుంటూరి జిల్లా కిసాన్ కాంగ్రెసు అగ్రనాయకులు వెనిగళ్ల సత్యనారాయణగారు విజ్ఞాపన చేస్తున్నారు.

రాజమహేంద్రవరంలో డాక్టరు పి. నరసయ్యగారి నిజ్ఞప్తి ప్రకారం రు 165-10-0 వసూలు చేసి పంపారు.

ఉ. విశాఖజిల్లా హరిజనసంఘం

ఆముదాలవలసలో ఈ 19 న పైసంఘ సభ్యుల సాధారణసమావేశం కొత్తపల్లి నరసయ్యగారి అధ్యక్షతను జరిగింది. కురమాన కేసవయ్యనాయుడుగారు అధ్యక్షులుగానూ, కొత్తపల్లి నరసయ్యగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

నూలు కొరత

యమ్మిగనూరు రాష్ట్ర వస్త్రాధికారి నూలు రేమనింగు స్కీముప్రకారం ప్రతి చేనేత వర్గానికి నెలకు 50 పౌన్లు నూలు ఇస్తున్నారు. కాని నెల కోజులనుంచి కోటా తగ్గించి 20 నెం. నూలు 10 పౌన్లు ఇస్తున్నారు. ఈ నూలు వారానికి కూడా చాలదు. చేనేతపనివాండ్రు పనిలేకున్నారు. ఇచట విస్తారం తయారయే చీరలకు 20 నెంబరు నూలే ఎక్కువ అవసరము.

పో. పేర్రాజుగారి షష్టిపూర్తి

ఏలూరు, మార్చి 19: పశ్చిమగోదావరి కాంగ్రెస్ ఎసెంబ్లీ అధ్యక్షులు, ఈ జిల్లాలోకి కాంగ్రెస్ వృద్ధుడు, శ్రీ పొడూరి పేర్రాజుగారి షష్టిపూర్తి ఉత్సవం శ్రీ చెరుకువాడ వరసింహంగారి అధ్యక్షతన ఆచంటలో జరిగింది. వారికి సన్మాన పత్రము నూతన వస్త్రాలు ఇచ్చారు.

నరసాపురం రైతుసభ

ఏలూరు, మార్చి 19: నరసాపురం తాలూకా రైతుమహాసభ ఆచంటలో నిన్న శ్రీ శరణు రామస్వామి చౌదరిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ నడింపల్లి రామభద్రరాజుగారు సభా ప్రారంభం చేశారు. పోలిశెట్టి సుబ్బారావుగారు రైతుపతాకం ఎగరవేశారు.

కంచికచర్ల కాంగ్రెసు

నందిగామతాలూకా కంచికచర్ల సెంటరు కాంగ్రెసుసమితి సాధారణ సభ్యులు ఈ 16 న శ్రీ దింతమనేని శివలింగయ్యగారి అధ్యక్షతన సమావేశం అయినారు. శ్రీ మోపులూరు సత్యనారాయణగారిని అధ్యక్షులుగానూ, దమ్మాల పాటి వెంకటప్పయ్యగారిని కార్యదర్శిగానూ కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు. కె. ఎస్. గుప్తాగారి ఆకాలమరణానికి సానుభూతి తెలిపారు. నిర్మాణకార్యక్రమం లోనసాగించటానికి తీర్మానించి, గాంధిజీ నాయకత్వంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు.

అటకెక్కిన పులి

కాళహస్తిలో సంఘటన

కాళహస్తి, మార్చి 23: 'పెద్దమనీదు వీధిలో షేక్‌మీర్జాసాహెబ్‌గారి ఇంట్లో నిన్న ఉదయం చిరతపులి ప్రవేశించింది' ఎగిరి అటకపైకి ఎక్కింది. తిరువాత ఒకరు తుపాకితో దాన్ని కాల్చి చంపారు.

పెద్దపులివధ

కడప, మార్చి 21: ఈ చుట్టుపక్కల గ్రామాల్లో పశువులను చంపుతూ ప్రజలకు భయంకొలిపిన పెద్దపులిని రాజంపేట తాలూకా నుల్లెమడుగు గ్రామస్థులు ఒకరు 18 తేదీన తుపాకీ పేల్చి చంపారు. పెద్దపులి కళేబరం 5 మూరల పొడవున్నది.

16 వ రోజు పండగనాటికే వరుని మృతి

రాజమహేంద్రవరం, మార్చి 23: ఇక్కడ టైఫాయిడు జ్వరం హెచ్చుగా ఉంది. బొంబై సివిల్‌సప్లయిస్ డెప్యూటి కంట్రోలరు ముట్నూరి సుబ్బారాయుడు గారి కుమారుడు అబ్బాయిరావుగారు 18 తేదీన మరణించారు. మొన్న 8 వ తేదీన వీరి పెళ్ళిఅయి పదహారు పండగలు వెళ్ళలేదు. సుబ్బారాయుడుగారి వాల్లవ పుత్రుడు శ్రీ చిదంబరం ఈ ఉదయం టైఫాయిడ్ వలన చనిపోయాడు.

ఆంధ్రరాష్ట్ర హిందూసభ

వాయిదా

నరసారావుపేట, మార్చి 23:— శ్రీ వినాయక సావర్కరుగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్రీయ హిందూమహాసభ ఇక్కడ జరగవలసింది. శ్రీ సావర్కరుగారి సోదరుని మృతివలన ఏప్రిలు నెలకు వాయిదా పడింది.

పోలీసు ఎరెస్టు

నంద్యాల, మార్చి 22: కోయిలకుంట్ల పోలీసు స్టేషనుకు చెందిన సామ్యుయల్ అనే పోలీసు, సబ్ ఇన్‌స్పెక్టరుపై దౌర్జన్యంచేసి తుపాకి పేల్చబోయినాడనే నేరాన అతనిని ఎరెస్టుచేసి రిమాండులో ఉంచారు.

పరచూరు పంచాయతీ బోర్డు

బాపట్లతాలూకాలో పరచూరు పంచాయతీబోర్డు రద్దుచేసి, తిరిగి జూను 15 తేదీలోగా క్రొత్త బోర్డు యెన్నుకోవాలని ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

బారువ పంచాయితీబోర్డునకు ఎగ్జిక్యుటివు ఆఫీసరుని నియమింప అనుమతించిరి.

స్త్రీలకు వ్యవసాయ విద్యా

కోయంబత్తూరులోని వ్యవసాయ కళాశాలయందు మూడుస్థానములు ప్రతి యేడు స్త్రీలకు ప్రత్యేకించుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

కీ॥ శే॥ సి. వెంకటరమణయ్యగారు

చెన్నపురి, మార్చి 25: సి. ఐ. డి. పోలీసు ఇన్‌స్పెక్టరైన శ్రీ సి. వెంకటరమణయ్యగారు శనివారం మరణించారు. వీరివయస్సు 60 సం॥లు.

రవాణాబంధ్

నంద్యాల, మార్చి 17: వేరుసెనగ పప్పు, నూనెలకు ఈ నంద్యాలనుంచి రైల్వే బుకింగ్ లేక ఎగుమతులు నిలిచిపోయినవి. దాదాపు అయిదు లక్షల రూపాయల కిష్కుతుచేసే వేరుసెనగపప్పు బస్తాలున్నూ, నాలుగు లక్షల రూపాయల కిమ్మత-చేసే నూనెయున్నూ ఎగుమతులు లేక నిలవ అయినట్లు తెలుస్తున్నది.

ఆలిండియా రైల్వే మెన్స్ ఫెడరేషనుకు ప్రభుత్వంవారు తెలిపిన సమాధానమునకు అసంతృప్తి తెలుపుతూ పాకాల యం. యస్. యం. రైల్వే పనివారల సంఘంవారు 14 తేదీన జె. యే. కాన్సేగారి అధ్యక్షతన సమావేశమై తీర్మానించారు. రాజమండ్రి రైల్వే పనివారల అగ్రనాయకులు పి. యస్. శర్మగారిని విడుదల గోరినారు.

అగ్నిప్రమాదం

పాలకొండ, మార్చి 20: ఈ 19 న పార్వతీపురంలో 1800 పేదలయిళ్లు, వీరమట్టం గ్రామంలో 800 పూరిళ్లు పరశురామప్రీతి అయినవి.

చేశీయ వైద్యపాఠశాల విద్యార్థులు

చెన్నపురి, మార్చి 25: గత సెప్టెంబరులో జరిగిన పమ్మెఫలితంగా 5 గురు విద్యార్థులను 12 మాసాలపాటు వాళ్లు పరీక్షకు కూర్చోరాదని ప్రభుత్వంవారు ఉత్తర్వు చేశారు. ఏప్రిల్ పరీక్షకు కూర్చోవటానికి వాళ్లను అనుమతించ వలసిందని స్కూలు పరిపాలకవర్గంవారు కోరినందున ఫీజుకట్టి పరీక్షకు కూర్చోవటానికి అనుమతినిచ్చారు. ఆ ప్రకారం వాళ్లు ఒక్కొక్కరు రూ 25 కట్టారు.

పరీక్షలకు హాజరుకాని మిగతా విద్యార్థులు ఏప్రిల్ పరీక్షకు కూర్చోవటానికి అయిదేసి రూ॥లు చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుచేశారు. గత సెప్టెంబరులో పరీక్షలకు పెట్టిన ఖర్చు ఈ విధంగా వసూలు చెయ్యటం ప్రభుత్వోద్దేశ్యము.

పశ్చిమ రంగం

1 వ పేజి తరువాయి

రీన్ పట్టణం రైన్‌నది తూర్పుఒడ్డున ఎమ్మెరిక్-వీసెల్ రైలుమార్గంపైవున్నది. బో-చోల్ట్ అనే ప్రధానఉత్పత్తి కేంద్రానికి ఈశాన్యంగా 10 మైళ్లలో దీని ఉనికి. శత్రుసేనల ప్రతిఘటన ఏమంత చెప్పదగినదిగా లేదు.

28 వ తేదీ రాత్రి 10 గంటలకు పండు వెన్నెలలో రైన్‌తీరాన మిత్రసేనల కొత్త విజృంభణ ప్రారంభమైంది. ఫీల్డుమార్షల్ కెస్సెల్‌రింగ్ రైన్‌ప్రాంతంలో ఉత్తమనాజీ పారాషూట్‌దళాలను కేంద్రీకరించినందువల్ల భీషణయుద్ధం జరుగవచ్చునని మొదట ఊహించడమైనది.

వీసెల్‌పట్టణం రైన్ తూర్పుఒడ్డుకు 500 గజాలలో వున్నది.

మిత్రపారాషూట్ బలాలవివరణ

రైన్‌నదికి తూర్పుగా 25 వేలు లేక 30 వేల మంది మిత్ర పారాషూట్ సైనికులు దిగారని ఆంచనా వల్ల తెలుస్తున్నట్లు రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. ఆర్నెమ్ వద్ద దీనిలో నాల్గోవంతు మాత్రమే దిగివుంటారు. జర్మన్ శ్రేణికి 10 లేక 15 మైళ్లు వెనుకగా ఈపారాషూట్ బలాలు దిగినవి. ఈ పారాషూట్ సేనలు ఇంకా జర్మన్ సేనలతో తలపడలేదని తెలుస్తున్నది. రైన్ నదిని దాటిన మిత్రసేన మాత్రం విమాన వాహకదళాలను కలుసుకున్నవి. ఇకముక గంవ్యవధిలో పెద్ద సంఘర్షణ ప్రారంభంకావచ్చు.

ఎగువ రైన్ పరిస్థితి ఇంకా స్పష్టంగా తెలియడంలేదు.

మిత్రసేనల విజృంభణను యెదుర్కొనే తాహతు జర్మనీకి లేకపోతున్నది. రూర్ ప్రాంతాన్ని కోల్పోయినట్లయితే ఆధునిక పరికరాలతో పెద్ద యెత్తున యుద్ధం సాగించే అవకాశం పోతుందనే విషయం జర్మనులకు తెలిసినదే.

లండనులోని రాయిటర్ ప్రత్య

అమెరికాలో భారతీయ రైతులు

కాలిఫోర్నియాను సుక్షేత్రంచేసిన నిపుణులు

అమెరికాలోనికాలిఫోర్నియా రాష్ట్రం వ్యవసాయకేంద్రం. ఆదివారం ఉన్న శిక్కులంతా ఒక ఇంటిదగ్గర చేరినారు. ఆ ఇల్లు ఒక శిక్కురైతుకు చెందింది. గుట్టలు గుట్టలుగా రొట్టెలు తయారు అయినాయి. గరంమసాలాతో కోడి పిల్లలకూర సిద్ధముగా వుంచారు. అందరు సమృద్ధిగా ఆరగించినారు. విందుముగిసింది. స్వదేశం గురించి సంభాషణలు ప్రారంభం. తమ పంజాబ్ కథలను ఎవరికి తెలిసినవి వారు చెప్తూ ఉన్నారు. మధ్యమధ్య మంద హాసాలు, ఏదో సందర్భములో విరగబడి నవ్వుతూ ఉన్నారు. అప్పుడప్పుడు ఏవరో ఏదో ఆలాపనచేస్తూ ఉన్నారు. వింటూవున్నవారికి జియార్జియన్ కాలక్షేపాలు జ్ఞాపకానికి వస్తూవుంటుంది.

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఉన్న మూడువేల భారతీయ వంశీకులలో నూ దాదాపు రెండువేలమంది కాలిఫోర్నియాలోనే వున్నారు. కాలిఫోర్నియా వ్యావసాయికంగా అత్యంత ప్రాధాన్యం పొందిన రాష్ట్రం. ఈ భారతీయులు అందరూ ఈ వ్యవసాయవృత్తిలోనే ఉండి రాష్ట్రాభివృద్ధికి అధికంగా తోడ్పడుతూ ఉన్నారు. కాలిఫోర్నియా ఫలాలు ప్రపంచ ప్రఖ్యాతిని పొందినాయి. చెట్టునేపండి పక్వంఅయిన ఫలాలను అప్పటికప్పుడు విమానాలమీద అమెరికాలోని మధ్య తూర్పు ప్రాంతాలకు అందజేయడానికి ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. కేవలం ప్రకృతి ఔదార్యం వల్ల కాలిఫోర్నియాకు ఈలాభం కలుగలేదు. ఆ ప్రాంతాలను సాగుచేయడంలో రైతులు తమ చాకచక్యాన్ని తెలివితేటలను బాగా ఉపయోగించినారు. ఇక్కడున్న హిందుస్థానీ రైతులు పంజాబ్ నుంచి వచ్చినవారు. అందుచేత వ్యవసాయం మెలకువ, లోతుపాతులు బాగా తెలుసును. కాలిఫోర్నియాను మంచి సారవంతమైన సుక్షేత్రంగా చేయడానికి వీరు బాగా తోడ్పడినారు.

పరిస్థితులవల్లా, నైసర్గిక స్వరూపం వల్లా కాలిఫోర్నియా హిందూదేశంనుంచి వలసవచ్చినవారికి గమ్యస్థానం అయింది. 20 వ శతాబ్దారంభములో పంజాబ్ ఆర్థిక స్థితి అధ్వాన్నంగా వుంది. అక్కడివారు ఇతరత్రా జీవనాధారాన్ని చూసుకోవలసి వచ్చింది. కొందరు పోలీసుశాఖలో చేరినారు. మరికొందరు సైన్యంలో చేరినారు. ఆశియాఖండంలోని వివిధరేవులకు వీరు వెళ్లుతూవచ్చారు. ఇక్కడ వీరు కనడా గురించి విన్నారు. అందుకు ముందు కొందరు శిక్కులకు విచిత్ర అనుభవం కలిగింది. 1897 లో విక్టోరియారాణి పట్టాభిషేకం లండనులో జరిగింది. అక్కడకు వచ్చి తిరిగి ఇంటికిపోతూ కనడావచ్చినారు కొందరు శిక్కులు. ఆనాడు వీలు చేసుకొని ఇక్కడకు రావాలనుకున్నారు.

ఉత్తర అమెరికాకు వలసవచ్చే భారతీయులకు కనడా పశ్చిమకోస్తా నవున్న బ్రిటిషు కొలంబియా స్వాగతం ఇస్తూవుంటుంది. ఇప్పటికే అక్కడ నీరిసంపదలతో తులతూగుతూఉన్న భారతీయులు చాలా మంది ఉన్నారు. ఇక్కడ్నుంచి కాలిఫోర్నియా ఆదర్శతీరోష్ణస్థితి, విని అక్కడకు బయలుదేరినారు. తమ మాతృభూమి పంజాబ్ మాదిరే వుంది వీరికి రాష్ట్రము. ఈ విధంగా 1901-1910 సంవత్సరాల మధ్య 4,718 మంది భారతీయులు ఇక్కడకు వచ్చినారు. ఒక్క 1910 లోనే 1,782 మంది వలసవచ్చినారు.

కాలిఫోర్నియాలో మూడుకేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రంలోని పంటకూ ఒక విశిష్టత, ప్రత్యేకతావుంది. శాంక్రమెంటో లోయలో 'శిక్కులు మొట్టమొదట వరిసాగు ప్రారంభించినారు. కొన్నాళ్లు బాగా పండించినారు. 1920 లో దాదాపు 45,000 ఎకరాల్లో వరిపండిస్తూ వుండేవారు. 33000 ఎకరాల్లో కూరగాయలు వేస్తూవచ్చినారు. ఒక్క 5000 ఎకరాల్లో మాత్రం పండ్లు కాయిస్తూ వుండేవారు. క్రమంగా వరి సాగుకిందఉన్న భూమి విస్తీర్ణం తిన్నగూ వచ్చింది.

శాన్‌జోకిన్ లోయలో నారింజ, ద్రాక్ష, మొదలైనవి పండిస్తారు. ఈ లోయకు కేంద్రం అయిన ఫ్రెస్నో నారింజకు ప్రసిద్ధికెక్కినది. ఈ ప్రాంతంలో భారతీయ వ్యవసాయదారులకు సంప్రదాయికంగాఉన్న వ్యవసాయ విజ్ఞానం బాగా ఉపయోగపడింది.

భారతీయుల వ్యవసాయ దారులలో నూటికి ముప్పయిమంది పొలాలను కవులుకు తీసుకొని స్వంతంగా సేద్యంచేస్తూ వుంటారు. కాలిఫోర్నియాలో కాసాగ్రాండే దగ్గర దివాన్‌సింగ్ 1600 ఎకరాలు మక్తాకు పుచ్చుకొని 300 మంది పనివాళ్లనుపెట్టి సాగుచేస్తూఉన్నారు.

100,000 డాలర్లు విలువగల సాగుయంత్రాలను ఉపయోగించుతూ ఉన్నారు. ఇలాంటి కమతం మేనేజర్లుగాక వ్యవసాయ కూలీలుగా జీవనంచేసే భారతీయులుకూడా చాలామంది ఉన్నారు. కాని వీరు ఒక్కచోట నివాసం ఏర్పరచుకొని ఉండడంలేదు. వీరందరూ హిందుస్తాన్ మేనేజర్లుగాఉన్న కమతాల్లోనే పనిచేయడంలేదు. హిందుస్తానీ మేనేజర్లో, ఒక్క భారతీయ కార్మికులనో ఉపయోగించుతూనూ వేరు. ఈ ప్రాంతములోని మెక్సికోవారితో భారతీయులు బాగా కలసిపోతూ వుంటారు. ఉభయులూ చాలా కలుపుగోలుగా ఉంటారు. పిల్లల్ని ఇచ్చి పుచ్చుకోవడంకూడా జరిగింది. భారతీయ రైతులు ఎక్కువ ఈ మెక్సికన్ కూలీలనే ఉపయోగించుతూ వుంటారు.

ఇక్కడి భారతీయులు మెక్సికన్ స్త్రీలనేగాక, కొందరు అమెరికన్ స్త్రీలను కూడా వివాహం చేసుకున్నారు. ఈ భారతీయులకు అమెరికన్ భార్యలవల్ల కలిగిన సంతానానికి అమెరికా పౌరసత్వం లభించింది. అయినా వేషభాషలూ, ఆచారవ్యవహారాలు మాత్రం శిక్కులవే. ఇప్పటివారు ఆ తలపాగాలనూ, గండులను విసర్జించినా వెనకవచ్చినవారు మాత్రం ఆ ఆచారాలను వదులుకోలేదు.

ఆహారం విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటారు. బియ్యం, కూరలు, కోడి మాంసం విధిగా ఉండితీరాలి. ఎప్పుడూ ఉన్న సరుకులో మేలురకం కొంటూ ఉంటారు. ఇక్కడ భారతీయుల్లో ఇంకో విశేషం ఏమిటి అంటే మతవ్యవస్థ మతవిభేదాలను పాటించరు. ఎవరిమతం వారు వదలకున్నా అందరూ చాలా అన్యోన్యంగా ఉంటున్నారు.

శనివారంరాత్రి ఆదివారం వీరికి విరామకాలం. శనివారం రాత్రి పట్నానికి పోయి వచ్చేవారానికి కావాల్సిన సరుకులు కొనుక్కువస్తారు. ఇక ఆదివారం నాడు అందరూ ఎవరింటి దగ్గరో ఒక చోటచేరి జల్సాచేస్తారు. వీరు చాలా కష్టపడి పనిచేస్తారు. భగవద్భక్తి దైవచింతనా ఎక్కువ. కాలిఫోర్నియాను వారికాయకష్టంతో సుక్షేత్రం చేసినారు. మంచి పుష్టిగలవారవడంచేత వ్యవసాయపనికి బాగా రగి ఉన్నారు. అనుభవజ్ఞులు; నిపుణులు. ఈ ప్రాంతానికి తగినట్టుగా మారిపోయినారు. 1914 - 18 యుద్ధం అప్పుడు "ఇంపీరియల్ లోయ" లో ఉన్న భారతీయులు యుద్ధబాండ్లు మీద 70,000 డాలర్లు ఖర్చు చేసినారు ఈ యుద్ధంలోనూ అంతే త్యాగం చేస్తూ ఉన్నారు. రెడ్‌క్రాస్ నిధివసూలు సందర్భంలో ఆ ప్రాంతాల జరిగిన వసూళ్లల్లో వ్యక్తిగతంగా పెద్ద మొత్తాలను ఇచ్చింది ఈ హిందుస్థానీ రైతులే.

(U. S. O. W. I)

స్పెయిన్, పోర్చుగల్ జపాన్‌పై దూకునా?

జపానుపై స్పెయిను నూ, పోర్చుగల్‌నూ త్వరలో సంయుక్తంగా యుద్ధప్రకటన చేయనున్నవని తెలియుచున్నది. ఈ వార్త విశ్వసనీయమని ఊహింపవచ్చును. ఇప్పుడు జపాను పరాజయము నిశ్చయమని స్పష్టమగుటయే కాక, జపానుపైన యుద్ధప్రకటన చేయుటవలన జర్మనీ ఆక్రమించగలదనే భయం కూడా, ఆదేశములకు తగ్గిపోయింది. ఈ రెండు దేశములకున్ను ప్రాచ్య ఆసియా ఖండంలో వున్న ఆస్థులూ, హక్కులూ తిరిగి యథాస్థితిగా నెలకొల్పుకోవడానికి, ఇదియొక ప్రయత్నం. ఫిలిప్పీన్సులో జపానువారు స్పానిష్ పౌరుల యెడల క్రూరకృత్యాలు చేశారని ఆరోపించి జపానుకి స్పెయిను తన ఖండన తెలియజేసింది.



జర్మనులు శిథిల మొనర్చిన రైన్‌నది వంతెన

పోర్చుగీసు ప్రధానమంత్రి తమ ప్రజల యెడల జపానువారు చేసిన ఘోరాలను విమర్శిస్తూ, ఒక ప్రకటన చేశాడు. పోర్చుగీసుదీవి అయిన టిమోర్‌ను జపాను ఆక్రమించినప్పుడు, ఆ చర్యను తీవ్రముగా విమర్శించి యున్నను, అప్పటిలో, పోర్చుగలు జపానువారిపై ఏ విధమైన ప్రతిచర్య తీసుకోడానికి సంసిద్ధంగా వుండి వుండలేదు. ఇప్పుడు చేయబోయే యుద్ధప్రకటనలవలన, ఆసియా ఖండములోని పాశ్చాత్యుల వలసదేశముల భవిష్యత్తు నిర్ణయించడంలో తమకు కూడా సంబంధం కలుగుతుందని, ఈ దేశములు ఆశిస్తున్నాయని ఊహించవచ్చును జపానీయుల దురాక్రమణ నుండి విముక్తి చేయబడిన తరువాత, ఆ యా దేశములు తిరిగి పాశ్చాత్య దేశముల యొక్క సామ్రాజ్య భాగములుగా గాని పలుకుబడి ప్రాంతాలుగా గాని మారేటట్లయితే, ఆసియా ఖండములోనే కాక ప్రపంచములో కూడా శాంతి సుస్థిరముకా గలదా?

ఇది ఇట్లుండగా, రష్యారంగంలో పట్టుపడిన శత్రు సైనికులలో స్పానిష్ దేశీయ సైనికులు ఇద్దరు పట్టుపడ్డారనీన్నీ, అందుచేత ఇంకనూ స్పానిష్ బలాలు జర్మనీకి తోడుపడుతున్నాయా అనే సంగతి కనుక్కోవలసినదని స్పెయినులో తమ రాయబారిని బ్రిటిషువారు ఆజ్ఞాపించారని తెలుస్తూంది. కాని యిప్పటి పరిస్థితుల్లో జర్మనీకి సహాయం చెయ్యడానికి స్పెయిన్ సాహసిస్తుందని అనుకొనుటకు వీలుకనబడదు పై సంగతికి ఏదో మిత్రరాజ్యాలవారికి తృప్తికరమైన సమాధానం వుండి వుంటుంది.

సప్త ఆంబురాష్ట్రాల సమాఖ్య ప్రతిష్ఠించే ఒడంబడిక పత్రముపై మొన్న సంతకములు జరిగినవి ఈ సమాఖ్యలో చేరిన రాజ్యాలు, ఈజిప్టు, ఇరాక్, ట్రాన్స్‌జోర్డన్, సౌదీ అరేబియా, సిరియా, లెబెనాన్, ఏమెన్. ఇట్టి ప్రాంతికపు సమాఖ్య ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో వాంఛనీయమే అని అనుకొనవచ్చును. మధ్య ప్రాచ్యంలో పాశ్చాత్యదేశాల పలుకుబడీ, అధికారం అరికట్టడానికి ఇది తగినసన్నాహం. పాలస్టీన్ దేశం స్వాతంత్ర్యం సమీపార్జన చేసినతరువాత ఈ సమాఖ్యలో చేరుటకు ఏర్పాటుకూడా జరిగింది.

చిరకాలంనుంచీ పచ్చిపుండులా వుండే పాలస్టీనా సమస్య, యీ సమాఖ్య వారి ప్రయత్నాలవలన త్వరలో పరిష్కరింపబడుతుందని అనుకోడానికి వీలులేదు. జపానుపై యుద్ధం ప్రకటించినా ప్రకటించకపోయినా దురాక్రమణ చేసిన దేశంగా స్టాలినుచే నిరసించబడిన, జపానుతో రష్యా తిరిగి, ఏ విధమైన ఏర్పాటులనూ చేసుకోదని అనుకోవచ్చును.

యూరపులో యుద్ధాంతిమ దశ సిద్ధించిందనే సూచనలు ఈ వారపు యుద్ధ వార్తలలో స్పష్టమగుచున్నవి. ఇటలీ రంగంలో సేనా నాయకుడుగా వుంటూన్న కెస్సెల్‌రింగ్, రైన్‌రంగం నాయకత్వం వహించినట్లు తెలుస్తూన్నది. పశ్చిమ రంగములో, దక్షిణ రంగం విభాగంలో, మిత్రమండలివారు విశేషంగా పురోగమించారు. జనరల్ పేటను నాయకత్వం క్రింద అమెరికను తృతీయ సైన్యము, కోబెంజ్‌ను స్వాధీనం చేసుకొని, దక్షిణముగా చొరుచుకుపోయి నహీంవదిదాటి, అమెరికను సప్తమ సైన్యంతో కలుకొని మోసెల్, రెన్, సార్ ప్రాంతాలలో కొంత ముందుకు పోయింది ఈ సైన్యములు అక్కడ వున్న కొన్న ముఖ్య పట్టణాలను కైవశం చేసుకున్నవి. రిమెగన్ తీరముఖంలో వున్న అమెరికను ప్రథమ సైన్యంతో కలుసుకోవడమే వీరిలక్ష్యము. ఈ లోపున, కొలోన్ ఫ్రాంకుఫర్టు రాధారీని చాలా చోట్ల జనరల్ హోడ్జసు ఛేదించాడు. ఈ రోడ్డు, పుత్తరాన్నించి దక్షిణానికి రాకపోకలకు జర్మను సేనలకు ముఖ్యమార్గము. దిగువ రైన్‌వాటి ఉత్తర జర్మను ప్రాంతాలకు చొరుచుకు పోవటమే మిత్రమండలి వారి ప్రయత్నమని తోచుచున్నది.

ప్రాచ్యరంగంలో హంగెరీలోనూ, ప్లాపేక్‌లోనూ, రష్యనులు విశేషంగా విజయాలు పొందేరు. హంగెరీలో బలటన్ సరస్సుకి డాన్యూబునదికీ మధ్య జర్మనులు చేసిన ప్రతిఘటనలో 20 వేల మంది జర్మనులు మరణించినట్టు తెలిసినది. దక్షిణాన్ని శత్రువులను నిలబాటు చేద్దామని యింతకు ముందు జర్మనులు ఏ మాత్రం ఆశించిగా ఈ రష్యను విజయంతో అది బొత్తిగా సాధ్యం కాదని నిశ్చయమైంది. వియన్నాకు పురోగమించుటకు ఎర్రసైన్యాలకి అడ్డుతీరింది. తూర్పుప్రష్యాలో, గవ్వనుకు, బ్రాంటెన్ బర్గు పట్టణాన్ని ఆక్రమించుకొన్నారు. తూర్పుప్రష్యాకు ముఖ్యపట్టణమైన కోనిగ్స్‌బర్గుకు, ఈ పట్టణం 10 మైళ్లు దూరంలో వుంది ఓడరంగంలో స్టెటిన్ కోస్తానగర పరిసరాలను మార్షలు జుకోవ్ సైన్యం సమీపించింది. స్టెట్టిన్ ఆక్రమణకై తీవ్రయుద్ధం మొదలుకాబోతున్నది. మార్షల్ కోనియెవ్ సైలేషియాలోంచి జర్మనుసేనలను తరిమివేసి, జక్‌సరివద్దులను సమీపిస్తున్నాడు.

తకిక్షిన రంగాలలో తమ స్థానాలను బలపరుచుకుంటేనే కాని మధ్యరంగంలో రష్యనులు పురోగమించరని ప్రస్తుత పరిస్థితులవల్ల స్పష్టమవుతూంది.

పసిఫిక్‌రంగంలో, జపాన్ నౌకాబలం తీవ్ర పరాజయం పొందింది. ఫిలిప్పీన్సులో అమెరికన్ పురోగమనం దిన దినప్రవర్ధమానమగుచున్నది. జపాను ప్రధానమంత్రి కోయిసో, స్వదేశంపైనే అంతిమయుద్ధం జరుగుతుందని భయపడి తగిన సన్నాహాలు చేస్తున్నాడు. బర్మాలో, మాండలే మిత్రవశమయింది. రంగూన్‌నుండి దక్షిణబర్మాను జపానువారికుండే రవాణామార్గాలు, దీని వలన ఛేదించబడ్డాయి. 14 వ సైన్యం రంగూన్ వైపు 60 మైళ్లు పురోగమించింది. ఈ యుద్ధగతి పరిశీలిస్తే, జపాను వారు సంధి ప్రతిపాదనలు చేశారని పుట్టినవార్త నిజమేమో నని అనుకొనుటకు అవకాశముంది.

అఖిలాంధ్ర ప్రకృతి శోభ-4

త్రిభుజాకారంగా వున్న దక్షిణాంధ్ర పీఠభూమి యావత్తు కస్తూరి బ్రహ్మాండమైన నైసర్గికదుర్గం. భారతీయ మధ్య భాగముందిలి స్వర్ణకాంచి యని పేరెక్కిన వింధ్యాచలపంక్తులు మీద వచించిన పీఠభూమి దుర్గానికి ఉత్తరపు ప్రాకారము. సహ్యాద్రి మలయాచలశ్రేణులు పశ్చిమ ప్రాకారము ఈ పంక్తులు సూరత నగరానికి దక్షిణమునుండి ఆరంభమై పడమటి సముద్రానికి సమానాంతరము లో కొంకణ మలబారులనుండి దక్షిణాగ్రము వరకూ వ్యాపించివున్నై. వీటికి పడమటి సముద్రతీరానికి మధ్యవున్న భూభాగము చాలా ఇరుకైనది. కాని పీఠభూమినుండి ఆవలకు బోవటానికి పెక్కు కొండ కనుమలు 2000 లకు మించిన ఎత్తుగలవు. వానిలో పశ్చిమ పాలఘాటు కనుమ. దక్షిణ ఇండియా రైల్వేలైనుకు దారి ఇచ్చినది. మన తూర్పు కనుమలు మీదవచించిన మహాదుర్గానికి పూర్వ ప్రాకారం పీఠభూమి వాలుకు పడమటినుంచి తూర్పునకు కావటంచేత పడమటి కనుమలమీదనూ, దక్షిణ యంతటనూ పరినే వానినీరు యారత్తూ కృష్ణా, పినాకినీ, గోదావరుల ద్వారా పూర్వకనుమల చేరుకొని గండు పడుచట్టుచేసి ముఖ్యంగా మన ఆంధ్రదేశం గుండానే బంగాళా ఖాతమున చేరుటలా నదులద్వారా దెమ్మ వండు నట్టితో దేశమంతటిని మిగుల సారవంతమైన దానిగ చేయుచున్నది. ఇది ఈ దేశమునకు గల విశిష్ట సౌకర్యము. ఇందువల్లగంగా సింధు బ్రహ్మపుత్రల మైదానముల విస్తరమన దేశములకు లభించియున్నది. అసలు తూర్పుకనుమలు ఒరిస్సాలో అరంభమై దక్షిణాభిముఖంగా తూర్పు సముద్రతీరానికి సమానాంతరంలో వస్తూ, విశాఖపట్నం గోదావరిజిల్లాల్లో రోస్తాను ఏథె ఆరవై మైళ్ల దూరంనించీ కర్నూలు మండలంలో నూటయాభై మైళ్ల అంతరంనుంచీ రాయలసీమ, చిత్తూరుల గుండాపోయి మైసూరు మిట్టభూములకు చేయూతనిస్తూ పడమటి కనుమలతో గలిసిపోతవి. ఈ రెండింటి కలయికవల్ల జనించినవే నీలగిరి మలయాచలకూటాలు, నిర్గర్గమణీయాలు. మాతృభూమి పశ్చాత్గంచేత భిన్న మనస్కులయిన మన ఆంధ్ర ప్రభువులకు మరల నిచట జన్మభూమి సందర్శనభాగ్యం గలిగించే మనోహర ప్రాంతాలు.

ఆంధ్రదేశంలో వ్యాపించివున్న తూర్పుకనుమలలో మరల మూడు ప్రధాన ప్రాకృతిక విభాగాలు కలవు. సింహాచల కూర్మాచలాలు కేంద్రాలుగా దక్షిణ గంజాం, విశాఖపట్నం జిల్లాల్లో నెలకొనివున్న మహేంద్రపర్వతారణ్య సమూహం వకటి, రెండోది శ్రీశైలం కేంద్రంగాగల సమూహం. మూడోది వెంకటాచలకేంద్రంగల శ్రీహరిపర్వత (పాలగొండల) సమూహం. ఈమూడు బృహత్ సమూహములందునూ అనేకములైన చిన్న చిన్న గుంపులున్నవి. వేరు వేరు జిల్లాల్లో వాటికి వేరు వేరు పేర్లు గలవు.

విశాఖపట్నంజిల్లాలో నిమ్మగిరులనీ, కాపకొండలనీ, పిండమలికొండలనీ ముప్పదిగాలుగుకంటే మించిన చిన్న సమూహాలున్నవి. వీటియందలి కూటములు అగణిత తూర్పు కనుమలలోని కూటమలన్నింటి కంటే ఎత్తయిన శిఖరములు ఇక్కడే వున్నాయి. సముద్రపు నీటిమట్టమునకు 5000 అడుగులకు మించిన శిఖరము లీ మండలమున గలవు. ఉత్తర హిందూస్తానమంతా కైవసంగాని రోజుల్లో ఈ పర్వతారణ్యములందు స్వాస్థ్యదాయక స్థానములను నిర్మించాలని మన ప్రభువులు ప్రయత్నించారు. కాని అపరిమితమైన మన్యజ్వరాలకు తావలములని అప్పటికి వాటిని వదిలేశారు. గోదావరిజిల్లాలో పాపికొండ లిత్యాదులు వీటిలో మూడువేల అడుగులకంటే ఎత్తయినవి లేవు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కొండపల్లి, కొండవీటి, పల్నాటి కొండలు. ఇవి ఇంచుమించుగా వెయ్యి అడుగుల ఎత్తుగలవి మాత్రమే. కర్నూలుజిల్లా యందలి నల్లమలలలో మూల రెండు మూడువేల అడుగుల ఎత్తుగల పర్వతాలున్నవి. నెల్లూరుజిల్లా పడమట వెలిగొండలూ, చిత్తూరుజిల్లాలో శేషాచలాలూ, కడపమండలంలోకి వ్యాపించిన వాటిపంక్తులే పాలగొండలు, రాయలసీమలో ఎర్రమలకొండలూ మున్నగునవి పేర్కొనదగినవి. పాలగొండల పార్శ్వాలు నిటారులుగనుండ, పైకి ఉవ్వెత్తుగ పొడుచుకొని వచ్చిన, కొనలు దేలిన రాతిబండలతో నిండి దూరమునుండి చూచువారికి దుర్గప్రాకారాల్లాగూ కన్పిస్తూవుంటవి. పెన్నానది ఎర్రమలలను భేదించుకొని పారుచోట మహాగంభీరమైన మనోహరమైన దృశ్యము కలదు.

వి. యస్.

పరారీ ఖైదీ చిక్కాడు

పోయిన ఆస్తి దొరికింది

రాజమహేంద్రవరం, మార్చి 22: వీరనేని వీర వేంకట్రావు అనే పరారీ ఖైదీ నాలుగు రోజులక్రితం పోలీసువారు అరెస్టు చేసి కేసు పెట్టారు. తంజావూరు బోర్స్టల్ స్కూలులకు తీసుకు పోతుండగా మద్రాస్ ఎగ్మూర్ స్టేషనులో, 11 నేరాలు తప్పించుకొని పారిపోయాడు ఆరేండ్లు బాలికను ఎత్తుకొని పోయి బంగారు గొలుసును, వాలుకు బంగారు గాజులను అపహరించాడనే నేరానికి డివిజనల్ ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేటు విచారించి మూడు సంవత్సరాలు తంజావూరు బోర్స్టల్ స్కూలులో నిర్బంధవాసం విధించి వున్నారు.

ఇప్పుడు పరారీలో దొరకినప్పుడు అపహరించిన ఆస్తి కూడా దొరికింది.

మదరాసు రేడియో

మార్చి 27 మంగళవారం

(వి. యు. యం, 211 మీ.) ఉ॥ 9-30; సా॥ 5-30 యస్. పి. చంద్రవదన మ॥ 2-10 సా॥ 7-15 టసడుక్ హుసేన్ మ॥ 2-30 జయ, రాజం, మ॥ 3-0; సా॥ 4-30 యస్. రామస్వామి రా॥ 8-0 వి. దొరస్వామి అయ్యంగార్,

మదరాసు 2. ఉ॥7-40; మ॥2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రంగస్థలంనుంచి కార్యక్రమం సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; సి. వి. జ్ఞానసుందరం 6-0 టి. యస్ సుబ్బులక్ష్మి (మురళి) రా॥ 8-0 తమిళమున హరికథ రా॥ 10-0 రికార్డులు.

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మార్చి 24

న్యూయార్కు దూది: మే 22.02 / 22 03 జూలై 21.73 / 21.73 అక్టోబరు 21.10 / 21.10 డిసెంబరు 20.99 / 21.00 జనవరి 20.93 / 20.93 మార్చి 20.87 / 20.88 మే 20.76 20 78 జూలై 20-50/20-55. అక్టోబరు

మిడ్లింగ్ హోదరు	22.39
జూలై (గరిష్టధర)	21.77
(కనిష్టధర)	21 71

జూలై వాయిదా ధరలు

నేటప్రారంభం వెల	21.77
నిన్న ..	21.81
నేడు ముగింపు వెల	21.73
నిన్న ..	21 75

ప్రకటన

కాకినాడలోని బాలాజీ చెర్వువద్ద శ్రీ నాన్తు యిష్టు ఎస్టేటారు జమీందారిణీగారి భవంతి విక్రయించబడును. వివరములు యీ దిగువ యెడ్రసుకు వ్రాసుకొనవలెను. ఇట్లు

శ్రీ రాజా బి. వెంకటరత్నాయమ్మ బహదూరు జమీందారిణీగారు, పంగెడి గూడెం, ఏలూరు తాలూకా.

తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు అయన అధికారము అనుగ్రహించెను.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నువ్వులనూనె సప్లయి

1945 ఏప్రిల్ మొదలు జూన్ వరకు మూడు మాసములు నువ్వులనూనె సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము నూనె 450 టన్నులు దిగువ విధముగా సప్లయిచేయవలెను.

300 టన్నులు రాయపురం స్టాక్ డిపోకు.
150 టన్నులు బెజవాడ స్టాక్ డిపోకు.

పై మొత్తము మూడునెలలకు సమానముగా అనగా ప్రతినెల రాయపురం స్టాకు డిపోకు 100 టన్నుల వంతునయున్నూ, బెజవాడ స్టాక్ డిపోకు 50 టన్నుల వంతునయున్నూ సప్లయి చేయవలెను.

సప్లయిచేయుటకు ఆఫరు దిగువ సివిల్ డిస్ట్రిక్టులనుండి ఆయా నెలసరి మొత్తములలో వుండవలెను.

ఆఫరులుకోరిన సివిల్ డిస్ట్రిక్టులు	1945 ఏప్రిల్ మొ॥ జూన్‌వరకు నెలసరి సప్లయి మొత్తము	డెలివరీ చేయవలసిన స్థలము
తూ॥ గోదావరి	50 టన్నులు	రాయపురం
మద్రాసు	50 ..	రాయపురం
విశాఖపట్టణము	50 ..	బెజవాడ

సప్లయిచేయబడు నువ్వులనూనె పరిశుభ్రమైనదిగాను, కలితీలేనిదిగాను, శ్రేష్ఠమైన నువ్వులనుండి తీసినదిగాను వుండవలెను. కనీసైన్ మెంటులనుండి మాదిరీలు తీసి, పరీక్షార్థమై గిండీలో గవర్నమెంటు అనలిస్టుకు పంపబడును. దానిలో కలితీ వున్నదని రిపోర్టు చేయబడినయెడల, పరీక్షకైన ఖర్చులు కంట్రాక్టరునుండి వసూలు చేయబడును. మరియు అతని సెక్యూరిటీడిపాజిటు భుక్తపరచుకొని, మొత్తము కంట్రాక్టు రద్దు చేయబడును.

కంట్రాక్టులో నిర్ణయించుకొనిన మొత్తం కంటె హెచ్చుగా భాగములుగా డెలివరీ చేసినయెడల, అదనపు టెస్టులకు కంట్రాక్టరులనుండి చార్జి వసూలు చేయబడును.

ఖరీదు ఒక్కొక్క పీపెకు తెలియపరచవలెను. పీపె అనగా నికరము 8½ పౌనులు రాయపురం స్టాకుడిపోకు, బెజవాడ స్టాకు డిపోకు ఉచితంగా డెలివరీ యివ్వవలెను.

ఖరీదు కంట్రాక్టు పూర్తికాలమునకు ఒకే రీతిగావుండి, అమ్మకముపన్ను చేరి వుండవలెను.

మొదట నూనె కంట్రాక్టరు స్వంత డబ్బాలలో సప్లయి చేయవలెను. డెలివరీ చేసినప్పుడెల్లను, సదరు నూనె డబ్బాలకు బదులుగా సమానరకముగల రైల్వేడబ్బాలు వాపసు చేయబడును. కంట్రాక్టు పూర్తి అయినతరువాత నూనె సప్లయిచేసిన డబ్బాలన్నియు ఖాళీగా తిరిగి వాపసు చేయబడును. ఈవిధంగా, నూనె డెలివరీ చేసినప్పుడెల్లను తిరుగు రవాణాలో ఖాళీ డబ్బాలు వాపసుచేయబడుచుండును. రెండు వైపుల బండ్లచార్జి టెండరుదారే చెల్లించవలెను.

టెండర్లు 1945 ఏప్రిల్ 8 తేది మ॥ 8 గం॥ లకు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పేమాస్టర్ అండ్ స్టాక్ యార్డ్ వద్ద ధరావతు మొత్తము రు 250/- లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసుచేయబడును.

గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకుగాను రు 2000/- లు సెక్యూరిటీ డిపాజిటు కట్టవలెను. దీనికి వడ్డీలేదు.

ధరలు సీలుకవర్లలో పంపుచు కవరుపైన యీవిధముగా వ్రాయవలెను.

"ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ సాంపులకు నువ్వులనూనె సప్లయి

ప్రస్తుతము కంట్రాక్టుప్రకారము నువ్వులనూనె సప్లయిచేయుటకు యింకను బాకీపడియున్న యెడల అట్టి సప్లయిదారులకు రెండవ ప్రాముఖ్యము మాత్రమే యివ్వబడును. దీనికి ప్రత్యేకముగా టెండరు ఫారం లేదు. టెండరుదారులు తమ టెండర్లను సాధారణ జాబులలో పంపవచ్చును

తక్కువ టెండరుగాని, మరియే టెండరునుగాని అంగీకరించవలసిన బాధ్యత కంపెనీవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు రైల్వేవారికి అధికారము కలదు.

Park Town, Madras. 21—3—45.

Dy. General Manager (W. P.)

సౌందర్యమును కుటుంబములో నిలబెట్టుట

"మా అమ్మ నీకు పోటోలో కనిబడుచున్నంత సౌందర్యవతిగాయుండేది. గాని దీపోటోలు అయినను ఆమె చర్మలావణ్యమును చూపలేవుకదా" అని ఆ తల్లి చెప్పుచున్నది. ఆ తల్లి కూడా చర్మసౌందర్యమును అంత అద్భుతముగా నిలబెట్టుకున్నది తన కుమార్తె కూడా అట్లా చేయవలెనని ఆమె కోరిక తన కుటుంబపు సౌందర్యమును కాపాడుకొనే రహస్యమును, పియర్సు సబ్బును నిర్మలమైనసిటిలో వాడే నిధానమును, తన కుమార్తెకు శ్రద్ధగా బోధించినది ఈ భోధన సౌందర్యమును కుటుంబములో తరతరాల నిలచి వుండేటట్లు చేస్తుంది.

ఇండియాలో నలభై సంవత్సరములనుంచి అందమైన స్త్రీలు ప్రత్యేకముగా పియర్సునే వాడుచున్నారు. దీని పరిమళము, మృదువైన నురుగు దీనికి సబ్బులలో ప్రాముఖ్యత నిచ్చినవి.

పియర్సు సబ్బు

శాశ్వతముగా సౌందర్యమును కాపాడుటకు

TG. 40-172 TL A. & F. PEARS, ISLEWORTH, ENGLAND

ఫ్యాక్టరీ: తిరుచినాపల్లి. Tel: "VENKATESA"

ఒరిజినల్ వెంకటేశ డైమండ్లు

(మంచి కాంతి గలవి)

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు

(నాణ్యమునకు పేరొందినవి)

వరావు వర్తకులవద్ద ప్రతి చోటను దొరకును.
రాళ్లవేసినననగలు ఆర్డరుకు చేసి యివ్వబడును.

ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
వరావుమర్చంటు, బిగ్‌బజారు, తిరుచినాపల్లి.



వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన వరమప్రమాణములుగ నెంచరాదు.]

మార్చి 26-వ తేది మొదలు ఏప్రిలు 1-వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి, (మీనం) బుధశుక్రులు (మేషం) కుజుఁడు (మకరం) గురువు (సింహం) శని రాహువులు (మిథునం) చంద్రుడు (సింహం, కన్య, తులల్లో)

ధరలు

వస్త్రము (జరిల్లా) నూలు, వస్త్రాలు

ఈ వారంలో వస్త్రము అమ్మువారికన్న కొనువారు ఎక్కువ. అందువల్ల జరిల్లా స్పెక్యులేషన్‌లో తేజీవృద్ధిఅవుతుందనిపిస్తున్నప్పటికీ కొనండి. వారాంతంలో (మేవాయిదా) అమ్మడం లాభకరం. నూలూ వస్త్రాల్లో వ్యత్యాసాలుండవు.

వెండి - బంగారాలు

చంద్రమణి క్రమిణా అభివృద్ధికరం.

వాటాలు

చంద్రమణి అస్థిరము, జాగ్రత్త అవసరం.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొల్లు ధాన్యములకు కొంత ధరవస్తుంది. నూనెలూ పప్పులూ (వేరుశెనగ, ఆవిత్తులు) తాత్కాలికంగా కొంత హెచ్చవచ్చు. మధుర పదార్థములు కొంత తగ్గుతవి. పులుపు కారపు పదార్థములకు నిలకడ.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో మీవృత్తి, ఉద్యోగ వ్యాపారాదుల్లో అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పటికీ కాస్తంత ఫలితంకూడా తృప్తికరంగా యుంటుంది. 27 మధ్యాహ్నంవరకు కార్యక్రమం సులభంగా నడవదు. 28, 29 ల్లో శత్రు విజయంవల్ల ఆనందం కలుగుతుంది. 30, 31, 1 వాహన సౌఖ్యం. సమాజంలో గౌరవం, వ్యాపారంలో లాభం కలుగుతుంది. వ్రాతల ముగింపులకూ నూతన యత్నానికి 29. 1. లాభకరం. 28. 30 ల్లో శుభప్రస్తావనలు కలుగుతవి. భార్యవైపు బంధువులు వస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు)

ఈ వారంలో ఆర్థిక, కుటుంబ పరిస్థితుల్లో లోటుపాటు కాన్పించదు. కాస్త మనస్సు నిలకడగా యుండదు. మీరు నమ్మిన మనిషివల్ల కోర్టువ్యవహారాలూ పరిష్కారాలూ సఫలం అవుతవి. 26, 27 ల్లో ఎటుపోడానికి వ్యాపారాదుల్లో సాహసం యుండదు. 28. 29. ల్లో. ఆగ్రహానికి కారణాలు కలుగుతవి. 30. 31. 1 ల్లో వ్రాతల ముగించుకోడానికీ, పరిష్కారాలకూ నూతన యత్నానికి అనుకూలం. మీరు పంపెనమనిషి శుభవార్త తెస్తాడు. ఆరోగ్యం విషయం కొంతజాగ్రత్త ఇంకా కొంతకాలం అవసరం

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1 పాదం)

ఈ వారంలో భాగ్య రాజ, లాభాలలో గ్రహబలం అన్ని రంగాల్లోకూడా యోగిస్తుంది. సమీప బంధువులవల్ల కుటుంబ పరిస్థితులవల్లా కొంతతొందర కలగవచ్చు. ప్రయాణం ఆపుకోవడం ఉత్తమం. 26, 27 ల్లో శుభప్రస్తావనలూ, శుభవార్త. తరువాతి కార్యక్రమానికి ఆటంకాలు కలుగుతవి. ఉద్యోగవ్యాపారాలలో అధికారుల ఆగ్రహానికి పాత్రులు అవుతారు. ఒక ముఖ్య మిత్రుడితో కాలం ఎక్కువగా గడుస్తుంది. 30. 1. కర్కాటకం (పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో మీ పరిస్థితులు కొంత ఎగుడుదిగుడుగా యుంటవి. ఒకటి చేయబోయి మరియొకటి చేయడంవల్ల లాభానికి బదులు నష్టం కలుగుతుంది. ముఖ్యంగా స్పెక్యులేషన్ విషయంలో అతిజాగ్రత్త అవసరం. కోర్టువ్యవహారాల్లో వాయిదా కోరుకోండి. పరిష్కారాలేమీవద్దు. శరీరతాపం కురుపులవల్ల బాధ కలుగుతుంది. 26 27 ఇంట్లో కలహం, 28. 29. శుభవార్త తృప్తి 31. 1 అనవసరభయకారణం భోజన అసౌఖ్యం.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో పరిస్థితులు కొంత సుముఖంగా యుంటవి. కాని గాలిమేడలు కట్టడంలో పృథా కాలయాపన జరుపుతారు. ప్రయాణం 27 తరువాత మానుకోండి సమాజవ్యవహారాల్లో కొంత విసుగు కలుగుతుంది. కుటుంబబంధువుల పరిష్కారాల్లో ఏదైనా ఒక నిర్ణయానికిరావడం, అందువల్ల మన స్థితిలో కలుగుతుంది. కాని ఇంకా కొంతకాలం ఓర్పుతోకాలం జరుపండి. 28. 29 కండ్లుమంట, కాళ్లనొప్పి 30. 31. 1. శుభవార్తలు యత్నలాభం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు. హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీరు మీ ఆరోగ్యం విషయమై కొంత జాగ్రత్తగా యుండండి. తలపని తలంపుగా తలనొప్పి జ్వరం కలగడం కానీ, రక్తప్రసరణం సరిగా లేకపోవడం కానీ కలుగవచ్చు. సమీపబంధువుల్లోలో యున్నట్టు వార్తవస్తుంది. కుటుంబ ఆర్థికపరిస్థితులు యదావిధంగా యుంటవి 26, 27 అనుకోని కర్చులు కలగడం. 28. 29 శుభవార్త. 30. 31. 1 ఆరోగ్యభంగం. గౌరవహానులతో వివాదం.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఇది మీకీర్తి విస్తరించేకాలం. శత్రువ్యూహాన్ని భేదించడానికి సాధనోపకూలు మీకు తెలిసినట్లు ఇతరులకు తెలియవు. అందువల్ల ఇతరులు సాధించనివి సులభంగా పొందకలుగుతారు. నమ్మిన మిత్రునివ్వారా కొంత ఆశాభంగం కలుగుతుంది కాని లక్ష్యంచేయకండి. గౌరవాభివృద్ధి, ఆనందమూ, విజయమూ, కొనుకలభమూ ఈ వారంలో కలుగుతుంది. 26. 27 భోజనసుష్టి. 28, 29 కార్య విలంబం. 30. 31. 1 కార్య విజయం. తృప్తి. శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీ ఆర్థిక కుటుంబ పరిస్థితులు క్రిందటివారంకన్నా కొంత మేలుగా యుంటవి. పలుమందితో మీకుగల పలుకుబడిని వినియోగించుకో కలుగుతారు. కాని మిమ్మల్ని నమ్మినవారికి కొంత ఆశాభంగం. అందువల్ల కొంత అపనిందాపడవలసి యుంటుంది. స్త్రీలతో వివాదంవల్లా కొడుకులవల్లా కొంత కష్టం కలుగుతుంది. ఉద్యోగ వ్యాపారవృత్తులు క్రమిణా లాభకరం శనుకుమించిన లాభం కలుగుతుంది. 26. 27 ప్రయాణావశ్యకత. శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో వృత్తి ఉద్యమాల్లో కొంత రిసుగుకలుగుతుంది. విశ్రాంతికికూడా వీలుండదు. మీవల్ల ఇతరులు లాభపడవలసిందే కాని వారు మీకు ఉపయోగించరు. ప్రయాణం 28. 29 ల్లో లాభకరం. వ్యాపారం, వ్రాతలూ, పరిష్కారాలూ 30 నుండి లాభప్రదవి. స్పెక్యులేషన్‌లో మీ అంతరాత్మ సూచించినట్లు పొండి. బిడ్డల శుభకార్యాలకు పెట్టండి స్వల్పలాభాలైనా. అల్పులు మీ సహాయం అర్థించి విఫలు అవుతారు.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు. శ్రవణం, ధనిష్ఠ 1-2 పాదాలు)

ఈ వారంలో 29 వరకు మీ తలపెట్టిన కార్యాలు నెరవేరడంకష్టం. పైత్యవికారంవల్ల ఆరోగ్యం సరిగాయుండదు. తెలిసినవారు లేక ఇరుగు పొరుగు ఇంట్లో వస్తువులు సంగ్రహించడం, అందువల్ల కలహాలూ కలుగుతుంది. ప్రయాణం 30 నుండి లక్ష్యస్తుంది. బంధువులకు మేలుచేయకలుగుతారు. ఉద్యోగ వాకరీల్లో గౌరవం, అధికారవృద్ధి కలుగుతుంది. ప్రియవస్తువులను పొందకలుగుతారు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈ వారంలో ఎంతో శ్రమపడుతే కార్యసానుకూలత కలుగదు. కలం ఉపయోగించడానికి ఎంతో కష్టం కలుగుతుంది. నిష్ఠూరంలోకూడిన ప్రత్యుత్తరాలు వస్తవి. ప్రయాణం మాత్రం 27 వరకు లాభకరం బిడ్డల ఆరోగ్యం కొంత అలజడి కలిగిస్తుంది. అన్నలవారు తొందరకలిగిస్తారు. ఆర్థికంగా కొంత శ్రమకలుగుతుంది కాని సర్దుకోకలుగుతారు. స్పెక్యులేషన్ పరిష్కారాలూ, తలపెట్టద్దు

మీనం (పూర్వభాద్ర 4 వ పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈ వారంలో గ్రహబలం తృప్తికరంగా లేదు. అందువల్ల పత్రాల్లో చేర్పులు పెట్టడం కాని, పరిష్కారాలుకాని ముగించకండి. మనస్సులో ఎంతయున్నా మాటమంచితనంతో అన్నీ సర్దుకపోకలుగుతారు. కుటుంబంలో బంధువులు హెచ్చుగాయుంటవి కాని సుఖం కలుగుతుంది. మొత్తంమీద అందరూ మేలు పొందవలచే వారేకాని మీకు అడ్డుగా ఎవరూ రారు. వస్తువిక్రయం భూమిక్రయం తలపెట్టవద్దు ఉద్యోగ వాకరీల్లో అధికారులపై అసంతృప్తి కలుగుతుంది.

విశాఖివానుల దుస్థితి

విద్యార్థులకు విశ్వనాథంగారి విన్నపం

కన్నపురు, మార్చి 22: శ్రీ కె. విశ్వనాథంగారి పేరిట ప్రకటిస్తున్నారు:— వేసవి సెలవులు దగ్గరపడుతున్నాయి. బట్టలూ, కాలేజీలూ మూసేస్తారు. అప్పుడు విద్యార్థులు దేశానికి ఎంతో సేవ చెయ్యటానికి మంచి అవకాశం ఉన్నది. విశాఖ జిల్లాలో ఏర్పడిన కాటక పరిస్థితులు ప్రజలు పడుచున్న ఇబ్బందులూ విద్యార్థులకు తెలిసినవే. మహాత్ముడు సెలవిచ్చినట్టు నిర్మాణ కార్యక్రమానికి ఈ మండలంలో ఎంతో అవకాశం ఉన్నది. గనుక నేను చేసే మనవి ఏమంటే విద్యార్థులంతా వేసవి కాలం సెలవులు వృథాపోనివరాదు. మేము ముందు శిబిరము ఏర్పరచి శిక్షణ నివ్వదలిచాము. గనుక సేవాభిలాషగల విద్యార్థులంతా ఈ అవకాశాన్ని జారవిడుచుకోరనీ సేవచెయ్యా ఇచ్చగల వారంతా వెంటనే వారి వారి పేర్లు నాకు పంపవలెననీ కోరుతున్నాను.

లో యున్నట్టు వార్తవస్తుంది. కుటుంబ ఆర్థికపరిస్థితులు యదావిధంగా యుంటవి 26, 27 అనుకోని కర్చులు కలగడం. 28. 29 శుభవార్త. 30. 31. 1 ఆరోగ్యభంగం. గౌరవహానులతో వివాదం.

తుల (చిత్త 3, 4 పాదాలు. స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఇది మీకీర్తి విస్తరించేకాలం. శత్రువ్యూహాన్ని భేదించడానికి సాధనోపకూలు మీకు తెలిసినట్లు ఇతరులకు తెలియవు. అందువల్ల ఇతరులు సాధించనివి సులభంగా పొందకలుగుతారు. నమ్మిన మిత్రునివ్వారా కొంత ఆశాభంగం కలుగుతుంది కాని లక్ష్యంచేయకండి. గౌరవాభివృద్ధి, ఆనందమూ, విజయమూ, కొనుకలభమూ ఈ వారంలో కలుగుతుంది. 26. 27 భోజనసుష్టి. 28, 29 కార్య విలంబం. 30. 31. 1 కార్య విజయం. తృప్తి. శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో మీ ఆర్థిక కుటుంబ పరిస్థితులు క్రిందటివారంకన్నా కొంత మేలుగా యుంటవి. పలుమందితో మీకుగల పలుకుబడిని వినియోగించుకో కలుగుతారు. కాని మిమ్మల్ని నమ్మినవారికి కొంత ఆశాభంగం. అందువల్ల కొంత అపనిందాపడవలసి యుంటుంది. స్త్రీలతో వివాదంవల్లా కొడుకులవల్లా కొంత కష్టం కలుగుతుంది. ఉద్యోగ వ్యాపారవృత్తులు క్రమిణా లాభకరం శనుకుమించిన లాభం కలుగుతుంది. 26. 27 ప్రయాణావశ్యకత. శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈవారంలో వృత్తి ఉద్యమాల్లో కొంత రిసుగుకలుగుతుంది. విశ్రాంతికికూడా వీలుండదు. మీవల్ల ఇతరులు లాభపడవలసిందే కాని వారు మీకు ఉపయోగించరు. ప్రయాణం 28. 29 ల్లో లాభకరం. వ్యాపారం, వ్రాతలూ, పరిష్కారాలూ 30 నుండి లాభప్రదవి. స్పెక్యులేషన్‌లో మీ అంతరాత్మ సూచించినట్లు పొండి. బిడ్డల శుభకార్యాలకు పెట్టండి స్వల్పలాభాలైనా. అల్పులు మీ సహాయం అర్థించి విఫలు అవుతారు.

మకరం (ఉత్తరాషాఢ, 2, 3, 4 పాదాలు. శ్రవణం, ధనిష్ఠ 1-2 పాదాలు)

ఈ వారంలో 29 వరకు మీ తలపెట్టిన కార్యాలు నెరవేరడంకష్టం. పైత్యవికారంవల్ల ఆరోగ్యం సరిగాయుండదు. తెలిసినవారు లేక ఇరుగు పొరుగు ఇంట్లో వస్తువులు సంగ్రహించడం, అందువల్ల కలహాలూ కలుగుతుంది. ప్రయాణం 30 నుండి లక్ష్యస్తుంది. బంధువులకు మేలుచేయకలుగుతారు. ఉద్యోగ వాకరీల్లో గౌరవం, అధికారవృద్ధి కలుగుతుంది. ప్రియవస్తువులను పొందకలుగుతారు.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు.)

ఈ వారంలో ఎంతో శ్రమపడుతే కార్యసానుకూలత కలుగదు. కలం ఉపయోగించడానికి ఎంతో కష్టం కలుగుతుంది. నిష్ఠూరంలోకూడిన ప్రత్యుత్తరాలు వస్తవి. ప్రయాణం మాత్రం 27 వరకు లాభకరం బిడ్డల ఆరోగ్యం కొంత అలజడి కలిగిస్తుంది. అన్నలవారు తొందరకలిగిస్తారు. ఆర్థికంగా కొంత శ్రమకలుగుతుంది కాని సర్దుకోకలుగుతారు. స్పెక్యులేషన్ పరిష్కారాలూ, తలపెట్టద్దు

మీనం (పూర్వభాద్ర 4 వ పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈ వారంలో గ్రహబలం తృప్తికరంగా లేదు. అందువల్ల పత్రాల్లో చేర్పులు పెట్టడం కాని, పరిష్కారాలుకాని ముగించకండి. మనస్సులో ఎంతయున్నా మాటమంచితనంతో అన్నీ సర్దుకపోకలుగుతారు. కుటుంబంలో బంధువులు హెచ్చుగాయుంటవి కాని సుఖం కలుగుతుంది. మొత్తంమీద అందరూ మేలు పొందవలచే వారేకాని మీకు అడ్డుగా ఎవరూ రారు. వస్తువిక్రయం భూమిక్రయం తలపెట్టద్దు ఉద్యోగ వాకరీల్లో అధికారులపై అసంతృప్తి కలుగుతుంది.

వ్యవసాయ రాబడి పన్ను నిరసనం

బి. రామచంద్రా రెడ్డిగారి తీవ్ర విమర్శ

మదరాసు, మార్చి 22: శ్రీ బెజవాడ రామచంద్రా రెడ్డిగారు, రాష్ట్ర వ్యవసాయ సంఘాధ్యక్షులు, మదరాసు ప్రభుత్వంవారు విధించదలచిన వ్యవసాయ రాబడి పన్నును విమర్శించుచు రాయట్లు తెలిపిరి:—

"వ్యవసాయదారులు కొనవలసిన అనేక వస్తువుల కధికధరలిచ్చుటంటు ఆపుడే పరోక్షంగా ఎక్కువ పన్ను వెల్లిస్తునే వున్నారు. ఈ పన్ను ప్రజలందరిపై జాలరు. వారికి హానికరము గూడా. అధ్యయిజకుల ప్రభుత్వంవారు దీన్ని ఉపసంహరించుకొని, ప్రజాప్రతినిధి ప్రభుత్వానికి విడచిపెట్టడం మంచిది. రయితులును; వ్యవసాయ తగవులవారందరును దీనిపై తీవ్రనిరసనం తెలుపకమానరు. ప్రభుత్వంవారా ప్రతిపాదనలత నెడలించవియ్యకొనరనుకుంటాను. వ్యవసాయేతరులును, పత్రికలను యీ సమయాన కష్టించి ప్రజలకు తలలకొలది ప్రజలమీద్ర బలపరతురనుకుంటాను.

ఆక్షేపణలు

ఈ క్రొత్త పన్నువలన (1) ధాన్యం ఉత్పత్తి ఖర్చుఎక్కువై పంటతగ్గును. (2) పాలాలు చిన్న చిన్న భాగాలుగా విభజింపబడును. (3) భూమిలోనుండి పీలయినంత ఎక్కువ పండించాలనే అభిలాష చచ్చిపోవును. (4) గ్రామస్తుల జీవితస్థాయం హెచ్చును (5) వ్యవసాయదారుడు ఎక్కువ సామానులు వస్తువులు కొని ఎక్కువ సౌఖ్యంగా జీవించే అవకాశాలు పోవును. (6) పన్నువసూలు చేయు శాఖలలో అవినీతి యెక్కువగును (7) వ్యవసాయ, నీటిపారుదల సాధనాల అభివృద్ధి చెనుకబడును.

కొద్దికాలమే అధికారమునందుండి, ఆనేక చట్టాలు మార్పులు చేసిన కాంగ్రెసు ప్రభుత్వమే యీ చట్టాన్ని మొదలు తలపెట్టిందని అధ్యయిజకుల ప్రభుత్వము అంటున్నది. కాంగ్రెసువారికి వోట్లిచ్చి అధికారంలో నుంచుటకు భాగ్యశాలిగల గ్రామవాసులు యీ క్రొత్త పన్ను గూర్చి యీ మాట విని ఆశ్చర్యపోతారు. వారు పన్నులే పోవాలని ఆశించుచుండిరి.

పరిశ్రమలు వృత్తులపై రాబడి పన్ను, కొంత హరోధా అస్తి హెచ్చిన వారిపైనే విధించబడును.

కాని వ్యవసాయ రాబడి పన్ను, ప్రారంభియునుండి ప్రతి పెంటుపైని క్వింటు రెంటు రూపంగా ప్రారంభమయి, క్రమిణా రాబడి పన్నంత పెరుగును.

ప్రస్తుతపు ధాన్యం ధరలు ప్రభుత్వంవారికి ఆశకల్పించి యుండవచ్చును. కాని లేపు ధరలు పడిపోయి నప్పుడు (ఇరువదేండ్ల క్రిందట నట్లే పడిపోయినవి) వ్యవసాయ రాబడిపన్నుశాఖ ఉద్యోగులకీచ్చే జీతాలకు తగిన రాబడే యుండకపోవచ్చును.

రూ 17 లక్షల నుండి రూ 40 ల. వరకు 1945-46 లో వసూలు కాగలదన్నారు. ఈ మాత్రానికి ప్రభుత్వమువారింత రచ్చపడడం బాగులేదు.

"చిన్న వ్యవసాయదారులు తమకు సరిపోయినంతే పండించుకుంటారు. పెద్ద భూస్వాములే యెక్కువ పండించి, లోటు జిల్లాలకు ఎగుమతి చేస్తున్నారు. లోటు జిల్లాలకు తిండిపెడుతున్నవారిని యిట్లా అధికపన్నులకు లోనుచేయుట భావ్యం కాదు." "పేదరయితులను పన్నుల భారంనుండి తొలగించుటకు తగినట్లుగా యున్నంతు నూహిస్తాం" అని ప్రభుత్వంవారనడం ఎన్నికల సమయంలో వాగ్దానం చేసినట్లుంది. ఇది అధికసంఖ్యాకులగు చిన్న వ్యవసాయదారులను మోతుబరీల నుండి వీలదీసి తమనైపు మరల్చదలచి, అన్నట్లుంది."

అని శ్రీరామచంద్రా రెడ్డిగారు తెలిపిరి.

ప్రాతినిధ్యంలేని ప్రభుత్వంపన్ను విధింపరాదు

—సర్ అల్లాడి

సర్ అల్లాడి కృష్ణస్వామయ్యగారు యీ పన్ను అధ్యయిజకుల ప్రభుత్వంవారు విధించరాదనియు, ప్రజాప్రతినిధి ప్రభుత్వం యిట్టిపన్ను విధించినా విధింపవచ్చుననియు, ప్రాతినిధ్యంలేని పన్నుల విధానం ఉండరాదని బ్రిటిషు రాజనీతిలోని ముఖ్య సూత్రాని కిది నిరుద్ధంగా నుందనియు చెప్పిరి. పన్ను విధించుటను తను కారణాలనుగాని, అన్ని విషయాలూ బాగా యోచించామనిగాని ప్రభుత్వంవారు చెప్పలేదనిరి.

సర్ పాత్రోగారు

"ఆదాయంలో మిసలు అగడము చందంగా యీ క్రొత్త పన్నెందుకు? మిసలు రైతుల ఉపయోగానికే వినియోగిస్తామనుటకల్ల ప్రయోజనం లేదు. మదరాసు బస్టాండ్‌తోనూ అధికపన్నుల లాభం పూర్తిగా పొందుట కుద్దేశింపబడినట్లు స్పష్టమవుచున్నది." అని సర్ ఎ. పి. పాత్రోగారు తెలిపిరి.

BALANCE AND THE BALANCE WHEEL

బ్యాలెన్సు బరువు, హెయిర్ స్ప్రింగుబలము, 'టైము' పరిగాచూపుటకు సరియైన లేషియోలో వుండవలెను. 'వెస్టెండు' గడియారములలో, బరువులోను పరీక్షలోను యెంతో శ్రద్ధవహించవలసిన, యీ ముఖ్య భాగములు, ప్రపంచములో నిపుణులైన గడియారపు పనివారిచే తయారుచేయబడియున్నవి.

'వెస్టెండ్' గడియారాలు మొదటినుండి చివరవరకుమిక్కిలిఆధునికమైన పద్ధతులలో నిర్మింపబడును. వాడబడు పరికరములు శ్రేష్ఠమైనవి. గొప్ప పనితనమునకు గ్యారంటీ యివ్వబడును. అందువల్లనే 'వెస్టెండ్' గడియారము నమ్మకముగా చిరకాలము పనిచేయు గడియారము.



ఇటీవలి పేపరు కంట్రోలు ఆర్డరువల్ల, క్యాటలాగు పంపలేనందని తెలుపుటకు చింతిల్లుచున్నాము.



రవాణాలు సరిగా లేనందున, ప్రకటించినకాలాన్ని సప్లయి చేయలేకపోవచ్చును. మాస్టాకులో సరుకువున్నంతవరకు ఆర్డర్లు నిర్వహింపబడును.

WEST END WATCH Co

BOMBAY CALCUTTA



సాహసము ప్రతివాని హృదయమునందు యుండును. ధైర్యసాహసములు గలవారికి భారత విమానదళము పెద్ద అవకాశము యిచ్చును. భారత విమాన దళములో ప్రపంచములోని అత్యుత్తమ విమానములున్నవి. ఈ దళములో చేరగోరువారికి చక్కని శిక్షణ యివ్వబడును. శిక్షణ పూర్తి అయిన భారత వైమానికుడు గంటకు 300 మైళ్ళ వేగముతో గాలిలో ఎగురుటయే గాక, అద్భుత శిక్షణ పరిశ్రమగా అమూల్యమగు గుణములను పొందును. ఇందులో పనిచేసినందుకు వచ్చు పెద్ద బహుమానములు నాయకత్వమును వహించుటను తెలిసికొనుట; సాహసము చేయుట, ధైర్యముగానుండుట, తనకులాను క్రమబద్ధముగానుండుట.

యుద్ధానంతరము ఉద్యోగమును గురించికూడ ఆలోచించుటకు ఇదే సమయము!

* భారత విమాన దళములో యివ్వబడు శిక్షణ, అందులో కలుగు అనుభవము, యుద్ధానంతరము పౌరజీవితములో మంచి ఉద్యోగమును సంపాదించుకొనుటకు అర్హతనిచ్చును.
* తమ కంట్రోలులో యున్న అనేక శాఖలలో యుద్ధోగములందు నారీ వచ్చినవో యుద్ధము నుగియువరకు వాటిని అటులనే యుండుటకు ప్రభుత్వము గ్యారంటీ యిచ్చినది. సైన్యములలో పనిచేసివచ్చినవారు వీటిలోయందు నియమించబడుదురు.
* ప్రభుత్వపు ధనములో కొన్ని వృత్తులలో ఉద్యోగములలో కొందరు వైనికులకు శిక్షణ యిచ్చు నిమిత్తము ప్లానులు రయారు చెయ్యబడుచున్నవి
* యూనివర్సిటి విద్యార్థులయినచో, యుద్ధానంతరము తమ విద్యను సాగించుకొనుటకు సౌకర్యములు యేర్పాటు చెయ్యబడెను. పరిమైన వివరములను మీ యూనివర్సిటీ అధికారులదగ్గరనుంచి తెలుసుకొనవచ్చును.

ఈ కూపనును చింపుము. దానిని మీకు సమీపమున యున్న టి. టి. (వైమానికులు) రిక్రూటింగు ఆఫీసరు పోస్టులో పంపుము. ఆయన మీకు దరఖాస్తు కాగితమును పంపును. అందు షరతులను, భారత విమాన దళములో వైమానికులుగా పని చేయుటకు నిబంధనలును యుండును.

పేరు _____

అడ్రసు _____

_____

_____

భారత విమాన దళమునకు కావలసినవారు.

మంచి ఆరోగ్యము కలిగి, దృష్టిదోషము, చెవుడు లేకుండ, 17½-28 మధ్య వయస్సు గలవారు కావలెను. వారు విమానములో చెళ్ళగల శ్రమకు అగ గలిగి యుండవలెను. ఇంగ్లీషును వ్రాయుట, చదువుట తెలిసియుండి, మొత్తముమీద మంచి విద్య యుండవలెను.

మీ కూపనును దగ్గరలోని టి. టి. ఆఫీసుకు పంపుము.

ఐ. ఏ. ఎఫ్. బి. డి. (పైలట్సు) రెక్రూటింగు ఆఫీసరు,
పురుసేటు లైన్సు, మౌంట్‌రోడ్, మదరాసు.

1533 TG

తూర్పు గోదావరి జిల్లాబోర్డు

మేనేజిమెంటులోవున్న సత్రములువగైరా భూములు సన 1356 ఫసలీ లగాయతు 1359 ఫసలీ ఆఖరుకు సాగుబడికిమిత్తం కేలవేయబడును. భూములవివరములు, వేలపాటవివరములు, వేలము ఎయేయే తేదీలలో యెచ్చట జరుగునదిన్ని జిల్లాబోర్డు ఆఫీసులోగాని, లోకల్ ఫండు అసిస్టాంటు యింజనీయరుఆఫీసులలోగాని ఆఫీసు వున్నరోజులలో అడిగి తెలుసుకొనవచ్చును మార్చి నెల గోదావరిజిల్లా గెజిటుపబ్లికేషన్లలో కూడా వివరములు, వేలపాటతేదీలుగూడ ప్రచురింపబడును.

తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు, కాకినాడ తి 14—3—1945.

(సంతకం)
బి. బి. సర్వారాయుడు,
ప్రెసిడెంటు, తూర్పుగోదావరి జిల్లాబోర్డు.

భంగోలు పశుప్రదర్శనములు

(ఏప్రిల్ 25 నుండి 29 వరకు)

డబ్లు. ప్రిస్టిప్లి, C. I. E., I. C. S., (గవర్నరు అడ్వైజరు) గారిచే ప్రారంభోత్సవము జరుపబడును.

నష్టప్రదర్శనములకు పైన్నైత్యరపడదు.

వివరములకు:
Tel: "Cattle" కార్యదర్శి, భంగోలు.

మేము రు. 1,000 సవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాత్రికు. మెస్మరిజం పవర సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే ఆతరు తలచుకున్నంత ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కునిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధముయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటుడు. ఈ ఉంగరం పెట్టుకున్న మనిషికి పురుషుడికైన స్త్రీకయినా ఇంకోమనిషి (మగవారైనా, ఆడవైనా) సంపూర్ణంగా లోబడి ఉంటుంది. ఆ రెండోమనిషి ఎంత కఠినహృదయం కలవాడయినా, ఎంత గర్వం కలిగియున్నా, తనకు మిక్కిలి విధేయతగా ఉంటుంది. అనలు తను లేకపోతే ఆమనిషి భరించలేని బాధపడేట్లుంటుంది. మీరు ప్రేమవిషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలోను జయంపొందుతారు. కావలసినంత డబ్బు సంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తెలిశాకే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అధికం. 12 ధర రు. 18 మాత్రమే. 2 (2-102)

పనిచేయలేదని బుజువైతే ఖరీదు వాపసుచేస్తాం

MOHANI BHANDAR (REGD.), (A.P.M.) P. B. 233, LAHORE.

నరమలపటుత్వమునకు మహాశాంతిదాయకం

భాస్వర తైలము

(సైపూతైలము)

శరీరములో ఏ భాగమునందున్న నొప్పుల, నను నిర్మూలించు దివ్యౌషధము. ధారుపుడీనిని పైపూతకువాడి, ముద్దనచేసిన తీరిన నరమలకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
250, China Bazar, MADRAS



దోమ తెరలు

మంచి నల్లు, ఎక్కువ కాలము నుప్పును. గట్టి తెల్లని దోమతెరలు.

పొడవు	వెడల్పు	ఎత్తు	మామూలు రకం	మేలు రకం	స్పెషల్ రకం
			రు.	రు	రు
6½ అ॥	3½ అ॥	3½ అ॥	6	7	8
6½ అ॥	4 అ॥	4 అ॥	7	8	9
6½ అ॥	4½ అ॥	4½ అ॥	8	9	10
7½ అ॥	5 అ॥	5 అ॥	9	10	11
8 అ॥	6½ అ॥	6½ అ॥	10	11	12

ప్యాకింగు, పోస్టేజి రు 1-4-0 ఏ 3 ఆర్డరుపైనను పోస్టేజి ఉచితం. జాబులు ఆంగ్లమున వ్రాయుడు.

BRITANNIA STORE (C P 6),
103, Hari Ghosh Street, Calcutta.

మదనమంజరి మాత్రలు

ఆడవారికు మగవారికు

మదనమంజరి ఫార్మసీ,
104, బెజవాడ, మద్రాసు.

నెల్లూరు : అర్యకు ఫార్మసీ.
కావలి : ఓరియంటల్ స్టోర్సు.
ఒంగోలు : శర్మ మెడికల్ హాలు.
బోమూరు : శక్తి మెడికల్ ఎంపోరియం.

ప్రకృతి

పునర్యౌవనమునివాసనగల తైలమాత్రలు

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశం

పత్రికావిలేఖరుల స్వాతంత్ర్యం

[జాన్ హైవాటర్]

[శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పత్రికావిలేఖరుల స్వాతంత్ర్యాన్ని గురించి ప్రఖ్యాత రచయిత 'జాన్ హైవాటర్' వ్రాసిన ఈకింది వ్యాసాన్ని "అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్" అందజేసింది.]

ఎడ్వర్డ్ స్టెట్టినియస్

శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే మిత్రరాజ్య సమావేశాలలో కొన్నిటికి పత్రికావిలేఖరులు హాజరుకావడానికి వీలుండదేమోననిపిస్తున్నది. ఐతే, హాజరుకావడానికి వీలున్న సమావేశాలసంఖ్యే ఎక్కువగా వుంటుంది. అందువల్ల, హాజరుకావడానికి వీల్లేని సమావేశాల సంఖ్య బహు స్వల్పమే కావచ్చు.

ఈ సమావేశాలకు సంబంధించిన వార్తలను విలేఖరులు యథేచ్ఛగా సేకరించడానికి వీలుండాలనే అమెరికా విదేశాంగశాఖోద్యోగులు ఎడ్వర్డు స్టెట్టినియస్ మొదలైన వారందరూ అంటున్నారు. గత రెండు సంవత్సరాలలో అమెరికన్ భూభాగంపై జరిగిన సమావేశాలవార్తలను విలేఖరులు స్వేచ్ఛగా సేకరించడానికి వీల్లేకపోయింది. కనీసం శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశ వార్తలైనా యథేచ్ఛగా ప్రచారం కావాలని అమెరికన్ అధికారుల వాంఛ.

విదేశాంగ మంత్రి ఎడ్వర్డు స్టెట్టినియస్ అధ్యక్షుడి ఆయనశాఖ విదేశవ్యక్తివహారాలను గురించి అమెరికన్ ప్రజలకు యెన్ని వివరాలు సాధ్యపడితే అన్ని వివరాలను అందజేయడానికి పూనుకున్నది.

విదేశాంగశాఖ అనుసరిస్తున్న ఈవిధానం శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశ వార్తల విషయంలో కఠిన పరీక్షకు గురికావలసి వస్తే రావచ్చు. ఈసమావేశం ఏప్రిల్ 25 తేదీన జరుగుతుంది. పత్రికావిలేఖరులు సమావేశ వివరాలను యథేచ్ఛగా సేకరించాలనే వాదనను అమెరికా మిగతా రాజ్యాలచేత యెంతవరకు ఒప్పించగలరో చూడవలసివున్నది.

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశ నిర్వహణానికై తయారుచేసిన ప్లానులన్నీ ఇప్పటివరకు అస్పష్టంగానూ, అస్థిరంగానూ వున్నవి. అంచేత వార్తాసేకరణకై ఏర్పడుతుల అవలంబిస్తారో ఇప్పుడప్పుడే చెప్పలేము; పరిస్థితులన్నిటినీ అమెరికన్ ప్రజలకు ఏరోజు కారోజు తెలియజేయాలనే సంకల్పము అమెరికన్ ప్రతినిధులు శాన్‌ఫ్రాన్సిస్కోలో ఎడ్వర్డు స్టెట్టినియస్ వాళ్ళనే పూర్తిగా బలపరచవచ్చు.

'పబ్లిక్ రిలేషన్స్' శాఖ కార్యదర్శి ఆర్చిబాల్డ్ మెక్‌లీష్ ఇటీవల ఇలా తెలియజేశాడు. "దైనందిన విశేషాలను దేశప్రజలకు తెలియజెప్పక పోవడం ప్రమాదకరమైన విషయం. స్వపరిపాలన సాగించుకుంటున్న దేశంలో ప్రజలు అర్థం చేసుకొని ఆమోదించనిదే ఎట్టి విదేశాంగ విధానమూ ఫలప్రదం కాజాలదు"

ఇదివరలో డంబర్టన్ ఓక్స్‌లో ప్రపంచ భద్రతా తొలిసమావేశం జరిగినప్పుడు పత్రికావిలేఖరులపై విధించిన నిర్బంధాలను అన్ని పత్రికలవారు తీవ్రంగా ఖండించారు. సమావేశ తతంగం ముగిసేటప్పుడు ఆ వాదు అతి రహస్యంగా జరపడానికి కారణభూతులు ఆ సమావేశంలో పాల్గొన్న విదేశీయ ప్రభృతులే. ఆ సమావేశాన్ని గురించి ఆ పాటి సంగ్రహ వార్తలైనా ప్రకటించినందుకు వారు ఎంతగానో చింతిస్తున్నారు.

అధ్యక్షుడు అధికారులు, మిత్రరాజ్య ప్రతినిధుల సమావేశం మరొకటి జరిగినప్పుడు విభిన్నమైన నిర్బంధాలను పెట్టమని మాట ఇచ్చారు. బ్రిటన్ వుడ్స్ తరువాత సమావేశంలో విలేఖరులకు విభిన్న అభిప్రాయమెంట్ల పూర్తిపాఠాలను అందజేశారు. వర్కింగ్ కమిటీలు జరిపినచర్చల వివరాలు కూడా ఏప్పటికి కప్పుకు తెలియపరిచారు. ప్రపంచ విమానయాన సభలు కూడా ఇంచుమించు ఇలాగే జరిగినవి.

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్న విలియం డి. లైట్ (విదేశాంగ శాఖోద్యోగి) సమావేశానికి పత్రికప్రతినిధులుకూడా హాజరుకావచ్చునని తెలియజేస్తున్నాడు.

విలేఖరుల స్వాతంత్ర్యం

అమెరికా విదేశాంగ మంత్రి వివరణ

[అమెరికా యుద్ధవార్తా సంస్థ]

వాషింగటను: అమెరికా విదేశాంగ శాఖామంత్రి ఎడ్వర్డు స్టెట్టినియస్ (జూనియర్) గురువారం నాటి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఇలా తెలియజేశాడు: "శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో బహిరంగ వార్తాప్రచారాన్నే అవలంబించడం అవసరమని అమెరికా మిగతా మిత్రరాజ్యాలను కోరుతుంది. ప్రపంచశేమాన్ని ఆశించి, సాధ్యమైనంత మేలు చేకూరుద్దామనే ఉద్దేశంతో పత్రికాకార్యక్రమాన్ని నిర్వహించడం అవసరమని కూడా అమెరికా వ్యక్తపరచుంది. సమావేశ వివరాలను పత్రికలద్వారా, రేడియోద్వారా, న్యూస్ రీల్ ఫిలిములద్వారా ప్రచారంచేయవలసిన విధానాన్ని సమావేశకర్తలే నిర్ణయిస్తారు. సర్వసభ్యసమావేశానికి ప్రత్యేక కమిషన్ల సమావేశాలకూ పత్రికావిలేఖరులు యథేచ్ఛగా రావచ్చునని అమెరికా ప్రతిపాదించబోతున్నది."

పోలిష్ సమస్య

శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో పోలెండు పాల్గొనడం విషయమై ప్రశ్నించగా ఎడ్వర్డు స్టెట్టినియస్ సమావేశం జరిగేతేదీనాటికి కొత్త పోలిష్ ప్రభుత్వం ఏర్పడుతుందనే తాను ఆశిస్తున్నాననీ, ఆ ప్రభుత్వాన్ని అప్పటికి మిగత ప్రముఖ దేశాలన్నీ గుర్తించవచ్చుననీ, రాజకీయ సంబంధాలు ఏర్పడవచ్చుననీ సమాధానం చెప్పాడు ఇవన్నీ జరిగేపక్షంలో పోలెండు శాన్‌ఫ్రాన్సిస్కోకు తన ప్రతినిధిని తప్పక పంపుకోవచ్చు.

సెనెటర్ అభిప్రాయం

వాషింగటను: శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి అమెరికను ప్రతినిధి వర్గంలో సెనెటర్ ఆర్థర్ వాండెన్‌బర్గు కూడా వెళ్లతాడు.

యుద్ధసమయంలో చేసే రాజకీయ నిర్ణయాలలో ఏవేవి భావిశాంతికి ప్రమాదకరమైనవో పునర్విమర్శ చేయడం అవసరమని ఇదొక ప్రతిపాదనను చేస్తాడట. శాంతిస్థాపన ఒక ఎత్తు, శాంతిరక్షణ మరొక ఎత్తునని ఇతడి అభిప్రాయం. అంచేత, శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానంతరం వాస్తవంగా శాంతినిర్మాణానికై మరొక సమావేశం జరుగుతుందని ఈసెనెటర్ అభిప్రాయం.

యుక్రేన్, వైట్‌రష్యాలకు ప్రత్యేక ప్రతినిధులు

రష్యనులకోరిక

వాషింగ్టను, మార్చి 23: శాన్‌ఫ్రాన్సిస్కో మహాసభకు వెళ్లే సోవియెటు రాయబారులు, నూతన ప్రపంచ వ్యవస్థలో వైటురష్యాకు, యుక్రెయినుకు ప్రత్యేక ప్రాతినిధ్యం అవసరమని కోరబోతున్నారని తెలుసున్నది. ఇదిగాక, రష్యాకు ప్రత్యేక ప్రాతినిధ్యం వుండాలని రష్యా వాంఛ.

రష్యన్ ప్రభుత్వ ప్రతినిధులతోపాటు శాన్‌ఫ్రాన్సిస్కోకు వైట్ రష్యా, యుక్రేనియాల ప్రతినిధులు కూడా వెళ్ళుతారు. ఐతే వీరిని ఆ సమావేశంలో రష్యన్ ప్రతినిధులుగా భావిస్తారో, ప్రత్యేక రాజ్యాల ప్రతినిధులుగా భావిస్తారో తెలియడంలేదు. ప్రస్తుత ఏర్పాట్ల ప్రకారం రష్యాఅంతటికి కలిపి ఒకవోటు మాత్రమే వుంటుంది.

రష్యాతో కొత్త సంధికి టర్కీ సన్నాహం

త్వరలోనే ప్రతినిధులను పంపవచ్చు

(యూనైటెడ్ ప్రెస్)

లండన్, మార్చి 23: సోవియట్ రష్యాతో కొత్త ఒడంబడిక చేసుకోవడానికి టర్కీ త్వరలోనే తన ప్రతినిధులను మాస్కోకు పంపుతుందని తెలుస్తోంది. టర్కీలో బ్రిటిషు రాయబారి సర్ మారిస్ పీటర్సన్ రష్యా-టర్కీ దేశాల సంబంధబాంధవ్యాలలో ఇటీవల కలిగిన మార్పులను ఈడెన్‌కు తెలియచేస్తున్నట్లు ఈ వుదయమే తెలిసింది,

రష్యాతో ఇక ముందుచేసుకొనే ఒప్పందపడిక సందర్భంలో 1939 లో బాల్కన్స్, డార్డినెల్స్ జలసంధుల విషయమై చేసుకొన్న మాంట్రో కట్టుబాటు ప్రస్తావ ఉండరాదని అంకారాలోని అనధికారవర్గంవారు తలుస్తున్నారని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాశాడు.

దిగువ డాన్యూబు ఎవరి అధీనంలో ఉండాలీ అన్న విషయమై 1939 వరకూ అనులలో ఉన్న ఒడంబడికలను మార్పు చేసే విషయమై నాయకత్వం ఇదివరకే చర్చించి ఉంటారని విషయజ్ఞులైన రాజకీయవర్గాలు భావిస్తున్నారు.

ఏమైనా, ఈ విషయాలను ఎవరో ఒకరే తేల్చివేయరాదనీ, యాల్టా సూత్రాల కనుగుణంగా పరస్పర సంప్రతింపులపై నిర్ణయాలు జరగాలనీ అభిప్రాయపడుతున్నారు.

డాల్లో ముచ్చట్లు:

శాంతిప్రశాంతి కంపెనీ

భావసంచారి

"నావుడు విన్నబాటు వదనంబున దోపగ" అని మను చరిత్రలో ఉన్న ఉత్పలమాల పద్యాన్ని తెనుగు పండితుడు విద్యార్థులకిచ్చి, దానిని చంపకమాల పద్యంగా మార్చవలసినదని పరీక్షలో ప్రశ్నించాడు. ఈ సంవత్సరం జరుగుతున్న పల్లికు పరీక్షలలో తెనుగు పరీక్షాపత్రంలో ఇది ఒక ప్రశ్నగాఉన్నదనిన్నీ ముందుగానే ఆంధ్రపత్రికలో వెల్లడిచేస్తున్నామనిన్నీ విద్యార్థులు భ్రమపడ నక్కరలేదు. పూర్వ మొకప్పుడు ఒక తెలుగుపండితుడు ఒకానొక పాఠశాలలో ఒకానొక తరగతివిద్యార్థులను ఒకానొక పరీక్షలో అడిగియుండినప్రశ్నయిది. ఆ ఉత్పలమాలను చంపకమాలగా మార్చడం ముఖభేమే. "నావుడు విన్నబాటు వదనంబున దోపగ" అనే దాన్ని "అనవుడు విన్న బాటు ముఖమందున దోపగ..."అని వ్రాస్తే చాలు. "నావుడు" అనే శబ్దానికి బదులుగా "అనవుడు" అని వ్రాసి పదాన్ని ప్రారంభించాలి. అర్థం మారదు. యతిస్థానంలో కూడా మార్పు కావాలి గనుక, "వదనంబున" అనే శబ్దం తీసివేసి "ముఖమందున"అని వ్రాస్తేచాలు. ఈ విధంగా మార్పులుచెయ్యడం ఎందుకు? ఉత్పలమాల బాగాలేదని చంపకమాలగా మార్పుచేశారా? అదేమీకాదు. రసికులైనవారికి ఉత్పలమాలయినప్పటికీ, చంపకమాలయినప్పటికీ, కాంచనమాలయినప్పటికీ సమానంగానే ముద్దులాలుకుతూ అందంగా ఉంటాయి. కాని, విద్యార్థులకు, ఒక్కవిషయం యీ సాధకంవల్ల మనస్సులో నాటుకుంటుంది. చంపకమాలయున్నూ ఉత్పలమాలయున్నూ ఏవిధంగా అక్కచెల్లెండ్లవలె ఉన్నాయో, "అనవుడు" "నావుడు" అదేవిధంగా అన్నదమ్ములవలె ఉన్నాయి. ఈ భావం విద్యార్థులకు కలుగుతుంది. కాని లోకవ్యవహారంలోకూడా యిటువంటి ద్వంద్వభావము అనేకవిషయాలలో పెద్దలకు కూడా ఉంటుంది. "పట్టా"యున్నూ "ముచ్చిలికా"యున్నూ ఒక్కజంటగా ఉండాలి జాబు, జవాబు అన్నట్లుగా. వాది, ప్రతివాది అన్నట్లుగానే కవులు కబోలియ్యను కూడా పొత్తుకలిసి ఉంటాయి. భిన్నతత్వం కలవైనప్పటికీ, కాంగ్రెసుపార్టీ ముస్లింలీగుపార్టీ ఇప్పుడు ఒక్క వర్గంలోనే చేరినవన్నట్లుగా వ్యవహరించి ఢిల్లీ అసెంబ్లీలో యీ బడ్జెటు సమావేశంలో ఇప్పటికి 11 సార్లు ప్రభుత్వ పక్షాన్ని తమ మాట సభలో గెల్చేటట్లు చేసినవి. కరటకదమనకుల తత్వం భేదించవచ్చు. కాని, నావుడు అనవుడు యెంతసన్నిహితమైనవో కరటకదమనకులకు కూడా సమాశ్రయం ఉంది.

ఒక రాజకీయవేత్త ఇది కేవలం సమాఖ్యయుగం అన్నాడు. ఒక ఆర్థికవేత్త ఇది సమష్టి వ్యవసాయయుగం అన్నాడు. సహకారసంఘయుగం అన్నాడు. ఒక వైద్యవేత్త ఇది సంయోగద్రవ్యయుగం అన్నాడు. ఎందుచేతనంటే సృష్టిలో సహజంగా లభించే పెట్రోలును భిన్నద్రవ్యరసాయనిక సంయోగంవల్ల తయారు చేస్తున్నారు. సహజంగా లభించే పువ్వుల సువాసనలను కృత్రిమరసాయన సంయోగంవల్ల తయారు చేస్తున్నారు. నీలిమందు ఇదివరకే తయారైంది. జర్మనులు రబ్బరును సంయోగద్రవ్య పద్ధతిగా తయారు చేశారట. ఆ వైద్యవేత్త చెప్పినమాట నిజమే. ఆ రాజకీయవేత్త చెప్పినమాట కూడా నిజమే. పాకిస్తాన్ ప్రత్యేకంగా ఏర్పడినప్పటికీ హిందూస్తాన్ ప్రత్యేకంగా విడిపోయినప్పటికీ యిని రెండున్నూ ఒక్క సమాఖ్యంగా ఉండే భారతదేశరక్షణమునకు జాయింటు బాధ్యత వహించవచ్చు. ఈ విధంగా ఆలోచిస్తే ఎటువంటి భిన్నప్రకృతులు గల రాజ్యాలైనప్పటికీ ఏకకూటంగా ఏర్పడి సమష్టిగా వ్యవహరించవచ్చు. సమాశ్రయం ఆనేదిఉంటే సమాఖ్య ప్రపంచం అవుతుంది. సమాఖ్య ప్రపంచమే సౌఖ్యప్రపంచంకూడా. కాని అన్ని తత్వాలను ఒక్కటే తత్వంలోకి మార్చాలని ప్రయత్నించడం, నిర్బంధించడం ప్రాతఃకాలపు దారుణ రాక్షసపద్ధతి. "ఈ మతంలో కలియకపోతే చంపుతాం, అణగదొక్కుతాం చూస్కో! కబ్దార్" అనే దౌర్జన్యంగాని, దుర్గర్వంగాని చూపించడమే నాజీపద్ధతి. "స్వజాతీయాహంకారం, దుర్గర్వం దురాశే" కిటికీలు గానే యుద్ధాలు సంభవిస్తున్నాయని అఖిలప్రపంచ రోమను కాథలిక్కు క్రయిస్తవ జగద్గురువైన పోపుగారు మొన్న పెద్దజనసమావేశంలో ఉపన్యసిస్తూ అన్నాడు. "దురహంకారం, దుర్గర్వం, దురాశే" ఏజాతికీ ఉండకూడదన్నారు. అవి పోవాలి నిజమే.

కోపం ఉండకూడదు అంటే చాలదు. ఏమిటి ఉండాలి? శాంతం ఉండాలి. అన్ని రాజ్యాలవారు శాంతత్వం అలవాటుచేస్తేనే లోకానికి శాంతి. లోకానికి శాంతికావాలని రేపు ఏప్రిలు 25 తేదీని సాన్‌ఫ్రాంసిస్కోనగరంలో అమెరికాలో సభచేస్తారట. 3,500 మంది పెద్దలు సభకు వస్తారట. దీనికి పెద్దరికం అమెరికా, రష్యా ఇంగ్లండులు వహిస్తాయి. కాని, వీరిముగ్గురితోనే లోకశాంతి లభిస్తుందా? శాంతిని తయారుచేసే పెద్ద జాయింటు స్టాకు కంపెనీ యిది. దానిని శాంతి ప్రశాంతి అండ్ కో అనవచ్చు. అక్కడనే లోకానికి శాంతి శంకుస్థాపన జరిగితే, సాన్‌ఫ్రాసిస్కో సభనే శాంతి ప్రశాంతి అండ్ కో అనవచ్చు.

ఇదివరకు శివగ్రామం అనే పేరుఉంటే దానికే గాంధిమహాత్ముడు నేడు సేవాగ్రామం అని నామకరణం చేశాడు. లోకానికి శాంతి నికేతనం ఏదో తేలాలి? సేవాగ్రామమా? సాన్‌ఫ్రాన్సిస్కో నగరమా? సత్యం అహింస యీరెండున్నూ వాటివల్ల కలిగే త్యాగం, ఆత్మబలము, సాత్విక నిరోధం వగైరాలవల్లనే నిజమైన లోకశాంతి లభించాలి. సత్యం అహింసా అండ్ కో ఇక్కడ భారతదేశంలో స్థాపింపబడింది శాంతిప్రశాంతి అండ్ కో, సాన్‌ఫ్రాన్సిస్కోలో స్థాపింపబడుతోంది. భారతదేశ ప్రజలతరఫు ప్రతినిధులను ఆ సభకు పంపడానికి వీలులేదని ప్రభుత్వమువారే తమకు మచ్చికయైన నచ్చినవారిని ఇద్దరిని పంపిస్తున్నారు. ఏ లోక శ్రేయస్సు కో, గ్రహించుకో-అని మాస్కోనుంచి సాన్‌ఫ్రాన్సిస్కోవరకుగల అఖిల ప్రపంచాన్ని అడుగుతోంది. మహాత్ముని అంతర్వాణి సాన్‌ఫ్రాంసిస్కో శాంతి ప్రహసనమొకో యనే శంకారావం వినిపిస్తోంది.

దగ్గు, పడిసెములను నిర్లక్ష్యము చేయవద్దు

సుళువుగానే దగ్గు, జలుబు, ఇన్ఫ్లుయంజా కలుగుచున్నవి. వాటికి తగిన శ్రద్ధ తీసికొననియెడల రొమ్ముపడిసెము, న్యూమోనియా కలుగవచ్చును. గనుక వీనినివారకమగు పెప్సులిక్లలను సేవించి శ్వాసకోశనాళములు ఆరోగ్యస్థితిలో నుండునట్లు ఉంచుకొనుము.

పెప్సులిక్లలు నోటిలో కరిగినప్పుడు ఘాటుకలిగిన ఆవిరి బయలుదేరి మీ ఊపిరితిత్తులలోనికి ప్రవేశించి విషక్రిములను చంపి గొంతుకను కుళ్ళిపరచును.

పెప్సులోని విలువైన సారము భద్రముగా నుండుటకు, పెప్సులిక్లను గ్లాసుసీసాలో ప్యాకింగుచేసి మైనముతో సీలుచేయబడినవి. ప్రతి ప్యాకేజిలో ఒక విరిడా స్క్రిప్టియున్నూ, వాడేవిధము ముఖ్యమైన భాషలో ముద్రించిన కరపత్రములు వుంచబడును.

ఏజంట్లు:—మెస్సర్సు దాదా అండ్ కో., పి. టి., మద్రాసు.

ఎల్లప్పుడు పెప్సు తీసికొనుడు

PEPS

విషనివారక ఆఘ్రాణ గుళికలు.

శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

ఓడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER

★ KUMAR'S ★
HERTONE
REGD
HERBAL HAIR TONIC
COOLS & REFRESHES
KUMAR INDUSTRIES
BEZWADA

కుమార్స్ హెర్‌టోన్

(రిజిష్టర్డు)

వనమూలికల తలనూనె. సుకుమారమైన సువాసనతో నొప్పారునది. శిరస్సును చల్లబఱచి, హాయి కలుగజేయును. శిరోజములను నల్లగా, నిడివిగా, దట్టముగా పెంచును.

కుమార్ ఇండస్ట్రీస్,
గాంధీనగరం, :: బెజవాడ,

ఏజంట్లు: ఆర్. యన్. రాజన్,
43, బందరువీధి, మద్రాసు.

చోరగుడి యిరిగేషన్ స్కీము

కృష్ణాజిల్లా చోరగుడి, అచ్చంపాలెం గ్రామాదుల తాలూకా 750 ఎకరముల మెరకభూమికి రెండువైపుల 'గుండేరు' యుండుటవలననూ, తూర్పున మాగాణి భూములుండుటవలననూ, ఊరకవడి మెరక సేద్యమునకు 'నిరుపయోగముగా నున్నది. మేమూరు ఛానల్ రెండు మైలు 2 వ ఫర్లాంగునుండి ప్రత్యేకము ఒక బ్రాంచి కాలువ త్రవ్వించి, నీరు సప్లయిచేసిన, పల్లపుసాగు చేయబడి ప్రతి సంవత్సరమూ 15 వేల బస్తాల వరిధాన్యము పండించుటకు వీలగును.

గత అయిదారు సంవత్సరములనుండి రైతులు కాలువత్రవ్వించమనీ, కర్చులకగాను యు. 1 కి 25-0-0 రూపాయిలు యిస్తామనీ అనేక అర్జీలు ప్రభుత్వమునకు పంపుకున్నారు. కాని ప్రయోజనము కలుగలేదు. గత సంవత్సరం, రైతులు కోర్టుపై చోరగుడి పట్టాభి సహకార సంఘము, దీనిని అధికారోత్పత్తి స్కీముగా తీసుకొని, కో-ఆపరేటివు డిపార్టుమెంటువారి అనుమతితో, రైతులవద్దనుండి యకరం 1 కి 25-0-0 ల చొప్పున 17,500 రూపాయిలు వసూలుచేసియిచ్చుటకు పూచీపడి వ్యవహరించగా, P. W. D. అధికారులు ప్లానులు, ఎస్టిమేటు తయారుచేసి ఫీఫ్ యింజనీరు, కృష్ణాజిల్లా కలెక్టరు వారల అమోదపు టుత్తరువులతో శాంక్షన్ నిమిత్తం మద్రాస్ ప్రభుత్వమువారికి పంపినట్లు తెలియుచున్నది. ప్రభుత్వం వెంటనే ఆమోదించి కాలువ త్రవ్వించిన యీ సంవత్సరమే, సేద్యముచేసి వరిధాన్యం పండించవలెనని రైతులు మిక్కిలి ఆదుర్దాతో ఎదురు చూస్తున్నారు. వారి కోర్కె లీడేర్చగలందుటకు కోరుచున్నాము.

(ఒక విలేఖరి)

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవా రందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

WILLS'S
SCISSORS CIGARETTES

S/147

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

మినుముల సప్లయి

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేకు 1945 ఏప్రిల్ మొదలు జూన్ వరకు మూడు నెలలు మినుములు సప్లయి చేయుటకు తూర్పుగోదావరిజిల్లాలోని వర్తకులనుండి మాత్రమే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

కావలసిన మొత్తము మినుములు సుమారు 187½ టన్నులు. సదరు మొత్తము పై తెలిపిన మూడు మాసములలో మాసము 1-కి 62½ టన్నులవంతున సమానముగా సప్లయి చేయవలెను.

సప్లయి చేయబడు మినుములు దిగువ తెలిపిన విధముగా నుండవలెను.

(a) అవి యీసంవత్సరము పంటవి కావలెను. గింజలు ఒకేసైజులో వుండవలెను.

(b) వాటిలో మట్టిగడ్డలు రాళ్ళు వగైరాలు వుండగూడదు.

(c) అవి బాగా ఎండబెట్టవలెను. వాటిని తరువాత పట్టమధ్యాహ్నపు టెండలో 3 గంటలు యెండబెట్టినపుడు తూకములో 1% కంటె హెచ్చుగా తగ్గకూడదు.

(d) ముక్కిపోయి పురుగులు పట్టినవిగా వుండగూడదు.

రాయపురం, రైల్వే స్టాకు డిపోకు ఉచితంగా డెలివరీ యిచ్చునట్లు ఒక్కొక్క నికరం యింజినీయర్ మణుకుకు అనగా అమ్మకముపన్న, గోనెల ఖరీదు తోర్పి, మూడు నెలలకున్న, ఒకే రేటు తెలియపరచవలెను.

సప్లయి చేయబడు మినుముల మచ్చు 2 పౌండులకు తక్కువకాకుండ, టెండరు ముగింపు తేదీకి ముందుగా పంపుకొనవలెను 1945 ఏప్రిల్ 3-వ తేదీన॥ 3 గంటలకు టెండరు ముగింపబడును.

మద్రాసు, పార్కుటౌను, ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే పే మాస్టర్ అండ్ క్యాషియర్ వద్ద ధరావతు మొత్తము రు 250/-లు చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. ఆ ధరావతు సొమ్ము తిరిగి వాపసు చేయబడును.

గెలుపొందిన టెండరుదారు, కంట్రాక్టును సక్రమముగా నెరవేర్చుటకుగాను లోగడ చెల్లించిన ధరావతు సొమ్ము కాక, అదనముగా రు 500/- లు సదరు సెక్యూరిటీ యివ్వవలెను. ఈ సొమ్ముపై వడ్డీ లేదు.

తక్కువ టెండరును గాని మరియే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత కంపెనీవారికి లేదు. అవసరమైనచో కంట్రాక్టులో కొంతభాగమే యిచ్చుటకు వారికి అధికారము కలదు.

Park Town, Madras 22—3—45. } Dy. General Manager. (W. P)

SHAVERSET
Unique Shaving Brush
SOLE DISTRIBUTORS
YOUNG STORES
149-2, BOW BAZAR STREET CALCUTTA

a Quick remedy for FILARIA
ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA
ARSENO-TYPHOID
Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
6, CHOWRINGHEE ROAD, CALCUTTA

చేనేత పారిశ్రామికులు

అధికారులవద్దకు రాయబారం

మద్రాసు, మార్చి 22: శ్రీయుతులు ప్రకాశ కోటయ్య, కాళిన బసవరాజు, కె. యస్. గోపాల స్వామి, అక్కల కోటయ్యగార్లు యీదినము మద్రాసులో వున్న కేంద్రప్రభుత్వమువారి సిల్క్ సప్లయిస్ శాఖ డిప్యూటి కంట్రోలర్ జనరల్ గారికి దాఖలుచేసిన మెమోరాండములో యీ దిగువ విషయాలను వివరించిరి.

ప్రస్తుతము అసలునందు నూలు పట్టు (Art Silk) అమ్మకపు నిబంధము క్రింద రాష్ట్రములో వున్న చేనులవద్ద చేనేతపారిశ్రామికులు, ప్రకూణసౌకర్యములు సరిగా లేని యీ సమయములో అధికవ్యయప్రయాసలకు లోనై మద్రాసునకు వచ్చి మాయపట్టు అమ్మకమునకు నిర్ణయింపబడిన ఒకరిద్దరు వర్తకులవద్ద కొనుగోలు చేసుకొనవలసియున్నది. ఇందువలన రాష్ట్రములో అన్ని జిల్లాలందు మాయపట్టు ఖరీదునిమిత్తము వచ్చిన వేలకొలది పారిశ్రామికులు, వర్తకులు ఆరేడు కొట్లవద్ద క్రిక్కిరిసి ఒకరినొకరు నెట్టుకొని కష్టించు, పోలీసువారి లాఠీచార్జీలకు గురియగుచున్నారు. బలహీనులకు ఖరీదు చేసుకొనుటకు అవకాశము లభించుటలేదు. కావున యేజిల్లాలోటాను ఆజిల్లాకు పంపి అచ్చటి టెక్స్టైల్ కంట్రోలు ఆఫీసరు అజమాయిషీక్రింద పంపకము చేయుటవలన పారిశ్రామికులపై బాధలకు లోనుగాకుండ వారికి అవసరమైన పట్టును ఖరీదుచేసుకొనగలరనియు, ఆ దుకు తగిన యేర్పాటులను వెంటనే చేయించవలెనని యు కోరబడెను.

కావలెను

మద్రాసు ప్రెసిడెన్సీలో సబ్ ఆఫీసులు యెస్టాబ్లిషుమెంట్లకు మెటికులు, నాన్-మెటికులు కావలెను. వితరణములకు.

THE INDO - FINANCE & TRANSPORTATION CORPORATION, Delhi.

భయ మెందుకు
మందులేనేలేదన్న మహా దుష్టులకు, సహా మేహ, నెగ, నవ వ్యాధులను—
"లెప్పర్ క్యూర్"
రూపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుచోంది!!
లక్ష్మీ & కో (రిజిస్టర్డు)
H. O. వాల్తేరు R. S.
2/135, బ్రాడ్వే, పో. బా. నెం. 137, మద్రాసు.

ఆనందసుధ
కందపుష్టిని కలిగించును
సమస్త వ్యాధులను హరించును
8 పౌ॥ రు. 3-0-0
N.B.: మావద్దయింకను 750 రకముల మందులు దొరకును
డాక్టర్ శ్రీవాదకృష్ణమూర్తిశాస్త్రివారు
రాజమండ్రి (M.S.M.Ry.)

GOLDROPS FOR STRENGTH & ENERGY
గోల్డ్రాప్సు అనే అద్భుతచికిత్సవుండగా మీరు యీ సరములబలహీనత రక్తమువెరుపు, నిద్రపట్టకపోవుట, అజీర్తి, అదరు, పాలిపోవుట మొదలైనజబ్బులలో యేల బాధపడెదరు? లోగడ యెన్నిమందులువాడి లాభములేకపోయినప్పటికీ, యీ చుక్కలు వాడినచో 15 రోజులలో మంచి బలము జవసత్వములు చేకూరును. రెండువారాల మోతాదు రు. 5-12. పూర్తిమోతాదు (30 రోజులకు) రు. 10/-లు పోస్టేజిచేరు. వివరములు ఉచితము. ఏజంట్లు కావలెను.
ALPHA & OMEGA,
"Buona Casa", Sir P. M. ROAD, Fort, Bombay.

BENGAL
బెంగాల్ బెల్టింగు.
BELTING
ANAND BROTHERS G. T. MADRAS

వజ్రములు
సరజ్‌మల్స్
జి. ఎస్. ఎవెన్యూ మద్రాస్.

ఆంధ్రచిత్రకళా నికేతనం

శ్రీ చామకూర్

మన భారతదేశము అనాదినుంచియు శిల్పంలోను, చిత్రకళలోను మిన్నయని అందరిమన్నన పాత్రమైనది. అట్టి విశిష్టకళాసృష్టికి కారకులైన వారిలో ఆంధ్రులదే అగ్రస్థానము. వారు తమ అజంతా చిత్రాలవల్ల కేవలము ఆంధ్రులకేగాక భారతీయులందరికిని ఆదర్శప్రాయులైనారు. అది ఆంధ్రులకు గర్వకారణ అంకాదా! ఐనను, కాలానుగతిని ద్విగుణీకృతంగా, దినదిన ప్రవర్ధమానంగా వృద్ధిగాంచవలసిన మనకళలు క్రమక్రమంగా అధోముఖం పట్టుటకు కారణమేమి? మనము మన ప్రాచీన వైదుష్య ప్రచారములతో తృప్తినొంది, భావిభారతకళాభ్యుదయమునకు గాని, ఆంధ్రకళాభ్యున్నతికిగాని లేశమైనను దోహదమీయజాలకపోవుట కొంతవరకు కారణం కావచ్చును. ఏదియేమైనను, కళలయొక్క ప్రయోజనం, వాటియొక్క అవసరం, ప్రజాబాహుళ్యము బాగుగా గుర్తించి, ఆదరించినపుడుగాని, కళలు రాణించనేరవు. ప్రస్తుతములో ప్రపంచ సంగ్రామమువల్ల ప్రజలకు అశాంతి ప్రబలి అన్నిటితోబాటు కళాప్రపంచమునకు, దాని అభివృద్ధికి కూడా భంగపాటు గలిగినది. కలిగినప్పటికినీ, యుద్ధానంతరం, సమస్త పరిశ్రమల అభివృద్ధికి, ఆర్థిక సమస్యలకును, కళల అభివృద్ధికిని పలువురు మిత్రరాజ్యప్రముఖులు భవిష్యత్కార్య నిర్వాహక పర్యాలోచనలను సాగిస్తున్నారు. ప్రపంచములో శాంతి నెలకొల్పబడగానే ఒక్కుమ్మడిని అన్ని దేశములు ఒకదానిని మించి యొకటి పరిశ్రమల పోటీలలో మునిగి, మనము ఎన్నడును కని విని ఎరుగని అభివృద్ధి గాంచినట్లు సూచనలు పొడసూపుచున్నవి. అట్టి మహత్తర సమయ మాసన్నమగుసరికి మనమెంతమాత్రమును, దేనికిని వెనుబడ కూడదు.

ప్రతి పరిశ్రమాభివృద్ధికిని "కళ" మూల బీజము, జీవమును అయి ఉన్నది. అటువంటి కళలేని పరిశ్రమ ఎంత గొప్పదైనను నిమురులేని దీపమువలె నీళ్లగారును, శోభించలేదు. అందుచేత "కళ" అన్నిటికిని ఆశ్రయము. ఆదే, మన ఆంధ్రులకాణాచి కాబట్టి, నేడు కూడా మన కళాధిక్యత-విజ్ఞానవిశేషతలు నిలుపుకొనవలెనంటే, కళాధారులకు కళాలయములు వెలయవలెను, కళాలయములనిన దేవాలయములే!—అందుచేతనే సౌందర్యమును దేవునియొక్క ప్రతిబింబముగా యెంచి, అసమానసౌందర్య కళావిశిష్ట సృష్టిని శిల్పులుచేసి, దేవాలయములలో ప్రతిష్ఠాపించినారు. అవి చూడగలుగుటకు మనలో కళాదృష్టి పెరుగవలెను. అదిలేనివారు గుడిచుట్టూ మూడు ప్రదక్షిణములుచేసి, గర్భగుడిలోని లింగదేవుని మాత్రమే దర్శించి వెళ్లిపోయెదరు కళోపాసకులు అట్లుగాక ఆ దేవాలయములోని ప్రతి దేవుడ్కుడములోను మూర్తీభవించియున్న దేవునిచూసి ఆనందించగలరు. దేవుని ఆరాధించుటకు భక్తులకు దేవస్థానములు ఎట్లా అవసరమో, అట్లే కళారాధకులకు కళాలయములు అవసరము. ఆ ఆలయములే వారి చిత్రాలకు ప్రదర్శనమందిరములుగా ఉండవలెను. అట్టి మందిరములు ప్రతికళాకేంద్రములందును ఉండదగును. ఇట్టి ప్రదర్శన మందిరము లుండుటవలన కళారాధకులకు ఆదర్శ ప్రాయముగా నుండుటయేగాక, ప్రజలయందు కళాదృష్టి అభిరుచి పెరుగుటకు మంచి అవకాశము ఇచ్చును. ఈమందిరములే మనకు కళాచరిత్రయందు అశ్వత్థానము సంపాదించి, ముందుముందు చరిత్ర ప్రసిద్ధికి రాగలవు.

రాజకీయ, మతప్రచారములకువలెనే, కళాప్రబోధమునకు కూడా ప్రచారము అవసరము. అయితే, రాజకీయ - జాతి - మత-కుల భేదములకు తావీయరాదు. సంకుచితదృష్టికి గురికానీయరాదు. మనకళా ప్రాశస్త్యమును చిత్రాలద్వారా దేశమంతటా ప్రచారము చేయవలసియున్నది.

పూర్వము బౌద్ధమతి వ్యాపకమునకు శిల్పము, చిత్రకళ ఎంత సహాయపడినదో, నాటి బౌద్ధ శిల్పములవలన తెలియగలదు. వారి శిల్పములు పెక్కుచోట్ల కనిపించుటకు హేతువేమన, ఆనాటి కళారాధకులు బౌద్ధ సన్యాసులగుట చేతి, పలు ప్రదేశములందు పర్యటన గావించుచు ఆయా ప్రాంతములయందలి గుహలలోనో దేవాలయములలోనో చిత్రాలు చిత్రించియున్నారు. అందుచేత అవి నేటికిని చెక్కుచెదరని శాశ్వత స్మరణీయ చిహ్నములై, ఆంగ్లప్రతిభను వేనోళ్ల చాటుచున్నవి.

కళా ప్రబోధమునకు చిత్ర ప్రదర్శనములు ఉపకరించునట్లే కళా ప్రచారమునకు ముద్రణాయంత్రములు సహాయపడగలవు. వీటివలన ముఖ్యంగా చిత్రవులు అచ్చుతీయించియు, సచిత్రపత్రికలు పలు నరచియు చిత్రకళకు ప్రచారమేగాక, కళారాధకులకు అధికముగా కూడా మిక్కిలి సహాయపడునట్లు చేయవచ్చును.

కాలముయొక్క మార్పు ఏమోగాని ఇప్పుడిపుడు ప్రచారములవల్లనో, దేశవాయువుల ప్రబోధములచేతనో, ప్రజలలో ఓ విధమైన అలజడి బయలుదేరి, ఆత్మావలోకనమునకు దారితీసినది. గతపు వైభవం అంతరించినది. "ఇది నాదేశము-నాభాష-నాజాతి - నాకళ" అను స్వాభిమానం లేకత్తినది. యీ "నా" అను భావంలో కొంత స్వార్థపరత్వమున్నా - పెద్దలు అల్పత్వం ఆరోపించినప్పటికి, "ఇంట గెలిచి రచ్చ గెలవమన్నట్లు" ఎవరి దేశాభివృద్ధికి వారు పాటుబడ ధర్మమే. అతి అభివృద్ధికే మార్గమెరుగని వాడు - తన సొంతయింటిని బాగుచేసుకొనలేనివాడు ప్రపంచకళ్యాణమునకు ఏమిచేయగలడు. విశ్వమానవ సౌభ్రాతృత్వానికి "కళ" కంఠహారము. అన్ని కళలకు ఆదర్శజ్యోతి. జాతులువేరైనా, భాషలుమారినా, వాటిని మతములు దూరముచేసినా "కళ" సార్వజనికభాష కాబట్టి, అన్నిటికి సన్నిహితం చేకూర్చగలదు. సామరస్య పెంచుకుంది. అటువంటి ఆదర్శప్రాయ కళయందు మనకేదైనా ఒక స్థానము. కళాచిత్యము ఉన్నదనిన, దానిని మనము కార్యరూపమున ఋజువుచేసుకొనవలయునే గాని, "మేము ఆంధ్రులం, మాకో ఆధిక్యత ఉంది. మా తాతలు గొప్పవారు. మద్రాసు మాదే" అను వ్యర్థప్రచారములు చేసుకొనుటకంటే ఆ మద్రాసు నగరమువంటి కేంద్రస్థానములలో మన కళలకు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడగల కళాసంస్థలను నెలకొల్పుట ఉచితము. వాగాడంబరములవలన కార్యసాధకులము కాలేము. కార్యశూరులము కావలెనని మన కళలకు మద్రాసు నగరములో సుస్థిరవిద్యాసంస్థలు నెలకొల్పుటకు ముందు పాటుపడవలసియున్నది. అవి చేయగలిగిన ఆంధ్రరాష్ట్రమునకు సింహద్వారము లెరుచుటయే! ఇట్టి సంకల్పములకు నిదర్శనముగా ఇప్పుడిపుడే శ్రీ కేసరి, దుర్గాబాయ్ గార్లవంటి కార్యదీక్షాపరులు దీక్షాక్రతకంకణములు కట్టుకొని, కృతకృత్యులగుటకు పాటుపడుచున్నారు. వారి సత్సంకల్పములు సిద్ధించుటకు యథోచితరీతిని ఆంధ్రులు సహకారమును చూపవలసినదే. కాని, అంతటితో తృప్తిని జెందకూడదు. అటువంటి కార్యశూరు లెందరో కళారంగములో కాలుపెట్టి ఆంధ్రకళావాటి చిత్రాల పూదోటలు పెంచి, వాటి సౌరభమును లోకమంతట వెదజల్ల గలిగినపుడే మన ప్రత్యేక కళాధ్యేయతను మనము చాటుకొనగలము.

ఇటువంటి విద్యాసంస్థలను నిలబెట్టుటకును, పోషించుటకును ప్రజలే పూనుకొనవలయును. ప్రజల సహకారముతో ఎంతటెంతటి ఘనకార్యములైనను సాధింపవచ్చు. అట్టి భాగ్యత ప్రజలు తమపై పెట్టుకొని, జయప్రదముగా నిర్వహించగలుగుటవల్ల వారికి వారి కళలయందును, కళారాధకుల యందుగల ఆదరణాభిమానములు ద్యోతకము కాగలవు.

ఇట్టి ఆశయములు నెరవేర్చుకొనుటకును, ఆదర్శనీయ చిత్రకళా నికేతనమును మద్రాసు నగరములో స్థాపించుటకును, యథాశక్తిని కళాసేవ చేయుటకును, కొందరు యువకులు పూనుకొనియున్నారు. ఏతత్ప్రయత్నము కొనసాగుటకు ఆంధ్ర సోదర సోదరీమణులు తెల్లరు చేయూతనిచ్చి ప్రోత్సాహించెదరని యాశించుచున్నాము.



ది బిటావ్ మెర్సర్ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి
KM.22.

సేవాగ్రాం విశేషములు

'ఆంధ్రపత్రిక' విలేఖరి

మహాత్ముణ్ణి దర్శించడానికి ఈ మధ్య 25 మంది పెద్దలు ఆంధ్రదేశంనుంచి సేవాగ్రామం వచ్చారు. అంతమంది ఒక్కసారిగా తనవద్దకు రాయబారం రావడం చూసేసరికి మన బాపుజీకి "ఏకానుఖీ... తీన్ గదబిడా!" అనే సామెత జ్ఞాపకం వచ్చి వుంటుంది "ఇలా ఇంకెప్పుడిలా ఒక్కసారిగా రావడం నాకు ఇష్టంలేదు," అన్నాడు మహాత్ముడు. వెంటనే కాళేశ్వరరావుగారు, "బాపుజీ మీరు మా ఆంధ్రదేశానికి వచ్చి చాలాకాలమైంది, ఒకసారి రావడం మంచిది" అని ఆహ్వానించారు. "ఆంధ్ర దేశానికి రావడమే గనుక జరిగినట్లయితే, భీమవరంలో వున్న ప్రకృతి చికిత్సాలయం చూడడానికే వస్తాను." అని గాంధీజీ సమాధానం చెప్పాడు. ఏవ్యాధిసైనా ఆ చికిత్సాలయంలో తొట్టిస్నానాలవల్లనూ, ఒంట్రుమట్టి పట్టీలవల్లనూ నయం చేస్తారని ప్రతీతి. మహాత్ముడు సైకం ఇదివరలో కొంతమంది రోగులను భీమవరం చికిత్సాలయానికి పంపించాడు. డాక్టర్ కృష్ణరాజుగారు వారికి సంపూర్ణ స్వస్థతను చేకూర్చి, తిరిగి పంపించగలిగారు.

* * *

అరవై ఎనిమిది సంవత్సరాల వయస్సు వైబిసప్పటికీ కాళేశ్వరరావుగారి మానసిక లాఘవం ఏమాత్రం తగ్గలేదు. ఆంధ్ర గణ్యులైన ఆంధ్ర రాజకీయ నాయకులలో వీరు ఒకరు.

ఒకానొక సందర్భంలో కనబడిన చిత్తస్థైర్యానికి కాళేశ్వరరావుగారు భారత రాజకీయరంగంలో చిరస్మరణీయులు. అనేమిట టారేమో! సర్వశ్వేతముఖ సైమన్ కమిషన్ బెజవాడనగరం రాబోతున్న సమయమది. అప్పుడు కాళేశ్వరరావుగారు బెజవాడ పురపాలక సంఘాధ్యక్షులు. తమ సమయస్ఫూర్తినంతటినీ ఉపయోగించి కాళేశ్వరరావుగారు. సైమను కమీషను సభ్యులు బెజవాడ నగరం పాలిమేరలు దాటిరావడానికి వీల్లేదని తమ బంట్రోతు ద్వారా ఒకనోటీసు పంపించారు. కాని దురదృష్ట వశాత్తూ, బ్రిటిష్ నగర మేయరుగా వున్న పోలీసు అధికారాలు భారతదేశంలో పురపాలక సంఘాధ్యక్షు డికిలేవు! ఐనప్పటికీ, "సైమన్ మహాశయా! తిరిగి పోవయ్యా!" అని చెప్పడానికి ఇదొక యుక్తి యుక్తమైన చక్కని ఎత్తు! అందులో మాత్రం పందేహమేమీలేదు.

ఇంత గుండె స్థైర్యం గలవాడు కాబట్టే, జైలులో ఇటీవల అంత జబ్బు చేసి నప్పటికీ అట్టేకోలుకో గలిగాడు!

* * *

గత సంవత్సరం జైలునుంచి విడుదలై స్వగ్రామం చేరగానే కాళేశ్వరరావుగారు తమ ప్రాంత పరిస్థితిని గురించి గాంధీజీకి ఇలా వ్రాశారు; "ఆంధ్రా కమ్యూనిస్టులకు బెజవాడ "మాస్కో"; బెజవాడకు 12 మైళ్లలో వున్న కొటూరు "లేనిన్ గ్రాడ్". ఈమాటలలో యెంత భావగాంభీర్యమున్నదో!

* * *

ప్రపంచంలోని వివిధ భాగాలనుంచీ మహాత్మునికి మహాప్రవాహం మాదిరిగా రకరకాల గ్రంథాలు వచ్చి పడుతున్నవి. ఐతే వాట్నన్నిటినీ చదవడానికి గాంధీకి వ్యవధిలేదు పాపం మహాత్మునిదర్శనార్థం వచ్చేవాళ్లు, ఆశ్రమంలోవున్న ఇతరులు ఆ పుస్తకాలను చిక్కినవాటిని చిక్కినట్టు తీసుకు పోతుంటారు.. ఐతే, మహాత్ముని గ్రంథాలు అపహరించడం మహాపాపంకాబట్టి, జాగ్రత్తగా వాటినితెచ్చి ఇస్తుంటారు. పుస్తకాలు తీసుకుంటే తిరిగి ఇచ్చే పదభ్యాసం మనలో చాలామందికి వుండనేవుండదు లెండి! (ఇటీవలే, రైలులో ప్రయాణం చేస్తుండగా, టాపుగ్గా డ్రెస్ వేసుకొని, ఎంతో మర్యాదస్తుడుగా కనిపించిన ఓ "పెద్దమనిషి" నా "షెల్లీ" పద్యసంపుటిని వున్నట్టేవుండి తస్కరించాడు!)

* * *

ప్రఖ్యాత అమెరికన్ రచయిత, లూయిస్ ఫిషర్ "సామ్రాజ్యం" (ఎంపైర్) అనే తన కొత్తగ్రంథాన్ని మహాత్మునికి పంపించాడు.

ఆ పుస్తకంపై ఇలా వ్రాసివున్నది:

మోహన్‌దాస్ కే గాంధీగారికి, పరమగౌరవ స్నేహభావంతో, దీర్ఘ ఆయురారోగ్యవిజయాలు చేకూరుగాక అని కాంక్షిస్తూ లూయిస్ ఫిషర్ పంపుకున్నది. న్యూయార్కు, డిసెంబరు, 44.

* * *

ప్రాతపడిపోయిన నిరర్థక సామ్రాజ్యవాదాన్నిగురించి ఫిషర్ తన కొత్తగ్రంథంలో ఇలా వ్రాశాడు!

"బ్రిటిషుసామ్రాజ్యంనుంచి భారతదేశం విడిపోవడం నిజంగా ఇంగ్లండు పాలిటికి వరప్రసాదంగా పరిణమిస్తుందంటాను. అ మాటకువస్తే, పదమూడు అమెరికను వలసలు సామ్రాజ్యంనుంచి విడిపోవడం వరప్రసాదంగా పరిణమించలేదా అని కూడా అడుగుతున్నాను. అమెరికా తమ క్రిందనే వుండాలనీ, విడిపోకూడదనీ అన్నారు ఆనాడు బ్రిటిషువారు ప్రతిఘటిచారు. అలా విడిపోవడంలో వున్న ప్రయోజనం బ్రిటిషువారికి అప్పటిలో అర్థంకాలేదు; సామ్రాజ్యంద్వారా సంక్రమించే స్వప్నమైన వాణిజ్యప్రయోజనాలను, రాజకీయాధికారాన్ని నిలుపుకోవాలని తాపత్రయపడి బ్రిటిషువారు ప్రతిఘటిస్తున్నారు. ఇది 1776 సు చీతరతరాలగావస్తున్నా టోరీ దృష్టమే భారతదేశం సామ్రాజ్యంనుంచి విడిపోవడానికి బ్రిటిషువారు ఇష్టపడినట్లయితే, బ్రిటనుకు ఇప్పటికంటే ఎక్కువగా వాణిజ్య ప్రయోజనాలూ, నైతికబలమూ చేకూరుతవనే నమ్మకాన్ని మరచిపోతున్నారు. రాజకీయ స్వాతంత్ర్య స్థాపనకు ఆసియా ఖండం విజృంభించి పోరాడినకొద్దీ, సామ్రాజ్య రక్షణవ్యాపారంవల్ల దాయకమేగాని లాభిసాటికాదు. అధికారాలను వదులుకొని సమర్థాదగా నిష్క్రమిస్తేనే సామ్రాజ్యరాజ్యాలకు శ్రేయస్కరం!

మహాత్ముని మిత్రుడు

కాలెంబాచ్ మరణం

జోహెనెస్బర్గు బ్రిటిషుపక్షిణాఫ్రికాలో గాంధిమహాత్మునితో కలిసి కృషిచేసినట్టియూ, గాంధిమహాత్మునకు ఆప్తమిత్రుడైనట్టియూ, హెర్మన్ కాలెంబాచ్‌గారు మరణించిరి 8 పౌ॥ బరువుగల్గిన అంటి భారతీ గుంటకు విధింపబడినప్పుడు, అందుకు అధిక్షేపించుటకై డర్బాను నగరం నుండి జోహెనెస్బర్గుకు భారతీయ సత్యాగ్రహ దళమునకు నాయకత్వం వీరుకూడా వహించారు.

కోహినూర్ రోల్డ్‌గోల్డ్ ఆభరణములు
కోహినూర్ ఆభరణముల అభిమానులలో దొరకును
ఎప్పటికిరంగుపోక
గ్యారంటీగాయుండును
గిల్టువస్తువులనురోల్డ్ గోల్డువస్తువులని
అమ్ముచారిమాటలను
నమ్మిమోసపోకుడు
కోహినూర్ రోల్డ్‌గోల్డ్‌కో
చెలకలపూడి.

TONSO - CURE (Regd.)
(ఆపరేషన్ అవసరములేదు.)
గళగ్రంథులు అనువ్యాధి యీకాలములో తరుచుగా పుట్టుచున్నది. దీనికి అనవసరముగా ఆపరేషన్ చేయించి దేహారోగ్యమును చెడగొట్టుచున్నారు. టాన్సిల్స్ అనునవి మనశరీరములోనుండు రక్తమునందుగల అపరిశుద్ధ పదార్థమును శుభ్రపరచుటకున్నూ, బయటనుండి చెడుపదార్థములు లోనికి, చొరకుండ ఛేయుటకును ఏర్పడిన అత్యావశ్యకమైన గ్రంథులు. ఆగ్రంథులు మనశరీరములోనుండు అనారోగ్యమువలన వృద్ధిచెందును. వానిని కోసివేయక ఎట్టికారణములచే నవి వృద్ధిచెందినవో అట్టివ్యాధికి ఔషధము వాడిన వృద్ధిచెందిన టాన్సిల్సుతగ్గి, వాని వలన కలిగిన యితరవ్యాధులనుకూడ నిస్సంశయముగా మాన్పి పుష్టినిచ్చును. వేనకు వేలుకుదిర్చి యోగ్యతాపత్రికలు పొందియున్నాము. అనేకమంది డాక్టర్లచే వాడబడుచున్నది.
వివరములకు నేడే వ్రాయుడు. వాడువిధానము సీసాపై నుండును.
శ్రీ చెన్నకేశవ ఆయుర్వేదఫార్మశీ, రాబర్టుసన్‌పేట, మచిలీపట్నం.
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు దొరుకుచోటు.

చెవుడు
"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని. చెవికినంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన గ్రంథమిది. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారుస్వచ్ఛముగావిందరు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, మూర్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగా నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు
ఎజంట్లు:—అప్పాఅండు కంపెనీ. 286, బైనాబజారురోడ్డు. మద్రాసు.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.